భవిష్యత్ ప్రజాపాలన
మా వార్త రేపటి భవిష్యత్‌కు నిదర్శనం
bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in
తెలుగు దినపత్రిక
ASN NEWS
ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 205 ఆదివారం , ఆగస్టు 23, 2026 , పేజీలు - 12 వెల : 1 /-

### పెట్టుబడులకు తెలంగాణా రాష్ట్రాన్ని వేదికగా

# ఎంచుకోండి

- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగడమే లక్ష్యం
- టెక్నాలజీ నుంచి జీవశాస్త్రాల వరకు..అపార అవకాశాలు
- అభివృద్ధి... జిల్లాలు, పట్టణాలు, గ్రామాలకు విస్తరించాలి
- మంత్రి ఎన్ .ఉత్తమ్ కుమార్ రెడ్డి




**హైదరాబాద్,ఆగస్టు 22 :** తెలంగాణకు రండి... తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి... తెలంగాణలోనే ఆవిష్కరించండి. ప్రపంచానికి అవసరమైన పరిష్కారాలను ఇక్కడే ఊహిద్దాం... ఇక్కడే ఆవిష్కరిద్దాం... ఇక్కడి నుంచే ప్రపంచానికి అందిద్దాం'అంటూ రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రపంచ వ్యాపార, పారిశ్రామిక, సాంకేతిక రంగాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, నవకల్పనకు వెన్నుదన్నుగా నిలిచే యువశక్తి, పెట్టుబడులకు వేగంగా స్పందించే పారదర్శక ప్రభుత్వం ఈ నాలుగు బలమైన స్తంభాలపై తెలంగాణ ప్రపంచంలోనే అత్యంత పోటీతత్వం కలిగిన పెట్టుబడుల గమ్యస్థానంగా ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్‌లో శనివారం జరిగిన 'గ్లోబల్ బిజినెస్ ఎక్సలెన్స్ అండ్ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్-2026'లో ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యోపన్యాసం చేశారు. ÷లంగాణ అభివృద్ధి ప్రస్థానం కేవలం గణాంకాల్లో కనిపించే ఆర్థిక వృద్ధి మాత్రమే కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం, యువతకు ఉపాధి కల్పించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, మిగతా2లో...



# సుష్మిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్

**కాంగ్రెస్‌కు నష్టం కలుగుతుంటే చూస్తూ ఊరుకోం**

**హెచ్చరించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్**

**హైదరాబాద్,ఆగస్టు 22 :**మంత్రి కొండా సురేఖ కూతురు సుస్మిత సీఎం రేవంత్‌రెడ్డిపై ఇటీవల చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ హై కమాండ్ సీరియస్‌గా తీసుకుంది. ఈ క్రమంలోనే సుస్మిత వ్యాఖ్యల వీడియోను కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ పరిశీలించింది. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి నష్టం కలుగుతుంటే చూస్తూ ఊరుకోమని

మిగతా2లో...



### తెలంగాణలో విద్యా,పరిశోధనలకు

# కేంబ్రిడ్జ్ సహకారం

- యూనివర్సిటీ ప్రతినిధులతో సిఎం రేవంత్ చర్చలు
- హైదరాబాద్‌లో విద్యావ్యవస్థ పటిష్టతకు అంగీకారం

**హైదరాబాద్,ఆగస్టు 22 :** తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధులు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన విద్యావేత్తలు, ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై విస్తృతంగా మిగతా2లో...

### దానం నాగేందర్

# అనర్హత పిటిషన్

**- తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు**


2లో

### ఇందిరమ్మ ఇళ్ల పేరుతో

# ఓట్లు అడగం

- అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు
- హైదరాబాద్ తరహాలో హౌజింగ్ టవర్స్ నిర్మాణం
- నిజామాబాద్ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**నిజామాబాద్,ఆగస్టు 22 :** నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి.. ఆ పేరుతో ఓట్లు అడిగే ప్రసక్తే లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్‌లో పర్యటించిన మంత్రి.. నగరంలో హౌసింగ్ టవర్ నిర్మాణ పనులను పరిశీలించారు. పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. గృహ ప్రవేశం చేసిన మహిళలకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు చెప్పారు. నిర్మాణ దశలో ఉన్న

మిగతా2లో...

# నిషేధిత జాబితా పేరుతో వేధింపులు

- ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారం ఎక్కడిది
- ఉప్పల్ బాధితులతో హరీష్ రావు


2లో

### గచ్చిబౌలిలో కుప్పకూలిన ఏడంతుస్తుల భవనం

- ఇద్దరు మృతి..మరొకరికి తీవ్ర గామాలు


2లో

### పవర్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన భట్టి

**- ఆధునికత సాంకేతికతపై ప్రదర్శన**



**హైదరాబాద్, 22 :** నగరంలోని నెక్లెస్ రోడ్‌లో పీపుల్స్ ప్లాజా లో పవర్ ఎగ్జిబిషన్-2026 ఘనంగా ప్రారంభమైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. మూడు రోజుల పాటు కొనసాగనున్న

మిగతా2లో...

# 75 దేశాలకు వీసాల నిలిపివేత నిర్ణయం

**- ట్రంప్ సర్కార్ నిర్ణయాన్ని కొట్టివేసిన న్యాయస్థానం**



**వాషింగ్టన్,ఆగస్టు 22 :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు స్థానిక కోర్టులో షాక్ తగిలింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, రష్యా సహా మొత్తం 75 దేశాల పౌరులకు తమ దేశ ఇమిగ్రెంట్ వీసా ప్రాసెసింగ్‌ను

మిగతా2లో...

### 22ఏ నిషేధిత భూముల పేరిట

# పెద్దఎత్తున అక్రమాలు

**భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్**


2లో

# పెట్టుబడులకు తెలంగాణా రాష్ట్రాన్ని వేదికగా ఎంచుకోండి

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్ తరాలకు సుస్థిరమైన అభివృద్ధి పునాదులు నిర్మించడం తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. 2025-26లో తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి సుమారు రూ.17.82 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జాతీయ స్థాయిలో నామమాత్రపు వృద్ధి రేటు 8 శాతంగా ఉండగా, తెలంగాణ 10.7 శాతం వృద్ధి నమోదు చేయడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలోని అంతర్గత శక్తికి, విస్తరిస్తున్న అవకాశాలకు నిదర్శనమన్నారు. ఈ వృద్ధిని మరింత వేగవంతం చేస్తూ తెలంగాణను దేశ ఆర్థికాభివృద్ధికి ప్రధాన చోదకశక్తుల్లో ఒకటిగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రూపొందించిన 'తెలంగాణ రైజింగ్?2047' దార్శనిక ప్రణాళిక రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దిశానిర్దేశర చేస్తోందని ఉత్తమ్ పేర్కొన్నారు. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలన్న మహత్తర లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇది కేవలం భారీ ఆర్థిక లక్ష్యం మాత్రమే కాదని, సంపద సృష్టితోపాటు ఆ సంపద ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా సమ్మిళిత అభివృద్ధిని సాధించాలన్న సంకల్పమని వివరించారు. ఈ లక్ష్యసాధన కోసం రాష్ట్రాన్ని పరస్పరం అనుసంధానమైన మూడు ఆర్థిక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే వ్యూహాన్ని ప్రభుత్వం అనుసరిస్తోందని తెలిపారు. టెక్నాలజీ, అత్యున్నత విలువ కలిగిన పరిశ్రమలు, సేవారంగాలకు కేంద్రంగా పట్టణ ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దే nvF,నగర పరిసర ప్రాంతాల్లో తయారీ, లాజిస్టిక్స్, మౌలిక సదుపాయాలను విస్తరించే ఖజఖీఇ, వ్యవసాయం, ఆహార శుద్ధి, గ్రామీణ పారిశ్రామిక రంగాలకు కొత్త జీవం పోసే ఈ మూడు ప్రాంతాలు తెలంగాణ సమగ్ర ఆర్థిక పురోగతికి పరస్పర పూరక శక్తులుగా నిలుస్తాయని వివరించారు. అభివృద్ధి హైదరాబాద్ చుట్టూ గీసుకున్న సరిహద్దుల్లో ఆగిపోకూడదు. అది ప్రతి జిల్లాకు చేరాలి...

ప్రతి పట్టణాన్ని తాకాలి... ప్రతి గ్రామంలో కనిపించాలి... ప్రతి తెలంగాణ కుటుంబం జీవితంలో మార్పుగా ప్రతి ఫలించాలి' అని ఉత్తమ్ స్పష్టం చేశారు.

ఆర్థికాభివృద్ధికి నిజమైన అర్థం రావాలంటే అవకాశాలు కొద్ది ప్రాంతా లకు, కొద్ది వర్గాలకు పరిమితం కాకుండా రాష్ట్రం నలు మూలలా విస్తరించాలన్నారు. హైదరాబాద్ ఇప్పటికే సమాచార సాంకేతికత, కృత్రిమ మేధ, ఔషధ తయారీ, బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కెపాబి లిటీ సెంటర్లకు అంతర్జాతీయ కేంద్రంగా తనదైన ముద్ర వేసిందని మంత్రి పేర్కొన్నారు. ఈ బలమైన పునాదిపై సెమీకండక్టర్లు, డేటా సెంటర్లు, సైబర్ సెక్యూరిటీ, ఏరోస్పేస్, రక్షణ రంగం, ఎలక్ట్రిక్ మొబిలి టీ, స్వచ్ఛ ఇంధనం, అధునాతన తయారీ రంగాల్లో అపారమైన పెట్టుబడి అవకాశాలు ఆవిష్కృతమవుతున్నాయని చెప్పారు.

# సుష్మిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించారు. కొండా సుష్మిత లైన్ దాటి ఆరోపణలు చేశారని అన్నారు. అనిరుధ్, కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి హద్దు మీరలేదని చెప్పారు. పార్టీ లైన్ ఎవరు దాటినా చర్యలు తప్పవని మహేశ్‌గౌడ్ పేర్కొన్నారు. కొండా సురేఖ విషయంలో మరోసారి సమావేశం నిర్వహిస్తామని క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి పేర్కొన్నారు. కొండా సురేఖ వివరణ చదివామని తెలిపారు. కొండా సుష్మిత మాటల వీడియోలను చూశామని చెప్పారు. ముఖ్యమంత్రిపై సుష్మిత అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. మంత్రి సురేఖ వివరణపై మరోసారి సమావేశం కావాలని భావించామన్నారు. క్రమశిక్షణ కమిటీకి మరి కొందరు ఎమ్మెల్యేలు మరిన్ని వివరాలు ఇస్తామన్నారని చెప్పారు. అలాగే, చిన్నారెడ్డి వివరణ లేఖ చదవామని మల్లు రవి అన్నారు. చిన్నారెడ్డి వ్యాఖ్యల వీడియోలు చూశామని తెలిపారు. చిన్నారెడ్డి విషయంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డితో మాట్లాడతామని అన్నారు. చిన్నారెడ్డి వ్యాఖ్యలకు, మేఘా రెడ్డి ఫిర్యాదుకు చాలా అంతరం ఉందని చెప్పారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడిన అంశాలు తనకు తెలుసని.. కానీ ఒక ప్రొసెస్ ప్రకారం విచారణ ఉంటు ందని మల్లురవి తెలిపారు. ఆయా వ్యక్తులపై తమకు ఎలాంటి అభిప్రాయం ఉండదని చెప్పారు. పార్టీనే తమ మొదటి ప్రాధాన్యం అని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ ఇన్‌చార్జ్ కంది శ్రీనివాస్ వివ రణ లేఖ తమకు అందించిందని మల్లురవి తెలిపారు. తన వ్యాఖ్యలపై కంది శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారని అన్నారు. ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడిని ఫోన్‌లో సంప్రదించి ప్రయత్నం చేశామని చెప్పారు. కంది శ్రీనివాస్ రెడ్డి అంశాన్ని సైతం మరోసారి కూర్చొని మాట్లాడతామని మల్లురవి పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఓట్లు అడగం

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్ల పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కొత్త టెక్నాలజీతో ఇందిరమ్మ మోడల్ టవర్స్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాల్లో హైదరాబాద్ తరహా ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణం చేపడతామని అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా నిజామాబాద్ కార్పోరేషన్ పరిధిలో శ్రీకారం చుట్టామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు 230 రూపాయలకే సిమెంట్ బస్తాఇవ్వడానికి కంపెనీలు ముందుకు వచ్చాయని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు మంతంరి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం జరిగింది. పట్టణంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్దిదారులకు మంజూరు అంజేయడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, మరియు గృహనిర్మాణ అంశాల మీద అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ షాపింగ్ కాంప్లెక్స్ లో గంగాస్థాన్ ఫేజ్ 2 భవనానికి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. నిజామాబాద్ జిల్లాలోని వివిధ మండలాలకు మంజూరైన నూతన తహసీల్దార్ కార్యాలయాల భవనాలతో పాటు నిజామాబాద్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి మరియు గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 6 అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు భూమి పూజ చేయడం జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో సంవత్సరానికి 2 లక్షల చొప్పున ఇండ్లు కట్టి ఉంటే పదేండ్లలో 20లక్షల ఇండ్లు పూర్తి అయ్యేవి. కేవలం 60 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసింది. 30వేల ఇండ్లను మొండిగోడలతో అసంపూర్తిగా వదిలేసింది. నిజామాబాద్ టౌన్ లో కూడ సుమారు 400 ఇండ్లను అసంపూర్తిగా వదిలేస్తే, ప్రజాప్రభుత్వం వచ్చాక వాటికి నిధులు కేటాయించి నివాసయోగ్యానికి అనుకూలంగా ఉండేలా యుద్ధ ప్రతిపాదికన పనులు పూర్తి చేసి, డ్రా పద్ధతిలో అర్హులైన పేదలకు ఇండ్లను కేటాయించడం జరిగింది. అదేవిధంగా మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ. 3 కోట్ల 72 లక్షల 65 వేల చెక్కు అందజేశాము. రాబోయే 20 రోజుల్లో నిజామాబాద్ టౌన్ లో పైలట్ ప్రాజెక్ట్ కింద హైదరాబాద్ తరహా ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణాలు శ్రీకారం చుట్టబోతున్నాం. సొంత జాగలేని అర్హులైన నిరుపేదలకు తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని అన్నారు. ఇక సిమెంట్ బస్తా ధర 330 వరకు ఉంది. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి అది భారంగా కాకుడదు అనే ఆలోచనతో ప్రజాప్రభుత్వం సిమెంట్ పరిశ్రమల యాజమాన్యంతో మాట్లాడి, ఒప్పించి 230 రూపాయలకే సిమెంట్ బస్తా అందించేలా ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు.

# 22ఏ నిషేధిత భూముల పేరిట పెద్దఎత్తున అక్రమాలు

**హైదరాబాద్,ఆగస్టు 22:** రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూముల పేరిట పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వేలాది ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టి దండుకోగా.. కాంగ్రెస్ హయాంలో అది లక్షలాది ఎకరాలకు చేరిందని విమర్శించారు. హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాత్రికి రాత్రే ప్రైవేటు భూములను 22ఏ జాబితాలో పెట్టి ప్రభుత్వం వేధిస్తోంది. దశాబ్దాలుగా పన్నులు చెల్లిస్తున్న భూములను నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారు? ప్రజల వ్యతిరేకతను తప్పించుకోవడం కోసం సీఎం ఇంటిని నిషేధిత జాబితాలో చేర్చారా?

ధరణి స్థానంలో వచ్చిన భూభారతి నవ్వులపాలైంది. బీఆర్ఎస్ 10శాతం కమిషన్ తీసుకుంటే.. కాంగ్రెస్ 30 శాతం తీసుకుంటోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఓపెన్ భూములను అమ్మాలని చూస్తున్నారు. ప్రైవేటు భూముల్లో 50శాతం కమిషన్ అడుగుతున్నారు. ప్రభుత్వ భూముల్ని ఎందుకు అమ్ముతున్నారో సమాధా నం చెప్పాలి. రియల్ ఎస్టేట్ కంపెనీలను బెదిరించి వాటాలు తీసుకుంటున్నారు. భాజపా అధికారంలోకి వచ్చాక ఈ భూములపై మళ్లీ పరిశీలన చేస్తాం. ఎమ్మె ల్యేకు ఇష్టంలేకపోతే ఆ భూమి 22ఏలోకి వెళ్లిపోతుంది.

ఈ భూముల విషయంలో భాజపా లీగల్ సెల్ ప్రజలకు సహాయం అందిస్తోంది. గ్రామఖ్యతను బట్టి ముఖ్యమంత్రికి విదేశీ పర్యటనలకు అనుమతులు ఇస్తా రు. విదేశీ పర్యటనలపై కాంగ్రెస్ హయాంలో ఉన్న నిబంధనలే ఇప్పుడూ ఉన్నాయని కిషన్ రెడ్డి అన్నారు.

# పవర్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన భట్టి

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రదర్శనలో విద్యుత్ రంగంలో అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతల ను ప్రదర్శిస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, వినియోగంలో చోటుచేసుకుంటున్న సాంకేతిక మార్పులను ప్రజలకు పరిచయం చేయడం ఈ ఎగ్జిబిషన్ ప్రధాన ఉద్దేశంగా ఉంది. ఎగ్జిబిషన్‌లో విద్యుత్ భద్రతా చర్యలు, పునరుత్పాదక ఇంధన వనరులకు సంబంధించిన ప్రత్యేక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు.

స్మార్ట్ మీటరింగ్, ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) ఛార్జింగ్ వ్యవస్థల వంటి నూతన సాంకేతికతలపై సందర్శకులకు అవగాహన కల్పిస్తున్నారు.

విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలను ప్రజలు ప్రత్యక్షంగా తెలుసుకునేలా ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నారు.

# హెజో లేబొరేటరీస్ కెమికల్ కంపెనీలో పేలుడు

## - ఇద్దరు కార్మికుల మృతి..క్షతగాత్రులను హైదరాబాద్‌కు తరలింపు

**యాదాద్రి,ఆగస్టు 22 :** యాదాద్రి భువనగిరి జిల్లాలో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. భూదాన్ పోచంపల్లి మండలం దోతిగూడెం శివారులోని హెజో లేబొరేటరీస్ కెమికల్ కంపెనీలో రియాక్టర్ భారీ శబ్దంతో పేలింది. శుక్రవారం రాత్రి జరిగిన ఈ ప్రమా దంలో ఇద్దరు కార్మికులు మృతి చెందగా.. మరో పది మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరా బాద్‌కు తరలించారు.

కంపెనీలోని సి-బ్లాక్‌లో నైట్ షిఫ్ట్‌లో 18 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. రియాక్టర్ వద్ద పనులు జరుగుతుండగా ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. క్షణాల్లో మంటలు వ్యాపించడంతో కార్మికులు భయంతో పరుగులు తీశారు. పేలుడు ధాటికి పెద్దపూర మండలానికి చెందిన చిన్న నాగిరెడ్డి, ఖమ్మం జిల్లాకు చెందిన నాగన్న బోయిన నరేష్‌కుమార్ మృతి చెందారు. రియాక్టర్ సమీపంలో పనిచేస్తున్న మరో పది మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. రియాక్టర్ పేలిన శబ్దం భారీగా వినిపించడంతో పరిసర గ్రామాల ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఏం జరిగిందో తెలియక కొందరు ఇళ్ల నుంచి బయటకు వచ్చి రోడ్లపైకి పరుగులు తీశారు. ప్రమాదం గురించి తెలుసుకున్న స్థానికులు పెద్ద సంఖ్యలో కంపెనీ వద్దకు చేరుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే చౌటుప్పల్ రూరల్ సీఐ సతీష్‌రెడ్డి, ఎస్సై జగన్ పోలీసు సిబ్బందితో ఘటనాస్థలికి చేరుకున్నారు. చౌటుప్పల్, హయత్‌నగర్ నుంచి ÷ర్ ఇంజిన్లు వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. హెజో లేబొరేటరీస్‌లో వరుసగా ప్రమాదాలు చోటుచేసుకోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గత జూలై 16న రసాయన వాయువులు పీల్చడంతో అనంతపురం జిల్లా సింగనమల మండలం ఉలికల్లు గ్రామానికి చెందిన ఆలుమూరు కృష్ణారెడ్డి (42) అనే కార్మికుడు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఆ ఘటన జరిగి నెల రోజులు కూడా పూర్తికాకముందే తాజాగా రియాక్టర్ పేలడంతో భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రమాదం తర్వాత కంపెనీ పరిసరాల్లో దుర్వాసన వస్తోందని స్థానికులు చెబుతున్నారు. కంపెనీ ఆవరణలో మురుగునీరు చేరి ఉండటంతో పరిసర ప్రాంతాల్లో దుర్గంధం వ్యాపిస్తోందని ఆరోపిస్తున్నారు. ఈ దుర్వాసన కారణంగా కొందరికి తలతిరగడం, వాంతులు వంటి ఇబ్బందులు ఎదురైనట్లు చెబుతున్నారు.

# 75 దేశాలకు వీసాల నిలిపివేత నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

నిలిపివేయాలని ఈ ఏడాది జనవరిలో ట్రంప్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని న్యాయస్థానం కొట్టేసింది. ఈ ప్రకటన ఫెడరల్ వలస చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా ఉందని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి జీనెట్ వెల్లడించారు. వలస వీసాల విషయంలో కాన్సులర్ అధికారుల జోక్యంపై విదేశాంగ కార్యదర్శికి ఉన్న అధికారాన్ని ఆ చట్టం తొలగించిందన్నారు. వారి వీసాలను నిలిపివేసే అధికారం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. 75 దేశాల వ్యక్తుల అమెరికా ప్రజల నుంచి ఆమోదయోగ్యం కానంత అధికంగా సంక్షేమ ఫలాలు పొందుతున్నారు! అందుకే వారికి ఇమ్మిగ్రెంట్ వీసా ప్రాసెసింగ్‌ను నిలిపివేయాలని నిర్ణయించాం. కొత్త వలసదారులు అమెరికన్ల సంపదను సంగ్రహించకుండా రక్షణ కల్పించేంతవరకూ, వారు మాకు భారంగా మారరని నిర్ధారణ అయ్యేంతవరకూ ఈ నిలిపివేత అమల్లో ఉంటుంది. ట్రంప్ సర్కారు ఎప్పుడూ అమెరికా ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యం ఇస్తుంది' అని ఆ దేశ విదేశాంగ శాఖ అప్పట్లో పేర్కొన్న విషయం తెలిసిందే.

# గచ్చిబౌలిలో కుప్పకూలిన ఏడంతుస్తుల భవనం

## - ఇద్దరు మృతి..మరొకరికి తీవ్ర గాయాలు

**హైదరాబాద్,ఆగస్టు 22 :** గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్ప కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. రమణారెడ్డి అనే మరో వ్యక్తి తీవ్రంగా గాయ పడ్డారు. గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. అయితే, నాలాను ఆనుకుని 50 గజాల్లో అక్రమంగా ఈ భవనాన్ని నిర్మించారు.

ఈ నిర్మాణం కూలిన పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌పై శకలాలు పడ్డాయి. భయంతో పక్కనే ఉన్న హాస్టల్లోకి విద్యార్థులు పరుగులు తీశారు. ఈ సంఘటన స్థలానికి హైడ్రా, డీఆర్ఎఫ్ టీమ్స్ చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. సీఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఈ భవనం నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. గతంలో ఈ నిర్మాణానికి సీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిం దే. క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులిచ్చి ఈ భవనాన్ని యజమాని నిర్మిస్తున్నట్లు సమాచారం. క్రమంగా బిల్డింగ్ నిర్మాణాన్ని భాజా అనే వ్యక్తి చేపట్టాడు. అంజయ్య నగర్‌లో అత్యంత ప్రమాదకర స్థాయిలో భవనాల నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. భాజా నిర్మిస్తున్న అక్రమ భవనంపై పలుమార్లు పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ వాసులు ఫిర్యాదు చేశారు. అయిన హైడ్రా, సీఎంసీ సిబ్బంది పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెండేళ్ల క్రితం ఇదే అంజయ్య నగర్‌లో ఐదు అంతస్తుల భవనం పక్కకు ఒరిగింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తెలంగాణలో విద్యా,పరిశోధనలకు కేంబ్రిడ్జ్ సహకారం

(మొదటి పేజీ తరువాయి)

చర్చించారు. ముఖ్యంగా విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం, అంతర్జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలను హైదరాబాద్‌లో నిర్వహించడం, సంయుక్త పరిశోధనలకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలను ప్రతినిధుల కేంబ్రిడ్జ్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంబ్రిడ్జ్ ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఉన్న మానవ వనరులు, సాంకేతిక సామర్థ్యాలు, పరిశ్రమలు, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థపై కూడా సమావేశంలో వివరించారు. అదేవిధంగా సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, ఇంక్యుబేషన్ కార్యక్రమాలు, స్టార్టప్‌ల అభివృద్ధి, యువ పారిశ్రామికవేత్తలకు మార్గదర్శకత్వం, అంతర్జాతీయ స్థాయి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ఇరుపక్షాలు చర్చించాయి. తెలంగాణ యువతలో ఉన్న ప్రతిభను ప్రపంచస్థాయి వేదికలకు తీసుకెళ్లేందుకు కేంబ్రిడ్జ్ సహకారం అందించడంపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు ఉన్న అవకాశాలపై కేంబ్రిడ్జ్ విద్యావేత్తలు సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, భాగస్వామ్యాన్ని ఆచరణలోకి తీసుకురావాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, స్టార్టప్ హబ్‌గా అభివృద్ధి చేయడంతో పాటు తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు మరింత అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

# నిషేధిత జాబితా పేరుతో వేధింపులు

**హైదరాబాద్,ఆగస్టు 22 :** నిషేధిత జాబితా పేరుతో ప్రజల భూములను కబ్జా చేసే హక్కు ఎవరు ఇచ్చారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇది 30శాతం కమిషన్ సర్కార్ అని ప్రజలే అంటున్నారని తెలిపారు. హైదరాబాద్ బోడుప్పల్ పరిధిలోని తిరుమల మెడోస్, లక్ష్మీ గణపతి కాలనీ, హేమానగర్ కాలనీలకు చెందిన వందలాది మంది 22ఏ బాధితులు వచ్చి తమ ఆవేదన చెబుతుంటే గుండె కలిచివేసిందని అన్నారు. సర్వే నంబర్ 215, 215 పార్ట్‌లో 30 ఏళ్లుగా ఎలాంటి వివాదాలు లేకుండా సుమారు 1,500 కుటుంబాలు నివసిస్తున్న ఇళ్లను రాత్రికి రాత్రే కాంగ్రెస్ ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం అత్యంత దుర్మార్గమని హరీశ్‌రావు మండిపడ్డారు. కష్టాల్లో ఉన్నప్పుడు ఇల్లు అమ్ముకుందామని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్తే.. ఆస్తి ప్రొహిబిషన్‌లో ఉందన్న విషయం తెలియడంతో కాలనీ వాసులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని అన్నారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయిన ఇళ్లను అడ్డుపెట్టుకుని ప్రజలపై ఒత్తిడి తెచ్చి 30 శాతం కమిషన్లు దండుకునేందుకే ఇలాంటి కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా కోట్ల కూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలకు ఇప్పుడు 22ఏ భయం చూపిస్తూ, బినామీలతో సెటిల్మెంట్లు చేసుకునేందుకు దందాకు తెరలేపారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. దీనికి మీ సమాధానం ఏంటని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బోడుప్పల్ కాలనీ వాసులు సహా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాధితులందరూ అధైర్యపడవద్దు. ఈ వసూళ్ల సర్కార్ మెడలు వంచైనా సరే మీ ఆస్తులను కాపాడే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని స్పష్టం చేశారు. మాటలు పక్కనబెట్టి, తక్షణమే ఆయా కాలనీలను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి, బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే బాధితుల పక్షాన బీఆర్ఎస్ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# దానం నాగేందర్ అనర్హత పిటిషన్

## - తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

**హైదరాబాద్,ఆగస్టు 22 :** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. సెప్టెంబర్ 16వ తేదీన తుది తీర్పు ఇవ్వనున్నట్లు జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ధర్మాసనం శనివారం వెల్లడించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేపై దాఖలైన అనర్హత పిటిషన్‌ను కొట్టివేస్తూ స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ నాయకులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారణలో భాగంగా, దానం నాగేందర్ బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరి, లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ కూడా చేశారని బీఆర్ఎస్ తరపు న్యాయవాదులు కె.వివేక్ రెడ్డి, గండ్ర మోహన్ రావు కోర్టుకు వివరించారు. పార్టీ మారినట్లు అన్ని ఆధారాలు ఉన్నా స్పీకర్ అనర్హత పిటిషన్ కొట్టివేశారని వెల్లడించారు. తాను ఇంకా బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని ఫిరాయింపు ఎమ్మెల్యేల తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. ఇరు వర్గాల వాదనలు విని తుది తీర్పును రిజర్వ్ చేస్తూ, సెప్టెంబర్ 16వ తేదీకి వాయిదా వేసింది.

# మాచిరెడ్డిపల్లిలో ఉచిత వైద్య శిబిరం







● 155 మందికి వైద్య పరీక్షలు.. 55 మందికి ఉచిత కళ్లద్దాలు

**మాచిరెడ్డిపల్లి,నాగారం మండలం, సూర్యాపేట జిల్లా ఆగస్టు 22 (భవిష్యత్ ప్రజాపాలన):** గ్రామంలో సర్పంచ్ వడ్డే వెంకన్న ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన ఆశ్రయం, హ్యాండ్ ఆఫ్ హోప్ సంస్థల సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పాస్టర్ పరంజ్యోతి పర్యవేక్షణలో జరిగిన శిబిరంలో గ్రామస్థులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 155 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా.. 55 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లద్దాలు అందజేశారు. 32 మందికి దంత వైద్యం, 10 మందికి ఈసీజీ, 20 మందికి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. డాక్టర్లు దేవసహాయం, జయరాజు, హిమబిందు, దంత వైద్య నిపుణుడు వికాస్, ఆప్తమాలజిస్ట్ శ్రీధర్ తదితరులు వైద్య సేవలు అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాలు నిర్వహించడం ద్వారా పేదలకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాస్టర్ పానుగంటి సొలొమోను ,ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో పాటు వడ్డే మల్లమ్మ, నాతి రాజేశ్వరి, ఆకుల మల్లేష్, నాతి శ్రీనివాస్, పిన్నమారెడ్డి యాకుబ్‌రెడ్డి, ఈదుల అన్నపూర్ణ, పిన్నమారెడ్డి రవీందర్‌రెడ్డి, శీల కృష్ణమూర్తి, వడ్డే యాదగిరి, నాతి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లండన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ విభాగానికి చెందిన సుసాన్ ఫిన్నెగాన్ నూలా గల్లాఘర్, లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్లబ్‌కు చెందిన పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు





**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 22 :** లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, క్రీడలు, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ కు సంబంధించి తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఆసక్తి చూపిన లివర్‌పూల్. ఈ భాగస్వామ్యాన్ని అధికారికంగా ఖరారు చేయడానికి లివర్‌పూల్ ప్రతినిధి బృందం అక్టోబర్‌లో హైదరాబాద్‌ను సందర్శించనుంది.

# “ఇంటరాక్టివ్ 3Dలో కెరీర్ అవకాశాలు”







**ఉప్పల్,22ఆగస్టు (భవిష్యత్తు ప్రజాపాలన):** ప్రభుత్వ డిగ్రీకళాశాల,ఉప్పల్‌లోని కంప్యూటర్ సైన్స్& అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో “కెరీర్ ఆపోర్ట్యూనిటీస్ ఇన్ ఇంటరక్టివ్ 3డీ ” అనే అంశంపై విద్యార్థులకు అవగాహనా సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఇంటరాక్టివ్ 3డీ టెక్నాలజీతో పాటు గేమింగ్ & ఎంటర్‌టైన్‌మెంట్, ఇంజినీరింగ్ & డిజిటల్ ట్విన్స్, ఆటోమోటివ్ విజువలైజేషన్,ఏఆర్‌డ రిటైల్, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ వంటి రంగాల్లో ఉన్న ఆధునిక కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి క్రియేటివ్ కాలేజీ అఫ్ మల్టీమీడియా కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ వినీల్లీ వారణాసి రిసోర్స్ పర్సన్ గా హాజరై, ఇంటరాక్టివ్ 3డీ, ఏఆర్/వీఆర్ విజువలైజేషన్ మరియు మల్టీమీడియా రంగాల్లోని అవకాశాలను విద్యార్థులకు వివరించారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్, కంప్యూటర్ సైన్స్ & అప్లికేషన్స్ విభాగాధిపతి డా. ఎస్. యమునా రాణి, ఫ్యాకల్టీ ఎం. శ్రావంతి, కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డా. తిరుపతయ్య హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.

విద్యార్థులు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని,నైపుణ్యాలను నేర్చుకోవడం, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కంప్యూటర్ సైన్స్ & అప్లికేషన్స్ విభాగంను కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు.కంప్యూటర్ సైన్స్ మరియు కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం మొదటి,ద్వితీయ,తృతీయ సంవత్సర డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



● మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ తరఫున రూ.5,016 అందజేత

**గుండాల ఆగస్టు 22 యాదాద్రి జిల్లా భవిషత్ ప్రజా పాలన:** అనారోగ్యంతో మృతి చెందిన మహమ్మద్ యాకుబ్ అలీ కుటుంబాన్ని మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ శనివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం ఫౌండేషన్ తరఫున రూ.5,016 ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే తమ సంస్థ లక్ష్యమన్నారు. ‘మానవ సేవే మాధవ సేవ’ అనే ఆశయంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కాళీ మంజుల ఆంజనేయులు, ఉపసర్పంచ్ చంద్రగిరి వెంకటయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ దూదిగాని నాగరాజు, మహమ్మద్ అలీమ్, పింగళి విజయ్ భాస్కర్‌రెడ్డి, అల్వాల జగతి, అంజయ్య, కృష్ణయ్య, చేనూరి నరసయ్య, బిక్షపతి, భూషణం, బిక్షమయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఫౌండేషన్ సభ్యులు మల్లెపాక పరశురాములు, గొల్లపల్లి సురేష్, అల్వాల రాజు, అల్వాల పరశురాములు మృతుడి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

# శ్రీ సుమధుర ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



**భవిష్యత్తు ప్రజాపాలన/ హిమాయత్ నగర్ :** పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత, మాజీ ఎంపి, మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలు శ్రీసుమధుర ఆర్ట్స్ అకాడమీ, అను సిస్టర్స్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు గాయనీ గాయకులు చిరంజీవి పాటలు పాడి, వీక్షకులను ఆకట్టుకొన్నారు. హిమాయత్నగర్ శ్రీముఖి కాంప్లెక్స్ జరిగిన ఈ వేడుకలకు రచయిత చిల్లరగట్టు శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గాయనీగాయకులు సూర్య, వినయ్, అనురాధ, రేవతి, శ్రీదేవి, టి.శశికుమార్, చక్రి తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికి సొంత నిధులు.. సీసీ రోడ్డు నిర్మాణం





**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు 22 చేవెళ్ల నియోజకవర్గం :** గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు వార్డు సభ్యురాలు అచ్చిని మీనా దశరథ్ ముందడుగు వేశారు. కమ్మేట గ్రామంలోని భూలక్ష్మి ఆలయం సమీపంలో రూ.2 లక్షల సొంత నిధులతో సీసీ రోడ్డును నిర్మించారు. శనివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయించారు. ఈ సందర్భంగా అచ్చిని మీనా దశరథ్ మాట్లాడుతూ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి విడతల వారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. సొంత నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టడంపై వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మమ్మ, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్, మాజీ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జంగయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు అంతయ్య, సురేందర్ గౌడ్, మాధవ్ గౌడ్, రాములు, పెంటయ్య, నరసింహులు, ఆంజనేయులు, అరుణ్, మహేందర్, గోవర్ధన్, కుమార్, సతీష్, వెంకటేష్, ఆర్. వెంకటేష్, సాయిలు, శ్రీహరి, లక్ష్మయ్య, శ్రీశైలం, కృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజా వేదికగా నిర్వహిస్తున్న పవర్ ఎగ్జిబిషన్-2026ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు









**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 22:** ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి.పాటిల్, టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఇతర డైరెక్టర్లు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ ఎగ్జిబిషన్‌లో విద్యుత్ రంగంలోని ఆధునిక సాంకేతికతలు, భద్రతా చర్యలు, పునరుత్పాదక ఇంధన వనరులు, స్మార్ట్ మీటరింగ్, ఈవీ ఛార్జింగ్ వ్యవస్థలు తదితర అంశాలను ప్రజలకు ప్రదర్శిస్తున్నారు.

# ఐదేళ్లకోసారి వచ్చే అపురూపం.. మొలకల జాతర!



●తీజ్ అంటేనే తీయని సంబురం.. చేతిలో మొలకలు.. మదిలో మొక్కులు!
●పలుతండాలో తీజ్ సందడి.. సంప్రదాయ దుస్తుల్లో మెరిసిన చిన్నారులు

**నల్లగొండ జిల్లా:** చింతపల్లి మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీల్లో బంజారా గిరిజనుల అత్యంత పవిత్రమైన తీజ్ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. ఐదేళ్లకోసారి వచ్చే ఈ అపురూప పండుగను తండావాసులు 9 రోజుల పాటు అత్యంత నిష్టతో, ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ. పెళ్లికాని యువతులు పవిత్రంగా జరుపుకునే ఈ పండుగను ‘మొలకల పండుగ’ అని కూడా పిలుస్తారు. గోధుమలతో మొలకలను పెంచి, వెదురు బుట్టల్లో చేతిలో పట్టుకొని ఆడపడుచులు చేసే ప్రత్యేక పూజలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ పండుగ కోసం చిన్నారుల నుండి వృద్ధుల వరకు స్కూళ్లు, కాలేజీలకు సెలవు పెట్టి మరీ తండాలకు చేరుకుంటారు. తీజ్ వేడుకల్లో భాగంగా చిన్నారులు, పెద్దలు తమ ప్రత్యేక సాంప్రదాయ దుస్తులతో మెరిశారు. మీరు ఫోటోలో చూస్తున్నట్లుగా వయసు మళ్లిన అవ్వల నుండి చిన్నారుల వరకు చేతిలో మొలకల బుట్టలతో పాల్గొని సందడి చేశారు. చిన్నా పెద్దా తేడా లేకుండా తండా అంతా ఒకే కుటుంబంలా కలిసి ఈ వేడుకను జరుపుకోవడం విశేషం బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే ఈ తీజ్ పండుగ, వారి ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోందని చింతపల్లి భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య తెలిపారు.

# ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను పిల్లలకు ఇవ్వకండి.. నిపుణుల హెచ్చరిక..

ఇటీవలి కాలంలో ఈ–బైక్‌లు, ఈ–స్కూటర్లు వంటి విద్యుత్ ఆధారిత ద్విచక్ర వాహనాల వినియోగం విపరీతంగా పెరిగింది. యువత నుంచి డెలివరీ సిబ్బంది వరకు వీటిని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. అయితే వీటి వినియోగం పెరుగుతున్న కొద్దీ, ముఖ్యంగా పిల్లలు ప్రమాదాలకు గురై తీవ్రంగా గాయపడటం, మరణాలు సంభవించడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో ఈ–బైక్‌ల వినియోగంపై కఠినమైన నిబంధనలు తీసుకురావాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. పిల్లలు ఈ–బైక్‌లు, ఈ–స్కూటర్లు, ఇతర విద్యుత్ వాహనాలతో ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో అధికారులు తల్లిదండ్రుల బాధ్యతపైనా దృష్టి సారిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ పిల్లలు ఈ వాహనాలు నడపడానికి అనుమతించే తల్లిదండ్రులపై చర్యలు తీసుకునే పరిస్థితి ఏర్పడింది. అయితే అన్ని ప్రాంతాల్లో ఒకే విధమైన నిబంధనలు లేకపోవడంతో తల్లిదండ్రులు, పిల్లలు ఏ వాహనం చట్టబద్ధమైనది, ఏది ప్రమాదకరమైనది అనే విషయంలో గందరగోళానికి గురవుతున్నారు.

**కనీస వయస్సు ఉండాలా..**

ఇటీవల ఓ టీనేజర్ చట్టవిరుద్ధమైన ఈ–వాహనంతో ప్రమాదానికి గురై మరణించడం ఈ అంశంపై మరోసారి చర్చకు దారితీసింది. దీంతో నిబంధనలకు విరుద్ధంగా ఈ–బైక్‌లను విక్రయిస్తున్న సంస్థలపైనా అధికారులు దృష్టి సారిస్తున్నారు. నిబంధనలకు మించి వేగం లేదా శక్తి కలిగిన ఈ–బైక్‌లను విక్రయిస్తే ఒక్కో విక్రయానికి భారీగా జరిమానాలు విధించే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈ–బైక్ నడిపేవారికి కనీస వయస్సుతో పాటు లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ వంటి నిబంధనలను తప్పనిసరి చేయాలని చూస్తున్నారు. మరికొన్ని



ప్రాంతాల్లో నిర్దిష్ట వయస్సు కంటే తక్కువ ఉన్నవారు అధిక వేగంతో ప్రయాణించే ఈ–బైక్‌లను నడపకుండా పరిమితులు విధిస్తున్నారు. వేగ పరిమితులు, హెల్మెట్ వినియోగం, వాహన సామర్థ్యానికి సంబంధించిన నిబంధనలు కూడా ప్రాంతాన్ని బట్టి మారుతున్నాయి. కొన్ని చోట్ల కొత్త నిబంధనలు తీసుకురాగా, మరికొన్ని ప్రాంతాల్లో ఇలాంటి చర్యలపై చర్చ జరుగుతోంది.

## లండన్‌లోని ప్రతిష్ఠాత్మక ఇంపీరియల్ కాలేజీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సీఎం సలహాదారు ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు సందర్శించారు





**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 22:** ఈ సందర్భంగా ఇంపీరియల్ కాలేజీ అధ్యక్షుడి చీఫ్ ఆఫ్ స్టాఫ్, స్ట్రాటజిక్ ఎంగేజ్‌మెంట్ విభాగం వైస్ ప్రెసిడెంట్ అమాండా వోల్తుయిజెన్, దక్షిణాసియా, ఆస్ట్రేలేషియా ప్రాంతాల సీనియర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ మేనేజర్ రొసాన్నా గిల్లెస్పీతో ఆయన సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర విశిష్టతను, విద్యా రంగంలో ఉన్న అవకాశాలను వారికి వివరించారు. తెలంగాణతో కలిసి పని చేసేందుకు ఉన్న సహకార అవకాశాలపై కూడా చర్చించారు. తెలంగాణ, హైదరాబాద్‌లో షార్ట్ టర్మ్ కోర్సులు,ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు నిర్వహించే అవకాశాలను పరిశీలిస్తామని అమాండా తెలిపారు. పరిశోధన రంగంలో భాగస్వామ్యం,విద్యార్థులు, అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలపై కూడా తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి ఉందని వెల్లడించారు. అయితే, ఈ ఏడాది డిసెంబరు 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు రావాలని ఇంపీరియల్ కాలేజీ ప్రతినిధులను కె.రామకృష్ణారావు ఆహ్వానించారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మెడిసిన్ (స్టెమ్-ఎస్టీఈఎం), బిజినెస్ విద్యా రంగాల్లో ఇంపీరియల్ కాలేజీ ప్రపంచంలోనే ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఇలాంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థతో తెలంగాణ భాగస్వామ్య అవకాశాలపై చర్చలు జరగడం రాష్ట్రాన్ని అంతర్జాతీయ విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాలకు మరింత ఊతమివ్వనుంది.

## తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం విద్యావేత్తల బృందంతో ఫలప్రదమైన సమావేశం నిర్వహించింది





**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 22 :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ఈ బృందం కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రతినిధులతో తెలంగాణలో కేంబ్రిడ్జ్ ప్రతినిధులకు వివరించారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు.కేంబ్రిడ్జ్ జడ్జ్ బిజినెస్ స్కూల్‌లో భారత



విద్యా, పరిశోధన రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై విస్తృతంగా చర్చించింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు, ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్ పాల్గొన్నారు. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యా సంస్థలకు హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలను, ప్రభుత్వ ఆధ్వర్యంలోని మార్కెటింగ్ చైర్ ప్రొఫెసర్ జైదీప్ ప్రభు, అదే సంస్థకు చెందిన ప్రొఫెసర్ వెంకట సిరీష్ గండికోట, 'ఫ్రూగల్ ఏఐ' కో-చైర్ తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న అవకాశాలపై వారు ప్రత్యేకంగా సానుకూలంగా స్పందించారు. హైదరాబాద్‌లో విద్యా కార్య క్రమాలు నిర్వహించడం, సంయుక్తంగా పరిశోధనలు చేపట్టడం, యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన ఇంక్యుబేషన్, స్టార్టప్‌ల అభివృద్ధికి సహకరించడం వంటి అంశాల్లో భాగస్వామ్యానికి ఒక స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ఇరు వర్గాలు అంగీకరించాయి. ప్రపంచ ప్రఖ్యాత కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంతో తెలంగాణ భాగస్వామ్యానికి ఈ చర్చలు కొత్త మార్గం చూపనున్నాయి. హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న 'తెలంగాణ రైజింగ్' లక్ష్యానికి ఈ సమావేశం మరింత బలం చేకూర్చనుంది.



## కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 22:** లండన్‌లోని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ కి చెందిన విద్యావేత్తలతో ఆయన సమాలోచనలు జరిపారు. తెలంగాణ రైజింగ్ అధికారిక ప్రతినిధి బృందానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వం వహించారు. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, కె. రామకృష్ణ రావు, జయేశ్ రంజన్ తో కలిసి హైదరాబాద్‌లో ప్రపంచ స్థాయి విద్యాసంస్థలకు ఉన్న అవకాశాలను కేంబ్రిడ్జ్ బృందానికి వివరించారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దే కార్యక్రమంలో అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలు భాగస్వాములు కావాలని వారు కోరారు. కేంబ్రిడ్జ్ జడ్జ్ బిజినెస్ స్కూల్‌లో భారత ప్రభుత్వం తరపున సేవలు అందిస్తున్న ప్రొఫెసర్ జైదీప్ ప్రభు, కేంబ్రిడ్జ్ జడ్జ్ బిజినెస్ స్కూల్‌కు చెందిన ప్రొఫెసర్ వెంకట సెరిష్ గండికోట, తెలంగాణతో భాగస్వామ్యం చేసుకునేందుకు ఆసక్తి చూపించారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించడం, పరిశోధన, వ్యాపార ఆలోచనలకు ప్రోత్సాహం కల్పించడం, కొత్త స్టార్టప్‌లను అభివృద్ధి చేయడం వంటి అంశాల్లో తెలంగాణ, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ కలిసి పనిచేసేందుకు ఒక ప్రత్యేక సహకార వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఇరు పక్షాలు ఈ సందర్భంగా అంగీకరించాయి.





## బోడుప్పల్ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు

● అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి

రామోల శ్రవణ్ కుమార్

బోడుప్పల్ టీఎన్ఎస్ అధ్యక్షులు రామోల శ్రవణ్ కుమార్

**ఉప్పల్,ఆగష్టు22(భవిష్యత్ ప్రజాపాలన):**మల్కాజిరి మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ప్రజలకు, భక్తులకు బోడుప్పల్ టీఎన్ఎస్ అధ్యక్షులు రామోల శ్రవణ్ కుమార్ పవిత్ర బోనాల పండుగ సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నాడు అత్యంత వైభవంగా జరగబోయే ఈ శ్రావణ బోనాల మహోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ"మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ. బోడుప్పల్ డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,శ్రీ అమ్మవారు ప్రజలందరిపై తమ చల్లని చూపు నిలపాలని కోరుకుంటు న్నాను,"అని తెలిపారు. భక్తులందరూ పండుగ ను భక్తిశ్రద్ధలతో,సంతోషంగా జరుపుకోవాలని, ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు యంత్రాంగానికి సహకరిస్తూ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.



# జీఓ నంబర్ 97 రద్దు చేయాలి

● పాలిటెక్నిక్, డిప్లొమ విద్యార్థులకు మద్దతుగా బీఎస్ఎఫ్ఐ శాంతియుత ర్యాలి



**సూర్యాపేట, ఆగస్టు 22 (భవిషత్ ప్రజాపాలన):** పాలిటెక్నిక్, డిప్లొమా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జీఓ నంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి అఖిల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్లమెంట్ ఇన్‌చార్జి, జిల్లా అధ్యక్షుడు ఎర్ర రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జీఓ నంబర్ 97తో పాలిటెక్నిక్ విద్యకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వారు ఆరోపించారు.



ఈ నిర్ణయం వల్ల వేలాది మంది విద్యార్థులు పాలిటెక్నిక్ సీట్లు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులు ఇంజినీరింగ్ చదువుల కలకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను నిర్వీర్యం చేస్తే పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందని, ప్రైవేటు కళాశాలలకు ప్రయోజనం చేకూరే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవద్దని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్య కేవలం నైపుణ్య శిక్షణకే పరిమితం కాదని, ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలకు కీలకమైన మార్గమని తెలిపారు. పాలిటెక్నిక్ పూర్తిచేసిన విద్యార్థులకు జూనియర్ ఇంజినీర్ వంటి ఉద్యోగాల్లో స్థిరపడే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే జీఓ నంబర్ 97ను రద్దు చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. జీఓ రద్దు చేసే వరకు విద్యార్థులకు అండగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గ్రామగ్రామాన బీఎస్పీ, బీఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శాంతియుత నిరసనలు, రిలే నిరాహార దీక్షలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాబురావు, జిల్లా కార్యదర్శి ఈదుల యాదగిరి, తుంగతుర్తి అసెంబ్లీ అధ్యక్షుడు చెరుకుపల్లి లక్ష్మణ్, సూర్యాపేట అసెంబ్లీ అధ్యక్షుడు చింత నవీన్, బీఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ 2026 పోస్టర్ ఆవిష్కరణ

●బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ 2026 పోస్టర్ ఆవిష్కరణ



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 22:** బతుకమ్మ పండగ సందర్భంగా తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 'యంగ్ ఫిల్మ్ మేకర్ ఛాలెంజ్ 2026 – సీజన్ 2' పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఎఫ్‌డీసీ ఎండీ జి. ముకుంద రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా, ఎఫ్‌డీసీ ఈడీ కిషోర్ బాబులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిలిం, పాటల పోటీలు ఉంటాయన్నారు. ఈ సారి కొత్తగా జానపద పాటలు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ఇన్ఫ్లుయెన్సర్ల వీడియోస్, వ్యాసాలు (ఆర్టికల్స్) కు చోటు కల్పించారు. ఈ పోటీ యువ ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా మాట్లాడుతూ ఈ పోటీలు యువతకు భవిష్యత్తులో సినీ రంగంలో అవకాశాలను సృష్టిస్తాయని, సృజనాత్మక కంటెంట్‌కు వేదికగా నిలుస్తాయని తెలిపారు. తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి, పండగలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు విస్తృత స్థాయిలో ప్రాచుర్యం పొందేందుకు ఈ పోటీలు దోహదం చేస్తాయని అన్నారు. లఘు చిత్రాల నిడివి 3 నిమిషాలు, పాటల రన్‌టైమ్ 5 నిమిషాలకు మించకూడదు. ఆయా వీడియోలు 4కే రిజల్యూషన్ కలిగి ఉండాలి. ఆసక్తి కలిగిన వారు వాటిని 2026 సెప్టెంబర్ 15లోపు మెయిల్ కు గానీ, 8125834009 వాట్సాప్ నంబరుకు గానీ పంపాలి. అనంతరం నిపుణులతో కూడిన జ్యూరీ విజేతలను ప్రకటిస్తుంది. ఈ పోటీలలో ప్రథమ బహుమతి రూ.3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ.2 లక్షలు, తృతీయ బహుమతి రూ. లక్ష. మరో ఐదుగురికి కన్సోలేషన్ బహుమతిగా రూ.20 వేల చొప్పున అందించనున్నారు. ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు ప్రదానం బతుకమ్మ పండగ సందర్భంగా తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 'యంగ్ ఫిల్మ్ మేకర్ ఛాలెంజ్ 2026 – సీజన్ 2' పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఎఫ్‌డీసీ ఎండీ జి. ముకుంద రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా, ఎఫ్‌డీసీ ఈడీ కిషోర్ బాబులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిలిం, పాటల పోటీలు ఉంటాయన్నారు. ఈ సారి కొత్తగా జానపద పాటలు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ఇన్ఫ్లుయెన్సర్ల వీడియోస్, వ్యాసాలు (ఆర్టికల్స్) కు చోటు కల్పించారు. ఈ పోటీ యువ ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా మాట్లాడుతూ ఈ పోటీలు యువతకు భవిష్యత్తులో సినీ రంగంలో అవకాశాలను సృష్టిస్తాయని, సృజనాత్మక కంటెంట్‌కు వేదికగా నిలుస్తాయని తెలిపారు. తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి, పండగలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు విస్తృత స్థాయిలో ప్రాచుర్యం పొందేందుకు ఈ పోటీలు దోహదం చేస్తాయని అన్నారు. లఘు చిత్రాల నిడివి 3 నిమిషాలు, పాటల రన్‌టైమ్ 5 నిమిషాలకు మించకూడదు. ఆయా వీడియోలు 4కే రిజల్యూషన్ కలిగి ఉండాలి. ఆసక్తి కలిగిన వారు వాటిని 2026 సెప్టెంబర్ 15లోపు మెయిల్ కు గానీ, 8125834009 వాట్సాప్ నంబరుకు గానీ పంపాలి. అనంతరం నిపుణులతో కూడిన జ్యూరీ విజేతలను ప్రకటిస్తుంది. ఈ పోటీలలో ప్రథమ బహుమతి రూ.3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ.2 లక్షలు, తృతీయ బహుమతి రూ. లక్ష. మరో ఐదుగురికి కన్సోలేషన్ బహుమతిగా రూ.20 వేల చొప్పున అందించనున్నారు. ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు ప్రదానం చేస్తారు.

## సగరులను బిసిఎలో చేర్చకపోతే ఉద్యమిస్తాం

●సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

●అంబటి పల్లిలో భగీరథ మహర్షి విగ్రహం ఆవిష్కరణ

**అచ్చంపేట, భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** సగరులను బిసి డి నుంచి బిసి ఎ లోకి మార్చే వరకు ఉద్యమిస్తామని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర స్పష్టం చేశారు. అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని అంబటిపల్లి గ్రామం సగర సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ సగర భగీరథ మహర్షి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ సగరుల జీవితాలు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నచందంగా మారాయని, గత చరిత్ర చాలా గొప్పగా ఉందని చెప్పుకొని మురువాలో లేదా ఆర్థికంగా చతికిల పడి పేదరికంలో మగుతున్నామో చెప్పుకొని బాధపడాలో అర్థం కావడం లేదని అన్నారు. గతంలో స్వర్గీయ ఎన్. టి రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సగరులను బిసి డి నుంచి బిసి ఎ లోకి మారుస్తూ నిర్ణయం తీసుకొని జి ఓ 166ను విడుదల చేయగా తరువాత ప్రభుత్వాలు, పాలకులు తమను తిరిగి బిసి డి లోనే కొనసాగిస్తున్నారని ఆరోపించారు. పేదరికం అడ్డు కావడంతో విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో తమ జాతి వెనుకబాటుకు లోనవుతూ వస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అంబటి పల్లి గ్రామ సగర సంఘం అధ్యక్షుడు వేముల లింగస్వామి సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంఘం గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు పోతుల సగర, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పడకంటి వివేకానంద సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సుధాకర్ సగర, కోశాధికారి పడకంటి









శ్రీనివాసులు సగర, జిల్లా ఇంచార్జి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, గ్రామ సర్పంచ్ జమ్ముల శ్రీవాణి హన్మంత్ రెడ్డి, రాష్ట్ర సగర సంఘం ఉపాధ్యక్షులు మొల్ల బాబు రాజు సగర, జిల్లా మాజీ కన్వీనర్ అతినారపు తిరుపతయ్య సగర, అంబటి పల్లి సంఘం ప్రధాన కార్యదర్శి అతినారపు బాబు సగర తదితరులు పాల్గొన్నారు.

# పాలకులను నిలదీసే పత్రికా స్వేచ్ఛను స్వాగతిస్తాం

- హైదరాబాద్‌లో లాంఛనంగా 'ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్' ప్రారంభం
- జర్నలిజం కేవలం వ్యాపారం కాదు.. అదొక సామాజిక బాధ్యత
- ఖర్గే సభ తర్వాత జరిగిన శుద్ధీకరణ గురించి ప్రశ్నించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 22:** ప్రజాస్వామ్య మనుగడకు పాలకులను ప్రశ్నించే పత్రికా స్వేచ్ఛ అత్యంత కీలకమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. విమర్శలను స్వీకరించే ధైర్యం ప్రభుత్వాలకు ఉండాలని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఎనిమిది ప్రెస్ క్లబ్‌ల ప్రతినిధులు ఏకతాటిపైకి వచ్చి హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ద హిందూ పత్రిక మాజీ ఎడిటర్ ఎన్ రామ్, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి, ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ సంగీత బారోచ్, కరవన్ పత్రిక ఎడిటర్ అనంతనాథ్, ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్ నుంచి గౌతమ్ లాహిరి, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ విజయ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భారతీయ జర్నలిజం వారసత్వాన్ని, ప్రస్తుత సవాళ్లను ఆయన సోదాహరణంగా వివరించారు. వివక్షను ప్రశ్నించాల్సిన బాధ్యత పత్రికలదే అని చెప్పారు సమాజంలో జరుగుతున్న ఘటనలను కేవలం రిపోర్ట్ చేయడమే కాకుండా,వాటి అంతరార్థాన్ని ప్రశ్నించాల్సిన బాధ్యత జర్నలిజం పై ఉందని భట్టి స్పష్టం చేశారు. ఇటీవల కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హల్ద్వానీలోని రామ్‌లీలా మైదానంలో ప్రసంగించిన రెండు రోజుల తర్వాత, కొందరు అక్కడ 'శుద్ధీకరణ'కార్యక్రమం నిర్వహించడాన్ని ఆయన ప్రశ్నించారు. ఎనిమిది దశాబ్దాల స్వాతంత్ర్యం తర్వాత కూడా ఏఐసీసీ అధ్యక్షుడు రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడి పట్ల బహిరంగంగా ఇలా జరిగితే… దేశంలో సమానత్వం, గౌరవం ఏ స్థాయిలో ఉన్నాయో ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో మనం ఇంకా ఎంత దూరం ప్రయాణించాలో ఈ ఘటన తెలియజేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**జాతీయోద్యమంలో పత్రికలది చెరగని ముద్ర**

భారతదేశ నిర్మాణంలో జర్నలిజం ఒక అంతర్భాగమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గుర్తుచేశారు. జర్నలిజం అంటే కేవలం వార్తలు రాయడం కాదని, పౌరులను తీర్చిదిద్దడమని ఆయన చెప్పారు. పేర్కొన్నారు. యంగ్ ఇండియా, నవజీవన్, హరిజన్ పత్రికల ద్వారా జాతిపిత మహాత్మా గాంధీ ప్రజలను స్వాతంత్ర్యోద్యమం వైపు మళ్లించారని అన్నారు. మూక్ నాయక్, బహిష్కృత భారత్ వంటి పత్రికలను బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించి అణగారినవర్గాలకు గొంతుకనిచ్చారని అన్నారు. కేసరి, మరాఠా పత్రికల ద్వారా లోకమాన్య బాలగంగాధర్ తిలక్ వలస పాలకులను సవాలు చేశారని అన్నారు. దాదాభాయ్ నౌరోజీ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ లాంటి వారంతా పత్రికలను సామాజిక, రాజకీయ సంస్కరణలకు ఆయుధాలుగా మలిచారని ఆయన కొనియాడారు. ఆ కాలంలో అమృత బజార్ పత్రిక, ది హిందూ వంటివి ప్రజల గొంతుకలుగా నిలిచాయని చెప్పారు. ప్రజా స్వామ్యంలో పాలకులకు,పత్రికలకు మధ్య ఉండాల్సిన సంబంధాన్ని ఒక చారిత్రక సంఘటనతో ఉపముఖ్యమంత్రి వివరించారు. 1948లో 'శంకర్స్ వీక్లీ'లో తనను నిరంతరం కార్టూన్లతో విమర్శించే శంకర్‌తో అప్పటి ప్రధాని నెహ్రూ "నన్ను కూడా విడిచిపెట్టవద్దు, శంకర్" అన్న మాటలను భట్టి గుర్తుచేశారు. ఒకప్పుడుపత్రికా సంపాదకుడి పదవికి దేశంలో రెండో అత్యంత ముఖ్యమైన స్థానం ఉండేదని, రామ్‌నాథ్ గోయెంకా లాంటి యజమానులు ప్రభుత్వాలను సైతం సవాలు చేసేవారని ఆయన అన్నారు. నేటి వార్తా సంస్థలు కేవలం బ్యాలెన్స్ షీట్లకు, వాణిజ్య ప్రయోజనాలకు పరిమితం కాకుండా ఆనాటి విశ్వసనీయతను నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు.

**డిజిటల్ యుగంలో 'విశ్వసనీయతే' ఆయుధం**

సోషల్ మీడియా భావప్రకటనా స్వేచ్ఛను విస్తృతం చేసినప్పటికీ, స్వేచ్ఛ అంటే బాధ్యతారాహిత్యం కాదని ఆయన హితవు పలికారు. "నా పిడికిలిని ఊపే హక్కు, అది నీ ముక్కు వద్దకు చేరే వరకు మాత్రమే" అన్న సామెతను గుర్తు చేస్తూ... ఒకరి ప్రతిష్టను దెబ్బతీసే లైసెన్స్‌గా భావప్రకటనా స్వేచ్ఛ మారకూడదన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాయిస్ క్లోనింగ్ వంటి సాంకేతికతలతో పుకార్లు దేశమంతా వ్యాపిస్తున్న ఈ కాలంలో… జర్నలిస్టులకు అసలైన ఆస్తి 'విశ్వసనీయత' మాత్రమేనని ఉద్ఘాటించారు.

**జిల్లా రిపోర్టర్ల రక్షణే ముఖ్యం**

కొత్తగా ఏర్పాటైన 'ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్' కేవలం ఒక సంస్థగా మిగిలిపోకుండా, జర్నలిస్టుల భద్రతను, వృత్తిపరమైన ప్రమాణాలను కాపాడే బలమైన వ్యవస్థగా ఎదగాలని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. గ్రామీణ స్థాయిలో, జిల్లాల్లో పనిచేసే రిపోర్టర్ల సంక్షేమంపై ఫెడరేషన్ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలలో టీచర్ లేకపోయినా, ఆసుపత్రిలో డాక్టర్ లేకపోయినా, పౌరులు ఇబ్బందుల్లో ఉన్నా ప్రభుత్వానికి ముందుగా తెలిసేది జిల్లా రిపోర్టర్ల ద్వారానే అని, వారే ప్రభుత్వానికి 'అత్యుత్తమ ముందస్తు హెచ్చరిక వ్యవస్థ అని ఆయన కొనియాడారు.

**తెలంగాణ గడ్డపై స్వేచ్ఛకు పెద్దపీట**

మనసులోని మాటను నిర్భయంగా వ్యక్తపరిచే స్వేచ్ఛ తెలంగాణ గడ్డ స్వభావంలోనే ఉందని, తమ ప్రభుత్వం ఆ సంప్రదాయాన్ని పూర్తిగా గౌరవిస్తుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. నెహ్రూ చెప్పినట్లుగానే "మమ్మల్ని కూడా విడిచిపెట్టవద్దు.. స్వేచ్ఛగా మాట్లాడండి, స్వేచ్ఛగా ప్రశ్నించండి. ఆ విమర్శలను వినే ధైర్యం అధికారంలో ఉన్న మాకు ఉంది" అని ఆయన జర్నలిస్టులకు భరోసా ఇచ్చారని అన్నారు. ఈ కాలంలో సమాచార కొరత లేదు.. నమ్మకం కొరత ఉంది. అందరూ ప్రచురించగలిగే పరిస్థితుల్లో జర్నలిస్టు వద్ద అత్యంత విలువైన ఆస్తి ప్రింటింగ్ ప్రెస్ కాదు.. విశ్వసనీయత అని భట్టి విక్రమార్క అన్నారు. జర్నలిజాన్ని రక్షించాలంటే జర్నలిస్టులను కూడా రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల భద్రత, గౌరవం, ఉద్యోగ పరిస్థితులు, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఫెడరేషన్‌ను కోరారు. ముఖ్యంగా జిల్లా, చిన్న పట్టణాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవాలని సూచించారు. గ్రామీణ, జిల్లా స్థాయి జర్నలిస్టులు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడం, ఆసుపత్రుల్లో వైద్యులు లేకపోవడం, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కాకపోవడం వంటి అంశాలను ప్రభుత్వానికి ముందుగా తెలియజేసేది తరచుగా స్థానిక జర్నలిస్టులేనన్నారు. "ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉంటే.. మంచి జర్నలిస్టు ప్రభుత్వానికి అత్యుత్తమ ముందస్తు హెచ్చరిక వ్యవస్థ వంటివారు" అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల స్వభావంలోనే స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే సంప్రదాయం ఉందని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ ఉద్యమాలు, సాహిత్యం, సంస్కృతిపై ఈ స్వభావం ప్రభావం చూపిందని తెలిపారు. భావ ప్రకటనా స్వేచ్ఛకు తెలంగాణలో ఎంతో ప్రాధాన్యత ఉందని, తమతో విభేదించే గొంతుకలను వినే ధైర్యం ప్రజా జీవితంలో ఉన్నవారికి ఉండాలని అన్నారు. కొత్తగా ఏర్పడిన ఫెడరేషన్ కేవలం మరో సంస్థగా కాకుండా ఒక బలమైన సంస్థగా ఎదగాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తి ప్రమాణాలు, పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. "అధికారంలో ఉన్నవారిని వదలకండి.. అదే సమయంలో మీ వృత్తి ప్రమాణాలను కూడా వదలకండి. మమ్మల్ని జవాబుదారీగా ఉంచండి. మిమ్మల్ని మీరు మీ ప్రమాణాలకు జవాబుదారీగా ఉంచుకోండి. ఈ రెండింటి ప్రయోజనం చివరికి పౌరుడికే దక్కాలి" అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ విజయవంతంగా ముందుకు సాగాలని, దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతకు, సంక్షేమానికి,ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు వేదికగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

# బీరంగూడ ఆలయ అభివృద్ధికి భారీ కసరత్తు

- భక్తులకు మెరుగైన వసతులే లక్ష్యం.. 16 వసతి గృహాలు, హోమశాల, వేద పాఠశాల, సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళిక



**బీరంగూడ-ఆగస్టు22:** బీరంగూడ గుట్టపై ఉన్న ప్రసిద్ధ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధికి అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు శనివారం ఆలయ ప్రాంగణంలో స్థల పరిశీలన చేపట్టారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ పరిసర ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయిలో వివరాలను సేకరించారు. దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ శర్మ, అసిస్టెంట్ ఇంజనీర్ తులసీరామ్, అసిస్టెంట్ స్థపతి వెంకటేశ్వరరావు ఆలయాన్ని సందర్శించారు. ఆలయ



కార్యనిర్వహణ అధికారి దేవనాదం, చైర్మన్ సుధాకర్ యాదవ్, పాలకమండలి సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అభివృద్ధి పనులకు అనువైన స్థలాలను గుర్తించి, ప్రతిపాదిత నిర్మాణాలు ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై చర్చించారు.

**భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి**

బీరంగూడ గుట్టపై ఉన్న ఆలయానికి భక్తుల రాకపోకలు పెరుగుతున్న నేపథ్యంలో వారికి అవసరమైన వసతులను మరింత మెరుగుపరచాలని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న సౌకర్యాలతో పాటు భవిష్యత్‌లో అవసరమయ్యే మౌలిక వసతులను కూడా ముందుగానే ఏర్పాటు చేసేలా ప్రణాళిక రూపొందించనున్నారు. అభివృద్ధి ప్రణాళికలో భాగంగా 16 వసతి గృహాల నిర్మాణం ప్రధానంగా ప్రతిపాదించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఆలయ సమీపంలోనే వసతి కల్పించేలా వీటిని ఏర్పాటు చేయాలని అధికారులు పరిశీలించారు. దీంతో ప్రత్యేక పూజలు, ఉత్సవాలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వచ్చే భక్తులకు వసతి సమస్య తగ్గే అవకాశం ఉంది.

**హోమశాల.. వేద పాఠశాల**

ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం కల్పించేలా హోమశాల ఏర్పాటు చేయాలని అధికారులు పరిశీలించారు. అదే విధంగా వేద విద్యను ప్రోత్సహించే ఉద్దేశంతో వేద పాఠశాల ఏర్పాటుపై కూడా చర్చించారు. శివాలయ విగ్రహం ఏర్పాటు కోసం కూడా స్థలాన్ని పరిశీలించారు. ఆలయ నిర్మాణ శైలి, అందుబాటులో ఉన్న స్థలం, భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణాలు చేపట్టే అంశాలపై అధికారులు సమగ్రంగా చర్చించారు.

**సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళిక**

ఆలయానికి అవసరమైన విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కూడా అధికారులు ప్రతిపాదించారు. కూడా అధికారులు ప్రతిపాదించారు. ఆలయ ప్రాంగణంలో అందుబాటులో ఉన్న స్థలాన్ని పరిశీలించి సోలార్ వ్యవస్థను ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై ప్రాథమికంగా చర్చించారు. దీంతో విద్యుత్ ఖర్చులను కొంత మేర తగ్గించడంతో పాటు పర్యావరణహిత విధానాలను ప్రోత్సహించే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

**స్థల పరిశీలన తర్వాత ఎస్టిమేషన్లు**

అభివృద్ధి పనులకు అవసరమైన స్థలాలను పరిశీలించిన అనంతరం పూర్తి స్థాయి ప్రణాళిక రూపొందించనున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. ప్రతి నిర్మాణానికి అవసరమైన స్థలం, నిర్మాణ వ్యయం, మౌలిక వసతుల వివరాలను సేకరించి ఎస్టిమేషన్లు సిద్ధం చేయనున్నారు. అలాగే అవసరమైన కొటేషన్లు, సాంకేతిక వివరాలను సిద్ధం చేసి



సంబంధిత ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన అనుమతులు, ఇతర ప్రక్రియలను పూర్తి చేసిన తర్వాత అభివృద్ధి పనులను ప్రారంభించేలా చర్యలు చేపడతామని తెలిపారు.

**భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి**

ఆలయ అభివృద్ధి కేవలం ప్రస్తుత అవసరాలకే పరిమితం కాకుండా భవిష్యత్‌లో పెరిగే భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. ఆలయ ప్రాంగణంలో నిర్మాణాలు చేపట్టే సమయంలో భక్తుల రాకపోకలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, వసతి, విద్యుత్ అవసరాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోనున్నారు. ఆలయ పరిసరాలను మరింత సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు భక్తులకు ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేలా అభివృద్ధి పనులను చేపట్టాలని ఆలయ పాలకమండలి భావిస్తోంది.

**అభివృద్ధితో ఆలయానికి కొత్త రూపు**

ప్రతిపాదిత అభివృద్ధి పనులు పూర్తయితే బీరంగూడ ఆలయానికి మరింత మెరుగైన రూపు రానుంది. భక్తులకు వసతి సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు హోమశాల, వేద పాఠశాల, సోలార్ వ్యవస్థ వంటి సదుపాయాలు ఆలయ అభివృద్ధికి ఉపయోగపడనున్నాయి. అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారని ఆలయ వర్గాలు తెలిపాయి. స్థల పరిశీలన పూర్తయిన నేపథ్యంలో తదుపరి దశలో ప్రణాళికలు, ఎస్టిమేషన్లు సిద్ధం చేసి పనులకు సంబంధించిన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లనున్నారు. ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దడం,భక్తులకు అవసరమైన సౌకర్యాలను పెంచడం, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అనుకూలమైన వాతావరణం కల్పించడమే అభివృద్ధి పనుల ప్రధాన ఉద్దేశమని ఆలయ అధికారులు తెలిపారు. ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి దేవనాదం, చైర్మన్ సుధాకర్ యాదవ్, పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో కొనసాగుతున్న బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్




**వి హనుమంత రావు, మాజీ పీసీసీ అధ్యక్షుడు, మీడియా సమావేశం, గాంధీ భవన్**

ఇప్పుడు ఆ రిజర్వేషన్ అమలు జరగకుండా బీజేపీ కుట్ర జరుగుతోంది

రిజర్వేషన్ ఎత్తివేస్తే 60 శాతం జనాభా ఉన్న మా రిజర్వేషన్ ఎలా ఎత్తివేస్తారో చూస్తాం

రిజర్వేషన్ ఎత్తివేయాలని ధర్నా చెయ్యడం దారురణందీని వెనుక ప్రధాని నరేంద్ర మోడీ, హోమ్ మంత్రి అమిత్ షాలు ఉన్నారు

ఇక్కడ నుంచే ఉద్యమం మొదలు అవుతుంది.

ఇక్కడ మా సీఎం బిసీల పక్షపాతి

వచ్చే సోమవారం ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తున్నా

పార్టీలకు అతీతంగా నాయకులు ఈ ధర్నా కార్యక్రమానికి రావాలి

ఈబీసీ రిజర్వేషన్ బిల్లు తెస్తే మేము అడ్డుపడలేదు కదా

దేశంలో రిజర్వేషన్ చేయించగా రాహుల్ గాంధీ కి 58 శాతం రావడంతో బీజేపీ బెంబేలెత్తుతోంది

రాహుల్ గాంధీ ఆలోచన మేరకే ఇక్కడ కులగణన జరిగింది.

బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్ ఎలా రద్దు చేస్తారో చూస్తాం

అన్ని పార్టీలకు చెందిన బి సి నాయకులు ధర్నాలో పాల్గొన్నారు.

సీఎం అమెరికా పర్యటనను బీజేపీ, కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం దారుణం.

# నిషేధిత జాబితా పేరుతో

## ప్రజల భూములను కబ్జా చేసే హక్కు ఎవరు ఇచ్చారు?



- ఇది 30% కమిషన్ సర్కార్ అని ప్రజలే అంటున్నారు.
- బోడుప్పల్ పరిధిలోని తిరుమల మెడోస్, లక్ష్మీ గణపతి కాలనీ, హేమానగర్ కాలనీలకు చెందిన వందలాది మంది 22A బాధితులు వచ్చి తమ ఆవేదన చెబుతుంటే గుండె కలిచివేసింది.

**మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్**

సర్వే నంబర్ 215, 215 పార్ట్‌లలో 30 ఏళ్లుగా ఎలాంటి వివాదాలు లేకుండా సుమారు 1,500 కుటుంబాలు నివసిస్తున్న ఇళ్లను రాత్రికి రాత్రే కాంగ్రెస్ ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద 22A నిషేధిత జాబితాలో చేర్చడం అత్యంత దుర్మార్గం. కష్టాల్లో ఉన్నప్పుడు ఇల్లు అమ్ముకుందామని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్తే.. ఆస్తి ప్రొహిబిషన్‌లో ఉందన్న విషయం తెలియడంతో కాలనీ వాసులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయిన ఇళ్లను అడ్డుపెట్టుకుని ప్రజలపై ఒత్తిడి తెచ్చి 30 శాతం కమీషన్లు దండుకునేందుకే ఇలాంటి కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా కోడై కూస్తున్నారు. దశాబ్దాలుగా ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలకు ఇప్పుడు 22A భయం చూపిస్తూ, బినామీలతో సెటిల్మెంట్లు చేసుకునే దందాకు తెరలేపారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి మీ సమాధానం ఏమిటి రేవంత్ రెడ్డి? బోడుప్పల్ కాలనీ వాసులు సహా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాధితులందరూ అధైర్యపడవద్దు. ఈ వసూళ్ల సర్కార్ మెడలు వంచైనా సరే మీ ఆస్తులను కాపాడే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుంది. మాటలు పక్కనబెట్టి, తక్షణమే ఆయా కాలనీలను 22A నిషేధిత జాబితా నుంచి తొలగించి, బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే బాధితుల పక్షాన బీఆర్ఎస్ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరిస్తున్నాం.

# అందుబాటు ధరల్లో ఫార్మ్ ల్యాండ్ ప్రాజెక్టులు

- గోల్డెన్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ఎండి జె.చెన్నకేశవులు



**భవిష్యత్తు ప్రజాపాలన / హిమాయత్ నగర్ :** సామాన్య కుటుంబాల సొంత స్థల కలను సాకారం చేసేలా గోల్డెన్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ వ్యవసాయ భూమి ప్రాజెక్టులను అందుబాటు ధరల్లో తీసుకొస్తున్నదని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జె.చెన్న కేశవులు పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఆయన మీడియాతో మాట్లాడారు. వ్యవసాయ భూములను అభివృద్ధి చేసి, వ్యవసాయ భూమిని ప్లాట్లుగా రూపొందిస్తూ ప్రకృతి, పెట్టుబడి, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టులను చేపడుతున్నట్టు వివరించారు. ప్రస్తుతం జనగామలోని మాదారం, నిడికొండ ప్రాంతాలతోపాటు నారాయణఖేడ్, షాద్నగర్ తదితర ప్రాంతాల్లో ప్రాజెక్టులను ప్రారంభించినట్టు చెప్పారు. గుంట స్థలం రూ. 2 లక్షలు, 121 I చదరపు గజాల వ్యవసాయ భూమి రూ. 3లక్షల నుంచే ప్రారంభమవుతుందన్నారు. ఈ స్థలంలో మామిడి, జామ చెట్లను అందుబాటులో ఉంచుతున్నట్టు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు వివరాలకు 77024 30519ను సంప్రదించాలని సూచించారు.

# డీఎన్ఏ మడతల్లోనూ గుండె జబ్బుల రహస్యం?



మన శరీరంలోని ప్రతి కణానికి అవసరమైన జన్యు సూచనలను డీఎన్ఏ అందిస్తుంది. జన్యువుల్లో మార్పులే వ్యాధులకు ప్రధాన కారణమని ఇప్పటివరకు భావించినప్పటికీ, డీఎన్ఏ కణంలో ఎలా మడతపడి, త్రీడీ ఆకృతిలో ఎలా అమరిక అయి ఉంటుందన్న అంశం కూడా కీలకమని తాజా పరిశోధన వెల్లడించింది. ముఖ్యంగా పుట్టుకతో వచ్చే గుండె లోపాలపై ఇది కొత్త అవగాహనను అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి 100 మంది శిశువుల్లో సుమారు ఒకరికి పుట్టుకతో వచ్చే గుండె లోపం కనిపిస్తోంది. గుండె అభివృద్ధిలో కీలకమైన టీబీఎక్స్5 జన్యువులో మార్పులు కూడా ఇందుకు కారణమవుతాయి. ఈ జన్యువు రెండు ప్రతుల్లో ఒకటి మాత్రమే పనిచేసినప్పుడు తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎందుకు వస్తాయన్న ప్రశ్నకు తాజా అధ్యయనం సమాధానం సూచిస్తోంది.

# ఎవరూ లేని వారికి మేమున్నాం..
## చివరి ప్రయాణంలోనూ అండగా!

● ఒకేరోజు ఇద్దరు అనాథలకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించిన ఎండీర్ ఫౌండేషన్


Dr.Balachary Namoju M.A,Ph.D. Secretary
TELANGANA SAHITYA AKADEMI
Kala bhavan, Saifabad, Hyderabad, Telangana - 500004, India.
telanganasahityaakademi@gmail.com
040 - 29703142

తెలంగాణ సాహిత్య అకాడమి

తేది : 22-08-2026

బాలల దినోత్సవం నవంబరు 14, 2026 సందర్భంగా పాఠశాల స్థాయి విద్యార్థులకు రచనా పోటీలు

నవంబర్ 14, 2026న బాలల దినోత్సవం సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమి వారు నిర్వహిస్తున్న అన్ని పాఠశాలల విద్యార్థులకు 6 తరగతి నుంచి 10 తరగతి వరకు చదువుతున్న బాలబాలికలకు కథ, కవిత, పద్యం, గేయం/పాట, నాటికల రచనా పోటీలను నిర్వహిస్తున్నది.

ఈ కింది నిబంధనలను పాటిస్తూ తమ రచనలను తేది.30-09-2026 లోగా అందేటట్లుగా కార్యదర్శి, తెలంగాణ సాహిత్య అకాడమి, కళాభవన్, రవీంద్రభారతి ప్రాంగణం, హైదరాబాద్ - 500004 అనే చిరునామాకు పంపాలి. ఇతర వివరాలకు ఫోన్ నంబరు : 9182445692 సంప్రదించగలరు.

నిబంధనలు : తెలంగాణ ప్రాంతంలోని సంస్కృతి, జనజీవన విధానం, చారిత్రక వ్యక్తులు, భాష మొదలైన అంశాలపై మాత్రమే రాసినవి పోటీకి స్వీకరించడం జరుగుతుంది.

1. పద్య కవితలు – 5 పద్యాలకు మించరాదు.
2. కవిత్వం 26 పంక్తులకు మించరాదు.
3. కథానిక ఎ4 సైజులో మూడు పుటలకు మించరాదు.
4. నాటిక ఎ4 సైజులో మూడు పుటలకు మించరాదు.
5. విద్యార్థి రచన పద్యమో, కవితనో లేదా కథానికనో వివరంగా తెలియజేయాలి.
6. రచనపైన విద్యార్థి పేరు, పాఠశాల పేరు లాంటి ఎటువంటి సమాచారం ఉండరాదు.
7. విద్యార్థులు తమ రచనలను పాఠశాల ప్రధానోపాధ్యాయులచేత ధ్రువీకరింపజేసి దీనికి జతచేయాలి.
8. విద్యార్థి ఫొటో, పూర్తి పేరు, తండ్రి పేరు చదువుతున్న పాఠశాల, తరగతి, ఫోన్ నంబర్, చిరునామా మొదలైన వివరాలు విడిగా జతచేయడం తప్పనిసరి.

గమనిక : రచనల ఎంపికలో తుది నిర్ణయం తెలంగాణ సాహిత్య అకాడమి వారిదే. రచనలు నేరుగా పోస్ట్ / కొరియర్ ద్వారా మాత్రమే స్వీకరించబడును. హామీ పత్రంలేని రచనలను తిరస్కరించబడును.

సాహితీ నమస్సులతో...

22.08.2026
కార్యదర్శి
తెలంగాణ సాహిత్య అకాడమి
హైదరాబాద్

**పటాన్‌చెరు, ఆగష్టు22:** కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరూ లేని ఇద్దరు మృతులకు ఎండీర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. ఒకేరోజు ఇద్దరి అంత్యక్రియలను గౌరవప్రదంగా నిర్వహించి మానవత్వాన్ని చాటుకుంది. పటాన్‌చెరు పట్టణంలోని ఎం.జీ. రోడ్డులో మహంకాళి దేవాలయం సమీపంలో ఓ వ్యక్తి అనారోగ్యంతో రోడ్డుపై ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న ఎండీర్ ఫౌండేషన్ ప్రతినిధులు వెంటనే స్పందించి అతడిని ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మృతి చెందారు. మృతుడి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించినప్పటికీ కుటుంబ సభ్యులు, బంధువుల ఆచూకీ లభించలేదు. దీంతో మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు ఎవరూ ముందుకు రాలేదు. అదే రోజు పటాన్‌చెరు బస్టాండ్ వద్ద రోడ్డు దాటుతున్న ఓ వృద్ధుడిని ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వృద్ధుడు మృతి చెందారు. ఈయన వివరాలు కూడా తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు ఎవరూ సంప్రదించలేదు. ఇద్దరు మృతులకు ఎవరూ లేకపోవడంతో ఎండీర్ ఫౌండేషన్ ప్రతినిధులు ముందుకు వచ్చారు. ఇద్దరి మృతదేహాలకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు. మానవత్వానికి కుటుంబ సంబంధాలు అవసరం లేదని.. ఆపదలో అండగా నిలవడమే నిజమైన సేవ అని ఎండీర్ ఫౌండేషన్ చాటిచెప్పింది. ఎవరూ లేని వారి చివరి ప్రయాణంలోనూ ఆత్మీయతను అందించడమే తమ లక్ష్యమని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. "ఎవరూ లేని వారికి మేమున్నాం.. చివరి ప్రయాణంలోనూ గౌరవప్రదమైన వీడ్కోలు అందించడమే మా సేవా ధ్యేయం" అని వారు పేర్కొన్నారు. ఎండీర్ ఫౌండేషన్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.

# పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యంపై మంత్రి పొంగులేటి ఆగ్రహం

● భూభారతి సదస్సులు, సాదాబైనామా అర్జీలను వెంటనే పరిష్కరించాలి
● ప్రజలను ఇబ్బంది పెడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు
● రూ.230కే సిమెంట్ బ్యాగ్.. పేదల సొంతింటి కల సాకారం
● నిజామాబాద్‌లో ఇందిరమ్మ టవర్స్‌కు స్థల పరిశీలన
● ఉమ్మడి నిజామాబాద్ లో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన





**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 22, నిజామాబాద్:** రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వేను వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏడాదిన్నర లోపు వ్యవసాయ భూములతోపాటు ఆబాదీ ఆస్తుల రీసర్వే పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. శనివారం నాడు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నాగారంలోని నిర్మితి కేంద్రంలో ఇందిరమ్మ హౌసింగ్ టవర్స్ కోసం స్థలాన్ని పరిశీలించారు. అలాగే పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులతో ముఖాముఖి నిర్వహించారు. ఆ తర్వాత డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలు అందజేశారు. అనంతరం కలెక్టరేట్‌లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల రెవెన్యూ, హౌసింగ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే శాఖల అధికారులతో మంత్రి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజలను అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురిచేస్తే మాత్రం ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. పదేపదే సూచించినా పనితీరులో మార్పు రాని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, సాదాబైనామా అర్జీల పరిష్కారంలో జాప్యం చేస్తున్న తహసీల్దార్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం రీ సర్వే చేపడుతోందని తెలిపారు. ఏడాదిన్నరలోపు వ్యవసాయ భూములతో పాటు ఆబాది ఆస్తుల రీ సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే కొనసాగుతోందన్నారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పేదల సొంతింటి కలను సాకారం చేసి వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని అన్నారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా, పట్టణం, గ్రామం, గూడెం, తండా అనే తేడా లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని స్పష్టం చేశారు. పట్టణాలు, నగరాల్లో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదల కోసం హైదరాబాద్ తరహాలో రాష్ట్రంలోని ప్రముఖ పట్టణాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే నిజామాబాద్‌లో ప్రయోగాత్మకంగా టవర్స్ నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిర్మాణ వ్యయం తగ్గించేందుకు సిమెంట్ బ్యాగ్‌ను కేవలం రూ.230కే అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేద కుటుంబాలపై నిర్మాణ భారం తగ్గించడంతో పాటు ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. 43వ డివిజన్‌లోని పాముల బస్తీలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణం పూర్తయిన ఇళ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి బిల్లులు సకాలంలో అందుతున్నాయా, నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తమ సొంతింటి కలను సాకారం చేసిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారుల సంతోషంలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో



ఆనందంగా ఉందని మంత్రి పేర్కొంటూ, నూతన గృహ ప్రవేశం చేసుకున్న కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన వస్త్రాలను బహూకరించారు. చివరి దశలో ఉన్న ఇళ్లను కూడా పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం ఐడీఓసీని ఆనుకుని నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంత్రి పరిశీలించారు. పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నిధుల కొరత లేదని, పనులు పూర్తయిన 24 గంటల్లోనే బిల్లులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. డబుల్ బెడ్‌రూమ్ భవన సముదాయాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి హౌసింగ్ శాఖకు అప్పగించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, పారిశుధ్య పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని సూచించారు. స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 400 మంది లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి చేతుల మీదుగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు పత్రాలను పంపిణీ చేశారు. మరో వారం, పది రోజుల్లో మరో 300 మంది లబ్ధిదారులకు ఇళ్లు అందిస్తామని మంత్రి వెల్లడించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులు పూర్తి పారదర్శకంగా, అర్హత ప్రాతిపదికన జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మొదటి విడతలో 4.50 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు, హైదరాబాద్‌లో మరో లక్ష ఇళ్లను కలుపుకుని ఇప్పటివరకు మొత్తం 8 లక్షల ఇళ్లకు మంజూరు ఇచ్చామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం అయ్యే వరకు విడతల వారీగా ఇళ్లను మంజూరు చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో పేదలకు తగిన స్థాయిలో ఇళ్లు నిర్మించలేదని విమర్శించిన మంత్రి, గత ప్రభుత్వంలో అసంపూర్తిగా మిగిలిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే బాధ్యతను ప్రజా ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ భూపతి రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, హౌసింగ్ శాఖ ఎండీ గౌతమ్, కలెక్టర్ భవేష్ మిశ్రా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు తదితరులు పాల్గొన్నారు.

# డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్పరిధిలోని

## ప్రభుత్వ హాస్పిటళ్ల పనితీరుపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సమీక్ష



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 22:** వెంగళ్‌రావునగర్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో జరుగుతున్న సమావేశంలో పాల్గొన్న అన్ని జిల్లాల డిస్ట్రిక్ట్ హెల్త్ సర్వీసెస్ కోఆర్డినేటర్లు ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు, డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్ పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటల్స్, డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌లో అందిస్తున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, హాస్పిటళ్ల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై సమీక్షిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ.

# వడ్డేమాన్‌లో శ్రీశనేశ్వర స్వామికి

## శాస్త్రోక్తంగా తిలతైల అభిషేక పూజలు...





● పరమశివునికి రుద్రాభిషేకాలు...

**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** శ్రీ పరాభవ నామ సంవత్సరం శ్రావణ మాసం శుక్ల పక్షంనాడు దశమి శనివారం జేష్ఠ, మూలనక్షత్రము నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య వైభవంగా జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి శనివారం భక్తులకు అన్నప్రసాదం..



● సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్
● పదవిలో లేకున్నా ప్రజాసేవకు దూరం కాకుండా.. భక్తుల కోసం నిరంతర అన్నదానం
● కోదండ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఘనంగా అన్న సమారాధన

**పటాన్‌చెరు,ఆగష్టు 22:** పదవి ఉన్నా లేకపోయినా ప్రజలకు, భక్తులకు సేవ చేయాలనే సంకల్పంతో పటాన్‌చెరుకు చెందిన మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా ఆయన ఆధ్వర్యంలో ప్రతి శనివారం డివిజన్ పరిధిలోని శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న అన్న సమారాధన కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతోంది. శనివారం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు, స్థానిక కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

**ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం**

శనివారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు పూర్తయిన అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందించారు. ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.చిన్నారులు, మహిళలు, వృద్ధులతో పాటు స్థానిక కాలనీవాసులు, బాటసారులు కూడా అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదాన కార్యక్రమం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. భక్తులకు సంతృప్తికరంగా భోజనం అందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి శనివారం ఈ కార్యక్రమం కొనసాగుతుండటంతో ఆలయానికి వచ్చే భక్తుల్లో కూడా మంచి స్పందన కనిపిస్తోంది.

**భక్తులకు ఎంతో ఉపయోగకరం**

ప్రతి శనివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటోందని భక్తులు, స్థానిక కాలనీవాసులు తెలిపారు. శనివారం స్వామివారిని దర్శించుకోవడంతో పాటు ఆలయంలోనే అన్నప్రసాదాన్ని స్వీకరించే అవకాశం కలుగుతోందని చెప్పారు.ప్రత్యేకంగా ఆలయానికి దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు, బాటసారులకు ఈ అన్నదాన కార్యక్రమం ఎంతో ఉపయోగపడు తోందని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక సేవతో పాటు ఆకలితో వచ్చే వారికి అన్నం పెట్టడం గొప్ప సేవ అని పలువురు అభిప్రాయపడ్డారు.

**పదవి లేకున్నా సేవకు విరామం లేదు**

మాజీ కార్పొరేటర్‌గా ప్రజలకు సేవలందించిన మెట్టు కుమార్ యాదవ్, ప్రస్తుతం పదవిలో లేకపోయినా సేవా కార్యక్రమాలను కొనసాగించడం పట్ల స్థానికులు అభినందనలు



తెలిపారు.ప్రజా ప్రతినిధిగా ఉన్న సమయంలోనే కాకుండా, పదవి ముగిసిన తర్వాత కూడా ప్రజలు, భక్తుల కోసం తన వంతు సేవ చేస్తుండటం అభినందనీయమని అన్నారు. ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక సేవతో పాటు అన్నప్రసాదాన్ని అందించడం ఆయన సేవా దృక్పథాన్ని తెలియజేస్తోందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సేవా భావాన్ని మరింత పెంచుతాయని తెలిపారు.

**నిరంతరంగా కొనసాగుతున్న సేవ**

అన్నదానం కార్యక్రమాన్ని ఒకరోజు కార్యక్రమంగా కాకుండా ప్రతి శనివారం క్రమం తప్పకుండా నిర్వహించడం ప్రత్యేకతగా నిలుస్తోంది. ఆలయానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తుల సంతృప్తి, స్థానికుల అభినందనలు ఈ కార్యక్రమానికి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్ రాజు, సన్నీ యాదవ్ తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించారు. ఆలయానికి వచ్చిన భక్తులు, స్థానికులు కార్యక్రమ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రూపారెడ్డి హత్యపై కఠిన చర్యలు తీసుకోవాలి

● డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలి.. యువతను మత్తు పదార్థాల నుంచి కాపాడేందుకు ప్రత్యేక చట్టం తేవాలి
● ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్.. హత్యకు దారితీసిన కారణాలను వెలికితీసి నిందితులకు కఠిన శిక్ష విధించాలి



**పటాన్‌చెరు, ఆగస్టు 22:** ప్రిన్సిపాల్ రూపారెడ్డిని దారుణంగా హత్య చేసిన ఘటనపై ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. విద్యారంగంలో పనిచేస్తున్న వ్యక్తి హత్యకు గురికావడం అత్యంత బాధాకరమని ట్రస్మా అధ్యక్షుడు సాయితేజ అన్నారు. రూపారెడ్డి హత్యకు బాధ్యులైన వారిని గుర్తించి, చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పడంతో పాటు వారి భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ప్రిన్సిపాల్ రూపారెడ్డి దారుణ హత్యకు గురికావడం విద్యారంగాన్ని తీవ్రంగా కలచివేసిందని సాయితేజ పేర్కొన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక గౌరవం ఉందని, అలాంటి వ్యక్తిపై హత్యకు పాల్పడటం




అత్యంత ఆందోళనకరమైన పరిణామమని అన్నారు. ఈ ఘటనను కేవలం ఒక హత్యగా కాకుండా విద్యారంగ భద్రతకు సంబంధించిన తీవ్రమైన అంశంగా చూడాలని కోరారు. రూపారెడ్డి హత్యకు దారితీసిన పూర్తి కారణాలను పోలీసులు వెలుగులోకి తీసుకురావాలని, హత్య వెనుక ఉన్న వ్యక్తులు, పరిస్థితులు, ఇతర అంశాలపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిందితులు ఎవరైనా సరే చట్టం ముందు నిలబెట్టి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**హత్యపై సమగ్ర దర్యాప్తు అవసరం**

రూపారెడ్డి హత్య ఘటనపై పోలీసులు వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలని సాయితేజ అన్నారు. ఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరించి, వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని కోరారు. నిందితులపై ఎలాంటి జాప్యం లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హత్యకు దారితీసిన కారణాలు, ఘటనకు ముందు జరిగిన పరిణామాలు, నిందితుల పాత్ర తదితర అంశాలపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని అన్నారు. దర్యాప్తులో ఎలాంటి ప్రభావాలకు తావులేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. నిందితులు ఎంతటి వారైనా చట్టం ముందు సమానమేనని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు శాఖలు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, సిబ్బందికి భద్రత కల్పించే విషయంలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

**డ్రగ్స్ మత్తులో యువత భవిష్యత్తు నాశనం**

యువత డ్రగ్స్, మత్తు పదార్థాల వైపు ఆకర్షితులు కావడం సమాజానికి తీవ్ర ప్రమాదకరమని సాయితేజ అన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవడంతో పాటు కుటుంబాలను కూడా తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టేస్తోందని పేర్కొన్నారు. డ్రగ్స్ వ్యసనం కారణంగా విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని, నేర ప్రవృత్తి వైపు మళ్లే ప్రమాదం కూడా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల ప్రభావం వ్యక్తి జీవితానికే కాకుండా కుటుంబం, విద్యా వ్యవస్థ, సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. యువతను మత్తు పదార్థాల నుంచి కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. పాఠశాలలు, కళాశాలల్లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక అనర్థాలపై అవగాహన కల్పించాలని కోరారు.

**డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం**

మత్తు పదార్థాల విక్రయాలు, సరఫరా, అక్రమ రవాణాపై పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించాలని సాయితేజ డిమాండ్ చేశారు. ముఖ్యంగా విద్యాసంస్థల పరిసరాల్లో డ్రగ్స్ విక్రయించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెట్టాలని కోరారు. పాఠశాలలు, కళాశాలల సమీపంలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా పెంచాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. యువతను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాల వ్యాపారం చేసే వారిపై ఎలాంటి కనికరం లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ రహిత విద్యాసంస్థల కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.

**యువత కోసం ప్రత్యేక చట్టం తేవాలి**

యువతను డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని ట్రస్మా అధ్యక్షుడు సాయితేజ డిమాండ్ చేశారు. మత్తు పదార్థాల విక్రయం, సరఫరాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టపరమైన వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కోరారు. డ్రగ్స్‌కు బానిసైన యువతను తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి కౌన్సెలింగ్, అవగాహన, పునరావాస కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనిస్తూ వారితో స్నేహపూర్వకంగా మాట్లాడాలని కోరారు. యువత భవిష్యత్తును కాపాడటం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు, సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు.

**విద్యాసంస్థల్లో భద్రత పెంచాలి**

పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, సిబ్బంది భద్రతకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సాయితేజ అన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వంతో పాటు సమాజం బాధ్యత అని పేర్కొన్నారు. విద్యాసంస్థల పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు, మత్తు పదార్థాల విక్రయాలు జరగకుండా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. పాఠశాలలు, కళాశాలల వద్ద భద్రతా చర్యలను మరింత పెంచాలని సూచించారు. విద్యార్థుల భద్రత విషయంలో పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఏదైనా అనుమానాస్పద పరిస్థితి కనిపించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించేలా అవగాహన కల్పించాలని సూచించారు.

**ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక చర్యలు**

విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులు భయపడకుండా విధులు నిర్వహించే పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సాయితేజ అన్నారు. ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల సిబ్బందిపై ఎలాంటి బెదిరింపులు, దాడులు జరిగినా వెంటనే స్పందించే విధంగా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. విద్యాసంస్థల్లో భద్రతా ప్రమాణాలను సమీక్షించి అవసరమైన చోట సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది, పోలీసుల నిఘా వంటి చర్యలను పెంచాలని సూచించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది తమ విధులను స్వేచ్ఛగా, భద్రతతో నిర్వహించేలా విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**నిందితులకు కఠిన శిక్ష పడాలి**

రూపారెడ్డి హత్య ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరింది. హత్య ఘటనలో నిందితులు ఎంతటి వారైనా చట్టం ముందు సమానమేనని సాయితేజ అన్నారు. దర్యాప్తును ఎలాంటి ప్రభావాలకు తావులేకుండా నిష్పక్షపాతంగా నిర్వహించాలని కోరారు. హత్యకు సంబంధించిన ప్రతి అంశాన్ని పరిశీలించి నిజాలను వెలుగులోకి తీసుకురావాలని అన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి అవసరమైన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదు**

ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు. యువతను నేరాలు, డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు,యువత భవిష్యత్తును కాపాడేందుకు ప్రభుత్వం, పోలీసు శాఖ, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

**రూపారెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి**

రూపారెడ్డి కుటుంబానికి ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ప్రగాఢ సానుభూతి తెలియజేసింది. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని నాయకులు కోరారు. కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించడంతో పాటు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రూపారెడ్డి హత్యకు సంబంధించి పూర్తి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడం, నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడడం, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ ప్రాధాన్యతగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా అధ్యక్షుడు సాయితేజ, చంద్ర, సెక్రటరీ ప్రభాకర్‌రెడ్డి, ట్రెజరర్ నాగిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రమణమ్మ, సెక్రటరీ విజయశ్రీ, లక్ష్మీపతి, జనార్దన్‌రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు. రూపారెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వారు, ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా నిలవాలని, హత్యకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# శాస్త్రోక్తంగా పాలెం వెంకన్న దేవాలయంలో

## శ్రీ స్వామి వారి కళ్యాణం, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు....





●సత్యనారాయణ స్వామి వ్రతాలలో పాల్గొన్న 36 మంది దంపతులు..
●స్వామి అమ్మవార్ల కళ్యాణం...

**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలసిన శ్రీ అలర్మెల్ మంగ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీపరాభవ నామ సంవత్సరం శ్రావణ మాసం రెండవ శనివారం నాడు స్వామి అమ్మవార్ల కళ్యాణం,శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు... వేదమూర్తులైన బ్రాహ్మణులచే వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొరవి రామానుజచార్యులు తెలిపారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 36 మంది కుటుంబాలు శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలలో భక్తులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.సూక్ష్మంలో మోక్షమార్గము పొందుటకు అతి తక్కువ ఖర్చులో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించవచ్చునని భక్తులకు తెలిపారు.కోరిన భక్తులకు ప్రతిరోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. శ్రీబాలాజీ అన్నదాన సత్రంవారి ఆధ్వర్యంలో పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాద పంపిణీ చేసినట్లు డాక్టర్ పి.గోపాల్, శేఖర్‌లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ అర్చకులు జయంత్, ఆలయ సిబ్బంది బాబయ్య, ,భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు భవనాలు శాఖపై మంత్రి

## కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సుదీర్ఘ సమీక్ష..

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 22:** రాష్ట్ర వ్యాప్తంగా సి ఆర్ ఐ ఎఫ్ రోడ్ల పనుల పురోగతి,సేతుబంధన్ వర్క్స్,పలు ఆర్‌ఓబి పనుల పురోగతి పై ఆరా తీసిన మంత్రి.. సెక్రటేరియట్ సోలార్ పార్కింగ్ పై చర్చించిన మంత్రి...పలు డిజైన్లు పరిశీలన.. సమీక్షలో పాల్గొన్న ఈఎన్సి (అడ్మిన్) లింగారెడ్డి, సి.ఈలు వసంత్ నాయక్,వనజ,ధర్మారెడ్డి, డిసి.ఈ అహ్మద్ అబ్దుల్ అలీ,పలువురు ఎస్.ఈ, ఈ ఈ, ఆర్ అండ్ బి ఇంజనీర్లు..



# కార్మికుల సమస్యల కోసం నిరంతర పోరాటం



●సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య,పి పాండురంగారెడ్డి
●సిఐటియు ఉంటేనే కార్మికులకు సమ న్యాయం...
●పోరాటాల, త్యాగాల చరిత్ర సిఐటియుది
●యజమాన్యాలకు లొంగని సంఘం సిఐటియు
●జేకే పెన్నార్‌లో ఎగిరిన సిఐటియు జెండా

**భవిష్యత్ ప్రజాపాలన - పటాన్ చెరు:** కార్మికుల సమస్యల కోసం సిఐటియు నిరంతరం పోరాటం చేస్తుందని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య,పి పాండురంగారెడ్డి లు అన్నారు.పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతం లోని జెకె ఫెన్నార్ పరిశ్రమ వద్ద శనివారం సిఐటియు జెండాను యూనియన్ అధ్యక్షులు సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య ఆవిష్కరించడం జరిగినది.ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే. రాజయ్య, పి. పాండురంగారెడ్డిలు మాట్లాడుతూ కార్మికుల కోసం నిరంతరం పోరాడుతున్నది, త్యాగాలు చేస్తున్న ఏకైక కార్మిక సంఘం సిఐటియు మాత్రమేనని యజమాన్యా లకు లొంగని ఏకైక కార్మిక సంఘం సిఐటియు మాత్రమేనని చెప్పారు. కార్మికులు ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించొచ్చని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వము కార్మికులను అణిచివేసే విధంగా లేబర్ కోడ్ లను తెస్తుందని, లేబర్ కోడ్ ల గురించి తెలిసిన సంఘం కూడా సిఐటియు అని తెలిపారు. జెకె ఫెన్నార్‌లో చాలా సంవత్సరాల నుంచి కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని, రాబోయే ఎన్నికల్లో సిఐటియుని గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. సిఐటియు ఉన్నచోట మాత్రమే కార్మికుల సమస్యలన్నీ పరిష్కారం అవుతున్నాయని చెప్పారు.రాష్ట్రంలోనే మెరుగైన



వేతన ఒప్పందలు చేస్తున్న చరిత్ర సిఐటియు సంఘానికే ఉందని, కార్మికుల సమస్యలు పరిష్కరించే వారిని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు, నిత్యము కార్మికల కోసం ఆలోచించే నాయకులు, త్యాగాలు చేసే నాయకులు, పోరాడే నాయకులు సిఐటియు వారేనని పేర్కొన్నారు. కార్మికు లందరూ ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా వారు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ నాయకులు ప్రదీప్, కిర్బీ నాయకులు లఖాన్,అగర్వాల్ నాయకులు రామకృష్ణ,సువెన్ ఫార్మ నాయకులు వెంకటేష్, వ్యాగ్ వాల్స్ నాయకులు రాజు, జెకె ఫెన్నార్ నాయకులు సాంబయ్య,రాజ్ కుమార్లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జెకె ఫెన్నార్ నాయకులు ప్రవీణ్ రెడ్డి,బాబు,రాథోడ్,నాయక్, ధర్మారావు, హర్ష వివిధ పరిశ్రమల నాయకులు సదాశివరెడ్డి,శ్యామ్,సుధాకర్, విట్టల్,నారాయణ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# ఒక్క ఫోటో వేయి పదాల భావాన్ని తెలియజేస్తుంది

●సంగారెడ్డిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సంగారెడ్డి కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి







ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అతిథులు ఫోటో జర్నలిస్టులందరికీ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఒక ఫోటోను చూడగానే దానికి సంబంధించిన జ్ఞాపకాలు మనసులో మెదులుతాయని అన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా ఎన్నో ఛాయాచిత్రాలను ఎండనక, వాననక నిరంతరం వృత్తి పట్ల అంకితభావంతో ఫోటో జర్నలిస్టులు చిత్రీకరిస్తున్నారని, సమాజ సేవలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఫోటో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, తనకు ఫోటోగ్రఫీ అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. చిన్నతనంలో రీల్ కెమెరాలతో ఫోటోలు తీసి, అనంతరం ఫోటో ల్యాబ్‌కు వెళ్లి వాటిని ప్రింట్ చేయించుకునే రోజులను గుర్తు చేసుకున్నారు. జీవితంలో కొన్ని ఛాయాచిత్రాలు ఎప్పటికీ మరిచిపోలేని జ్ఞాపకాలుగా నిలిచిపోతాయని, అవి మరింత స్ఫూర్తిని కలిగిస్తాయని అన్నారు. ఒకే ఫోటోను ఒక్కొక్కరు ఒక్కో విధంగా అర్థం చేసుకుంటారని, ఒక్క ఛాయాచిత్రం ద్వారా ప్రజల్లోనూ, ప్రభుత్వ యంత్రాంగంలోనూ కదలిక తీసుకురాగల సందర్భాలు ఎన్నో ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. నేటి కాలంలో వార్తాపత్రికల్లో ఫోటోకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఒక వార్తను చదివే ముందు చాలామంది ముందుగా ఫోటోను చూసి ఆ వార్త ప్రాధాన్యతను అంచనా వేస్తున్నారని అన్నారు. అనేక భావాలు, విషయాలను ఒక్క ఛాయాచిత్రం ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు. ఫోటోగ్రఫీ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందని, ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన విధంగా ఫోటోలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఫోటో జర్నలిస్టులు ప్రజా సమస్యలకు సంబంధించిన అంశాలతో పాటు సమాజానికి ఉపయోగపడే మంచి అంశాలను కూడా తమ కెమెరాల్లో బంధించాలని సూచించారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ ప్రజలకు ఉపయోగపడే సమాచారాన్ని ఛాయాచిత్రాల ద్వారా అందించాలని కోరారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, ఫోటో జర్నలిస్టులు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ లోని ఫోటోలను చూస్తుంటే గతంలో జరిగిన అనేక సంఘటనలు కళ్లముందు ఫ్లాష్‌బ్యాక్‌లా కనిపించాయని అన్నారు. వివిధ అంశాలకు సంబంధించిన ఫోటోలు ప్రదర్శనలో ఉన్నాయని, వెయ్యి పదాలు చెప్పలేని విషయాన్ని ఒక్క ఫోటో ఎంతో సులభంగా అర్థమయ్యేలా చెబుతుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను కొనసాగించాలని సూచించారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా ఫోటో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను అతిథులు, జర్నలిస్టులు, విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, కౌన్సిలర్ జగన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ, టి జి ఓ జిల్లా అధ్యక్షుడు, వైద్యనాథ్,జిల్లా ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మొహమ్మద్ ఆరిఫ్, కార్యదర్శి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ మురళీ, ఫోటో జర్నలిస్టులు పవన్, సాయి చంద్, కృష్ణ, సతీష్, సంతోష్, కృష్ణ, హరి, రాజ్ కుమార్, చిరంజీవి, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ నోట్

- పేదలపై ప్రభుత్వ ప్రతాపమా?
- హైకోర్టు స్టేటస్ కో ఆర్డర్ ఉన్న పేదల దుకాణాలు కూల్చేశారు

**తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు రూప్ సింగ్**

**హైదరాబాద్:** హైదరాబాద్ దుర్గం చెరువు వద్ద పేదల దుకాణలను ధ్వంసం చేయటం అన్యాయమని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర ఇచ్చిందని, అయినా రాత్రికి రాత్రే అధికారులు దుకాణాలు తొలగించి పేదల ఉపాధి దెబ్బతీశారని ఆందోళన వ్యక్తం చేశారు. హైకోర్టు ఇచ్చిన స్టేటస్ కో ఆర్డర్ ను చించేసి మరి కూల్చివేతలు చేపట్టారంటే వారికి కోర్టులంటే ఏమాత్రం గౌరవం లేదని తేలిపోతుందన్నారు. పేదల దుకాణాలు కూల్చేసిన స్థలాన్ని ఒక బడా కంపెనీకి కట్టబెట్టే



నాయకులు రూప్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పార్టీ నాయకులతో కలిసి దుర్గం చెరువు వద్ద సర్వే నంబర్ 83లో కూల్చేసిన పేదల దుకానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ భూమిలో ఎన్నో ఏళ్లుగా పేదలు దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని తెలిపారు. పేదల జీవనాధారమైన దుకాణాలు తొలగించొద్దని హైకోర్టు స్టేటస్ కో ఆర్డర్ ప్రయత్నాల్లో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. ప్రజాపాలన తెస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి పేదలపై తమ ప్రతాపాన్ని చూపించడం అన్యాయమన్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి హైకోర్టు ఆర్డర్ అమలు చేయాలని, లేనిపక్షంలో తమ పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో బాధితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

# పవర్‌ఫుల్ తెలంగాణ కోసం పకడ్బందీ ప్రణాళికలు

- పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణ
- విద్యుత్ కొరత లేని తెలంగాణే లక్ష్యం
- విద్యుత్ డిమాండ్‌కు దీటుగా ప్రణాళికలు

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 22:** తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యానికి అనుగుణంగా విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టంగా ప్రకటించారు. తెలంగాణ పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానంగా నిలిచిందని అన్నారు. రాష్ట్రంలో విద్యుత్, నీటి కొరత లేకుండా పారిశ్రామిక రంగానికి అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పరిశ్రమలు, పెట్టుబడిదారులు తెలంగాణలో మాన్యు ఫ్యాక్చరింగ్, సర్వీస్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఆయన ఆహ్వానించారు. భవిష్యత్ విద్యుత్ అవసరాలను ముందుగానే అంచనా వేసి థర్మల్, సోలార్, హైడల్, పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ స్టోరేజ్ వంటి అన్ని మార్గాల్లో విద్యుత్



ప్రశంసించారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేయగలుగుతున్నామని డిప్యూటీ సీఎం చెప్పారు. గతంలో సుమారు 13వేల మెగావాట్లుగా ఉన్న పీక్ డిమాండ్ ప్రస్తుతం 18 వేల మెగావాట్లకు పైగా చేరినా, ట్రాన్స్‌మిషన్




ఉత్పత్తి, సరఫరా సామర్థ్యాలను పెంచేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజా వేదికగా ఎస్పీడీసీఎల్ నిర్వహిస్తున్న పవర్ ఎగ్జిబిషన్-2026ను ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ సాధిస్తున్న విజయాలు, తీసుకువస్తున్న సంస్కరణలు,ఆధునిక సాంకేతికతను ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. బయటకు కనిపించకపోయినా రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్ శాఖ ఉద్యోగులు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమని ఈ ఈ సందర్భంగా ఆయన వ్యవస్థను పటిష్టం చేయడం, ముందస్తు ప్రణాళికలు, అవసరమైన విద్యుత్‌ను సమయానుకూలంగా సమీకరించడం వల్ల సరఫరాలో అంతరాయం లేకుండా ప్రజలకు అందువగలిగామని ఉపముఖ్యమంత్రి ఈ సందర్భంగా చెప్పారు. 1912 టోల్‌ఫ్రీ సేవలు, 'పవర్ అంబులెన్సెస్' ద్వారా విద్యుత్ వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు. 1912కు ఫోన్ చేసిన వెంటనే సమస్యను నమోదు చేసి పరిష్కరించే వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. అవసరమైన పరికరాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, సిబ్బందితో సిద్ధంగా ఉండే పవర్ అంబులెన్సెస్ ద్వారా విద్యుత్ సమస్యలు తలెత్తిన ప్రాంతాలకు తక్షణమే చేరుకుని పరిష్కరించే విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నామని వెల్లడించారు. విద్యుత్ శాఖలో సాంకేతికత వినియోగాన్ని పెంచుతూ ఇన్




హౌస్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేయడం అభినందనీయమని భట్టి కొనియాడారు. వినియోగదారుడి నంబర్ ఆధారంగా అతని



లొకేషన్, విద్యుత్ సరఫరా ఎక్కడి నుంచి జరుగుతోంది వంటి సమాచారాన్ని సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అందుబాటులోకి తీసుకురావడం విద్యుత్ సేవల్లో పారదర్శకత, సామర్థ్యాన్ని పెంచుతుందని తెలిపారు. భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని 2047నాటికి లక్ష్యాలను నిర్దేశించుకుని ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు ఏర్పాటు చేయడానికి కనీసం నాలుగైదేళ్ల సమయం అవసరమవుతుందని అన్నారు. అందువల్ల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికలు తప్పనిసరి అని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క స్పష్టం చేశారు. థర్మల్ విద్యుత్‌తో పాటు గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నామని, సోలార్, హైడల్, పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ స్టోరేజ్ సామర్థ్యాలను పెంచే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. విద్యుత్ రంగం వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగం సహా ప్రతి ఉత్పత్తి రంగానికి పునాది వంటిదని, రాష్ట్ర జీఎస్డీపీ వృద్ధికి నిరంతర విద్యుత్ సరఫరా అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ అనూహ్యంగా పెరిగినప్పటికీ, ముందస్తు ప్రణాళికల కారణంగానే ఆ ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని ఆయన తెలిపారు. భవిష్యత్‌లోనూ రాష్ట్రంలో విద్యుత్ కొరతకు తావులేకుండా, పరిశ్రమల అవసరాలకు సరిపడే విద్యుత్‌ను అందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. విద్యుత్ శాఖ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. గతంలో పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను కల్పించడంతో పాటు, విద్యుత్ శాఖలో ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి రూ. కోటి ప్రమాద బీమా కల్పించినట్లు చెప్పారు. ఉద్యోగులు, వారి కుటుంబాల సంక్షేమం పట్ల ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ చేపట్టిన సంస్కరణలు, విజయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఉద్యోగులకు ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు శాఖకు చెందిన యాప్‌లు, ప్రజాబాట కార్యక్రమం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం, హైదరాబాద్‌లో చేపడుతున్న అండర్‌గ్రౌండ్ కేబుల్ వ్యవస్థ వంటి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్ ఇతర డైరెక్టర్లు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# కార్వంగ యువకుడు అదృశ్యం
## కేసు నమోదు చేసిన ఎస్సై రమేష్



**తెల్కపల్లి : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్:** మండలం కర్వాంగ గ్రామానికి చెందిన జుట్క.నరేష్ తండ్రి పెద్ద కురుమయ్య, వయసు:19 సంవత్సరాలు, కులం:హజ-మాదిగ, అను వ్యక్తి నాగర్ కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతూ అక్కడే గవర్నమెంట్ SC-హాస్టల్లో ఉంటున్నాడు. తేదీ:18/08/2026 నాడు కాలేజీకి వెళ్లకుండా హాస్టల్లో వార్డెన్ కు చెప్పి తన ఇంటికి మధ్యాహ్నం అందాజ 12:00 గంటలకు వచ్చి స్నానం చేసి తన తల్లి లక్ష్మమ్మతో హాస్టల్‌కి వెళ్తున్నాను అని చెప్పి మధ్యాహ్నం అందాజ 2:30గంటలకు బయలుదేరి వెళ్లి తిరిగి రాలేదని చుట్టుపక్కల బంధువుల వద్ద ఎంత వెతికిన ఆచూకీ లభించలేదని అతని తండ్రి జుట్క. పెద్ద కురుమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది.

# మానవత్వమే మందుగా బతికిన మహనీయుడికి.. రక్తంతో నివాళి

- ప్రాణాలు పోసిన చేతులకు రక్తతర్పణం - డా.రాములు నాయక్ స్మృతిలో మహా రక్తదాన శిబిరం
- ఆయన లేరు.. ఆయన సేవ ఉంది - దేవరకొండలో ఘనంగా డా.రాములు నాయక్ సంస్మరణ శిబిరం

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య:** దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ స్వర్గీయ డాక్టర్ రాములు నాయక్ జ్ఞాపకార్థం శనివారం సభ్యులు మాట్లాడుతూ.. నిస్వార్థంగా వైద్య సేవలు అందించి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన డాక్టర్ రాములు నాయక్ మానవతా దృక్పథం, సేవాభావం ఎప్పటికీ చిరస్మరణీయమన్నారు. ఆయన భౌతికంగా దూరమైనా సమాజానికి అందించిన సేవలు, చూపిన ఆదర్శాలు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని పేర్కొంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ రక్తదాన శిబిరంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, డాక్టర్ రాములు నాయక్ అభిమానులు, శ్రేయోభిలాషులు,




ఆసుపత్రి ప్రాంగణంలో మహా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. నిస్వార్థ వైద్య సేవలతో దేవరకొండ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన డాక్టర్ రాములు నాయక్ జ్ఞాపకార్థం ఆయన సతీమణి సుగుణ, కుమార్తె డాక్టర్ ప్రవళిక రాథోడ్, అల్లుడు డాక్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుటుంబ స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు రావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరా పార్క్ వద్ద ఆగస్టు 27న జరిగే మహాధర్నా ను విజయవంతం చేయాలని
## కోరిన రంగారెడ్డి జిల్లా TGO అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కె రామారావు మరియు శ్రీనేష్ కుమార్ నోరి

**రంగారెడ్డి జిల్లా, భవిష్యత్ ప్రజాపాలన,సీనియర్ జర్నలిస్ట్ వినోద్ కుమార్:** టీ.జీ.ఓ అసోసియేషన్, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు డాక్టర్ కె రామారావు మరియు శ్రీనేష్ కుమార్ నోరి నేతృత్వంలో కార్యవర్గ సమావేశం ఈరోజు కొంగరకలాన్‌లోని ఐ.డి.ఓ.సిలో పలు కీలక అంశాలను చర్చించి, క్రింది కార్యక్రమాలు ఏకగ్రీవంగా నిర్ణయించింది టీ.జి.ఈ.జె.ఏ.సి తీసుకున్న నిర్ణయాలు, పి.ర్.సిని వెంటనే ప్రకటించాలి, డి.ఏలను వెంటనే ప్రకటించి పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలి,ఓ.పి.స్ ను పునరుద్దరించాలి,జునూ సమర్థవంతం గా అమలు చేయాలని కోరుతూ తీసుకున్న నిర్ణయాలకు మద్దతు ప్రకటించి ఈ క్రింది కార్యక్రమాలను విజయవంతం చేయాలనీ కోరారు. 27 ఆగస్టు 2026: ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా, ప్రదర్శన. 1 సెప్టెంబర్ 2026: జూలూకు వ్యతిరేకంగా కలెక్టరేట్ల వద్ద ధర్నా. 10 సెప్టెంబర్ 2026: చలో హైదరాబాద్ కార్యక్రమం. ఈ కార్యక్రమాలకు రంగరెడ్డి జిల్లా నుండి ప్రతి ఒక్కరూ సంపూర్ణ సహకారం అందిస్తూ, అధిక సంఖ్యలో పాల్గొనాలని సభ్యులను కోరారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీమతి డా. కిరణ్మయి, IAS గారిని కలిసి, హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ఈనెల 27వ తారీకున మహా ధర్నా కార్యక్రమానికి సంబంధించి సమాచార పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ నూతనకంటి వెంకట్, అసోసియేట్ ప్రెసిడెంట్, శ్రీ నర్సిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్, శ్రీమతి శాంతిశ్రీ, వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీ శ్రీ నాగేశ్వర్ రావు, శ్రీ రాకేష్, శ్రీమతి మహేశ్వరి, శ్రీమతి జ్యోత్న, డా. నరేందర్, శ్రీ శ్రీనివాస్, శ్రీ



మహేష్, తదితరులు పాల్గొని ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం మరియు వారి న్యాయ మైన హక్కుల పరిరక్షణ కోసం మనమందరం ఐక్యంగా,సమష్టిగా పనిచేద్దాం అని పేర్కొన్నారు.

# నాగారం గ్రామ సర్పంచ్ గోరిగే ఉప్పలమ్మా
## బిక్షపతి గారి (గోరిగే అనిల్) చొరవతో తల్లిదండ్రుల వద్దకు ధనరాజ్

**నాగారం:** ఈ రోజు నాగారం గ్రామ సర్పంచ్ ఆదేశాల మేరకు ఉప సర్పంచ్ బోట్ల హరీష్, ఆయన తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. తమ కుమారుడు తిరిగి తమ వద్దకు చేరడంతో



8వ వార్డ్ మెంబర్ బోట్ల నరేష్, అంబేద్కర్ కమిటీ సభ్యులు బొంకురి సురేష్, , బోట్ల స్వామి, శాడా రమేష్, , దాసరి రాజు, కందుల కర్ణాకర్ తదితరులు కలిసి గత కొద్ది రోజులుగా తన కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్న ధనరాజ్‌ను కాసార్తుగాన్ గ్రామం, భాల్కి తాలూకా, బీదర్ జిల్లా ప్రాంతంలో ఉన్న ధనరాజ్ తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగారం గ్రామ సర్పంచ్‌కు, అంబేద్కర్ కమిటీ సభ్యులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబ సభ్యులను కలిపేందుకు చొరవ చూపిన సర్పంచ్ మరియు అంబేద్కర్ కమిటీ సభ్యులను గ్రామ ప్రజలు అభినందించారు.

# మెటబాలిక్ సిండ్రోమ్ అంటే ఏమిటి.. ఎలాంటి జాగ్రత్తలను పాటించాలి..



మెటబాలిక్ సిండ్రోమ్ అంటే ఒకే వ్యాధి కాదు. శరీరంలో ఒకేసారి కనిపించే పలు ఆరోగ్య సమస్యలు, ప్రమాద కారకాల సమూహాన్ని మెటబాలిక్ సిండ్రోమ్‌గా పరిగణిస్తారు. ఇది టైప్-2 మధుమేహం, ఊబకాయం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు, స్ట్రోక్, నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వంటి జీవనశైలి సంబంధిత వ్యాధుల ముప్పును పెంచుతుంది. అయితే రోజువారీ ఆహారం, వ్యాయామం, నిద్ర, ఒత్తిడి నియంత్రణ వంటి అంశాల్లో మార్పులు చేసుకోవడం ద్వారా దీన్ని నివారించడంతోపాటు ప్రారంభ దశలో నియంత్రించవచ్చు. మెటబాలిక్ సింగ్రోమ్ ముప్పును అంచనా వేయడంలో నడుము చుట్టుకొలత, ట్రైగ్లిజరైడ్స్, హెచ్‌డీఎల్ కొలెస్ట్రాల్, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు ముఖ్యమైనవి. పురుషుల్లో నడుము చుట్టుకొలత 100 సెంటీమీటర్లకు, మహిళల్లో 90 సెంటీమీటర్లకు మించి ఉండటం, ట్రైగ్లిజరైడ్స్ 150 ఎమ్జ్/నూ కంటే ఎక్కువగా ఉండటం, హెచ్‌డీఎల్ 40 ఎమ్జ్/నూ కంటే తక్కువగా ఉండటం, రక్తపోటు 130/80 ఎఎంవ్ర కంటే ఎక్కువగా ఉండటం, నపొూ1ఎ 8 శాతానికి మించి ఉండటం వంటి పరిస్థితులు ప్రమాదాన్ని పెంచుతాయి. శరీర బరువు ఎంత అన్న అంశం కంటే కొవ్వు ఎక్కడ పేరుకుపోతుందన్నది కూడా ముఖ్యమే. ముఖ్యంగా పొట్ట చుట్టూ కొవ్వు ఎక్కువగా ఉండటం జీవనశైలి సంబంధిత వ్యాధుల ముప్పును పెంచుతుంది.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

# బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు మాట్లాడిన ముఖ్య అంశాలు



● కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో భూ దందాలు, సెటిల్‌మెంట్ల రాజ్యం -- కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ఫైర్.

● భూభారతి పేరిట లక్షలాది ఎకరాల ప్రైవేటు భూములను 22ఏ నిషేధిత జాబితాలోకి చేర్చి దందా: హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరపాలి

● పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన కార్డులపై కేంద్ర ప్రభుత్వ లోగో ఎందుకు తొలగించారు?

● రూ. 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టారు

● ఓటర్ల జాబితా శుద్ధి కేంద్ర ఎన్నికల సంఘం చట్టబద్ధ ప్రక్రియ - ప్రజలను బెదిరిస్తున్నది సీఎం రేవంత్ రెడ్డే

● సెప్టెంబర్ 17న పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా 'హైదరాబాద్ విమోచన దినోత్సవం'

● బాధిత ప్రజలకు, రైతులకు అండగా రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ లీగల్ సెల్స్ ఉచిత న్యాయ సహాయం

**హైదరాబాద్:** రజాకార్ల అరాచకాలకు, నిజాం నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా కలంతో పోరాడిన అమరవీరుడు, 'ఇమ్రోజ్' పత్రిక ఎడిటర్ షోయబుల్లా ఖాన్ గారి వర్ధంతి సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన రాష్ట్ర, జాతీయ అంశాలపై సమగ్రంగా మాట్లాడారు.

**షోయబుల్లా ఖాన్ త్యాగం & సెప్టెంబర్ 17 హైదరాబాద్ విమోచన దినోత్సవం:**

ఈ ప్రాంతంలో త్రివర్ణ పతాకం ఎగరాలని, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగమే అమలు కావాలని నినదించినందుకు 1948 ఆగస్టు 21న కాచిగూడ లింగంపల్లి చౌరస్తాలో రజాకార్లు షోయబుల్లా ఖాన్ చేతులు నరికి క్రూరంగా చంపారని, ఆగస్టు 22న ఆయన అమరులయ్యారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. బూర్గుల రామకృష్ణారావు గారి నివాసంలో నడిచిన 'ఇమ్రోజ్' పత్రిక ఆనాడు ప్రజల్లో స్వాతంత్ర్య చైతన్యాన్ని రగిలించిందన్నారు. నిజాం పాలన నుంచి విముక్తి పొందిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ ఏడాది కూడా సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'హైదరాబాద్ విమోచన దినోత్సవం' (హైదరాబాద్ ముక్తి దివస్) అధికారికంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పారామిలిటరీ కవాతు, తెలంగాణ కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలతో ఈ వేడుకలు ఘనంగా జరుగుతాయని తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు దశాబ్దాలుగా ఈ ఉత్సవాలను అధికారికంగా జరుపుతుంటే, తెలంగాణలో మాత్రం గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు మజ్లిస్ పార్టీ భయంతో, ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే అధికారికంగా నిర్వహించకుండా చరిత్రను తొక్కిపెట్టాయని విమర్శించారు.

**భూభారతి - 22A నిషేధిత జాబితా పేరిట భూదోపిడీ, సెటిల్‌మెంట్ల దందా:**

లక్షలాది ఎకరాల ప్రైవేటు భూముల చేరిక: గత బీఆర్ఎస్ పాలనలో ధరణి ద్వారా జరిగిన భూ అక్రమాలను సముద్రంలో పడేస్తామని చెప్పిన కాంగ్రెస్, ఇప్పుడు 'భూభారతి' పేరుతో అంతకంటే తీవ్రమైన దోపిడీకి పాల్పడుతోందని ఆరోపించారు. "పీనుగలు తినేవాడు పోయి ఏనుగులు తినేవాడు వచ్చినట్లు" పరిస్థితి తయారైందన్నారు. కేవలం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనే సుమారు 4 లక్షల ఎకరాల భూములను రాత్రికి రాత్రే అక్రమంగా 22ఏ (నిషేధిత జాబితా) లోకి చేర్చారని మండిపడ్డారు. ప్రజలు, బిల్డర్లపై వేధింపులు: ప్రభుత్వ, దేవాదాయ భూములు మాత్రమే ఉండాల్సిన 22ఏ లోకి దశాబ్దాలుగా మున్సిపల్ అనుమతులు పొంది, పన్నులు కడుతూ నివాసముంటున్న ప్రైవేటు ఇళ్లు, స్థలాలను ఉద్దేశపూర్వకంగా చేర్చి సెటిల్‌మెంట్ల పేరిట 50% వాటాలు, భారీగా లంచాలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. హైడ్రా కూడా పేదవాడికి ఒక న్యాయం, మజ్లిస్-కాంగ్రెస్ నేతలకు మరో న్యాయం అన్నట్లుగా వ్యవహరిస్తోందన్నారు. తెలంగాణ ప్రజల ఆస్తులు భద్రంగా ఉండాలంటే ఆర్మీని దింపాల్సి వస్తుందని హైకోర్టు వ్యాఖ్యానించిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చన్నారు. గత 2-3 ఏళ్లలో 22Aలో చేర్చిన, తొలగించిన భూములపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బాధితులకు మండల స్థాయి నుంచి హైకోర్టు వరకు బీజేపీ లీగల్ సెల్ ద్వారా సంపూర్ణ ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ప్రకటించారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన (గ్రావీ+ఖాఫ్) కింద దేశవ్యాప్తంగా పేదలకు కేంద్ర ప్రభుత్వమే 70 శాతానికి పైగా సబ్సిడీ, ధాన్యం కొనుగోలు, రవాణా, డీలర్ల కమిషన్ భరిస్తూ 5 కేజీల ఉచిత బియ్యం అందిస్తోందని తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు కేంద్ర లోగోను ముద్రిస్తుంటే, తెలంగాణలో మాత్రం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి పేరు, భారత ప్రభుత్వ లోగో లేకుండా కేవలం ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఫోటోలు మాత్రమే వేసుకోవడం సిగ్గుచేటన్నారు. రేషన్ రశీదుల్లో కేంద్ర వాటా ఉన్నప్పుడు, కార్డులపై కేంద్ర లోగో ఎందుకు వేయరని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పథకాన్ని తమదిగా ప్రచారం చేసుకోవడం మానుకోకపోతే, కేంద్రమే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ ఏర్పాట్లను పరిశీలిస్తుందని హెచ్చరించారు.



**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు & కుదేలైన విద్యావ్యవస్థ:**

తెలంగాణ రాష్ట్రంలో కాలేజీలకు చెల్లించాల్సిన సుమారు రూ. 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిధులు రాక ఇంజనీరింగ్ కాలేజీలు మూతపడుతున్నాయని, ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రైవేటు కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉన్నత చదువులు, ఉద్యోగావకాశాలు కోల్పోయి నిత్యం వందలాది మంది విద్యార్థులు రోడ్డెక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన రూ. 5 లక్షల 'విద్యా భరోసా కార్డులు', విద్యార్థినులకు స్కూటీలు ఏమయ్యాయని నిలదీశారు.

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనల క్లియరెన్స్‌పై అసత్య ప్రచారాలు:

ముఖ్యమంత్రులు లేదా మంత్రుల అధికారిక విదేశీ పర్యటనలకు విదేశాంగ మంత్రిత్వ శాఖ (వీజూ) దౌత్య నిబంధనలు, అంతర్జాతీయ భద్రతా ప్రోటోకాల్స్ ప్రకారం నిర్ణయం తీసుకుంటుందని, ఇందులో రాజకీయ కక్షసాధింపులు ఉండవని స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాం నుంచే ఉన్న ఈ నిబంధనల ప్రకారం బీజేపీ మంత్రుల పర్యటనలకు కూడా పలుమార్లు అనుమతులు రాలేదని, దీన్ని రాజకీయం చేయడం తగదని హితవు పలికారు.

**ఓటర్ల జాబితా శుద్ధి - ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న సీఎం:**

కేంద్ర ఎన్నికల సంఘం ఒక స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థ అని, "ఒక వ్యక్తి - ఒకే ఓటు" నిబంధన ప్రకారం దేశవ్యాప్తంగా డబుల్ ఓట్లు, చనిపోయిన వారి ఓట్లను తొలగించి ఓటర్ల జాబితాను శుద్ధి చేస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో గ్రామీణ ఓట్లను తగ్గించి మజ్లిస్ పార్టీకి లబ్ధి చేకూర్చేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రజలను బెదిరించారని ఆరోపించారు. గ్రామంలో ఓటు నమోదు చేసుకోకపోతే రేషన్ కార్డులు, భూములు, ఆస్తులు, పెన్షన్లు పోతాయని సీఎం చేసిన ప్రకటనల వల్లే ప్రజలు భయపడి హైదరాబాద్ వదిలి వెళ్లారని, దీనివల్ల సికింద్రాబాద్ నియోజకవర్గంలోనే 9.35 లక్షల ఓట్లు తగ్గాయని చెప్పారు. ఈ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, బీఎల్‌వోలే పనిచేస్తున్నప్పుడు కేంద్రంపై నిందలు వేయడం హాస్యాస్పదమన్నారు.

**కాంగ్రెస్ హింసాత్మక చరిత్ర -రాహుల్ గాంధీ బాధ్యతారాహిత్యం:**

విద్యార్థుల ఉద్యమాలపై నీతులు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ, 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో హైదరాబాద్ నడిబొడ్డున 369 మంది విద్యార్థులను తుపాకీ గుళ్లతో కాల్చి చంపిన చరిత్రను గుర్తుచేసుకోవాలని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. పార్లమెంట్ గేట్ల వద్ద జరిగిన ఆందోళనల్లో ఢిల్లీ పోలీసులు ఎంతో సంయమనం పాటించారని, బాధ్యతగల ప్రతిపక్ష నేతగా వ్యవహరించాల్సిన రాహుల్ గాంధీ యువతను రెచ్చగొట్టేలా మాట్లాడటం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారిని, ఆయన దివంగత మాతృమూర్తిని కించపరిచేలా కొందరు వ్యాఖ్యానించినా, వారిని క్షమించి కేసులు ఉపసంహరించుకున్న గొప్ప మనసు ప్రధాని నరేంద్ర మోదీ గారిదేనని గుర్తుచేశారు.

# జర్నలిస్ట్ పాస్ చెల్లదు.. టికెట్ తీసుకో!
## దేవరకొండలో ఆర్టీసీ డ్రైవర్ దాష్టీకం








●వాలిడ్ పాస్ ఉన్నా బలవంతపు వసూలు - డీఎంకు ఫిర్యాదు చేసిన రాజ్ న్యూస్ రిపోర్టర్

●నిబంధనలు తెలియని ఆర్టీసీ సిబ్బంది - ఉచిత పాస్‌ను కాదని రూ.50 టికెట్ జారీ ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపును కాలరాస్తారా? జర్నలిస్టుల ఆగ్రహం

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్ద్య :** మాల్ – దేవరకొండ జు–డీలక్స్‌లో వివాదం: జర్నలిస్ట్ పట్ల దురుసు ప్రవర్తన జర్నలిస్ట్‌పై ఆర్టీసీ డ్రైవర్ దౌర్జన్యం: వాలిడ్ పాస్ ఉన్నా బలవంతంగా టికెట్ జారీ, మాల్/దేవరకొండ చెల్లుబాటు అయ్యే జర్నలిస్ట్ బస్ పాస్ చేతిలో ఉన్నా.. ఆర్టీసీ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించిన తీరు దేవరకొండ డిపో పరిధిలో వెలుగులోకి వచ్చింది. రాజ్ న్యూస్ దేవరకొండ నియోజకవర్గ రిపోర్టర్ సంకోజు మణికంఠ మాల్ నుండి దేవరకొండకు జు–డీలక్స్ బస్సులో ప్రయాణిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. తన వద్ద ఉన్న ప్రభుత్వం జారీ చేసిన లిడిస్ట్రిక్ట్ జర్నలిస్ట్ ఫ్రీ బస్ పాస్‌లిను డ్యూటీలో ఉన్న డ్రైవర్‌కు చూపించారు. అయితే ఆ డ్రైవర్ జర్నలిస్ట్ పాస్ నిబంధనలపై తనకు అవగాహన లేదని, 1/3 వంతు టికెట్ తీసుకోవాల్సిందేనంటూ దురుసుగా ప్రవర్తించారు. మణికంఠ ఎంత నచ్చజెప్పినా వినకుండా బలవంతంగా పాస్ నంబర్ నమోదు చేసి రూ. 50 టికెట్ ఇష్యూ చేశారు. ప్రభుత్వం జర్నలిస్టులకు కల్పించిన ఉచిత ప్రయాణ హక్కును కాలరాస్తూ, గుర్తింపు కార్డును తిరస్కరించిన తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై తక్షణమే స్పందించిన మణికంఠ, సదరు సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దేవరకొండ డిపో మేనేజర్ (DM)కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆర్టీసీ సిబ్బందికి జర్నలిస్ట్ పాస్‌ల నిబంధనలపై సరైన అవగాహన కల్పించాలని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు డిమాండ్ చేశారు.

# మేముంటాం అండగా!
## ధైర్యంగా ముందుకు రండి








● షీ టీం మరియు భరోసా అవగాహన సదస్సు షీ టీం, ఇంచార్జ్ విజయలక్ష్మి

**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :**నాగర్ కర్నూల్ జిల్లా లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జరిగిన అవగాహన కార్యక్రమంలో షీ టీం మరియు భరోసా అవగాహన సదస్సు

**షీ టీం, ఇంచార్జ్ విజయలక్ష్మి మాట్లాడుతు**

ప్రస్తుత సమాజంలో మహిళలపై అగాయిత్యాలు ఎక్కువ అయ్యాయి, పోకిరిలా చేష్టలు, ఆన్లైన్ మోసాలు,నమ్మించి మోసం చేయడం ఇలా చాల రకాలుగా మహిళలు, ఆడ పిల్లలు మోసపోతున్నారు,ఇలాంటి సమస్యలు ఏమున్నా సరే మీరు వెంటనే షీటీంనీ 8712657676కి కాల్ చేసి కంప్లైంట్ ఇవ్వగలరు, బస్టాండ్‌లలో, రద్దీ ప్రదేశాలు, మార్కెట్‌లలో షీ టీం డేగ కళ్ళతో చూస్తుంది ఆకతాయుల ఆట కట్ చేస్తుంది, ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి అంటూ షీటీం ASI విజయలక్ష్మి గారు చెప్పారు. షీటీంతో పాటు భరోసా కలిసి పనిచేస్తుంది, పోక్ సో, రేప్ అక్ట్ గురుంచి భరోసా పనిచేస్తూ బాధితులకు కౌన్సిలింగ్, మెడికల్, లీగల్ సపోర్ట్‌నీ అందిస్తూ బాధితులకు అండగా ఉంటుంది అని భరోసా కొ ఆర్డినేటర్ శ్రీలత వివరించారు, ఈ కార్యక్రమంలో కళాజాత బృందం భాస్కర్ టీం,షీ టీం బృందం వెంకటయ్య, కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నడిబొడ్డున బంజారా సంస్కృతి, సంప్రదాయాల వెల్లువ





●గవర్నమెంట్ సిటీ కాలేజీలో వైభవంగా తీజ్ ముగింపు ఉత్సవాలు

●సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు యువత ముందడుగు బంజారా వారసత్వాన్ని భావితరాలకు అందించాలి

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, హైదరాబాద్:** నడిబొడ్డున బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, ఆచారాల వైభవం వెల్లివిరిసింది. గవర్నమెంట్ సిటీ కాలేజీలో బంజారా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ ముగింపు ఉత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని ఆటపాటలు, నృత్యాలతో సందడి చేయడంతో కళాశాల ప్రాంగణం బంజారా సంస్కృతికి ప్రతిబింబంగా మారింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థినీ విద్యార్థులకు తమ ఆశీస్సులు అందించారు. బంజారా సమాజానికి చెందిన ప్రముఖులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీజ్ ఉత్సవాలను విజయవంతం చేశారు.

**వారసత్వాన్ని కాపాడేది యువతే..**

బంజారా జాతి అనాదిగా కొనసాగిస్తున్న గొప్ప సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, కళలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్ అన్నారు. విద్యతో పాటు తమ మూలాలను, తమ సంస్కృతిని యువత మరువకూడదని సూచించారు. ప్రపంచీకరణ ప్రభావంతో ఎన్నో సంప్రదాయాలు కనుమరుగవుతున్న తరుణంలో తీజ్ వంటి పండుగలను విద్యాసంస్థల్లో నిర్వహించడం అభినందనీయమన్నారు. "సంస్కృతి మన మూలం.. సంప్రదాయం మన గుర్తింపు.. ఆ వారసత్వాన్ని భావితరాలకు అందించడం మన బాధ్యత" అని ఆయన పేర్కొన్నారు.

**విద్యార్థులకు అండగా ఉంటాం..**

మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మాట్లాడుతూ బంజారా విద్యార్థినీ విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వారి వెంట ఉంటానని భరోసా ఇచ్చారు. విద్యార్థుల సమస్యలను అవసరమైతే గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తీజ్ ముగింపు ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. బంజారా సంస్కృతిని కేవలం ఒక పండుగకే పరిమితం చేయకుండా విద్య, సామాజిక చైతన్యం, సాంస్కృతిక పరిరక్షణతో ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు.

**ఆటపాటలతో మార్మోగిన కళాశాల ప్రాంగణం**

తీజ్ ముగింపు ఉత్సవాల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సంప్రదాయ నృత్యాలు, ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బంజారా జీవన విధానం, ఆచార వ్యవహారాలు, సంప్రదాయ కళలను ప్రతిబింబించే ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో కళాశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

**నిర్వాహకులకు అభినందనలు**

ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ సిటీ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శాంతి, ప్రొఫెసర్ రాజేంద్ర కుమార్, ప్రొఫెసర్ శంకర్ నాయక్, డాక్టర్ తిరుపతి, జీసీసీ బంజారా అధ్యక్షుడు రాకేష్, రంగా, ప్రకాష్, ఫౌండర్ రవి రాథోడ్, జైపాల్, పవన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. తీజ్ ముగింపు ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేసిన నిర్వాహకులు, విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు, సహకరించిన ప్రతి ఒక్కరినీ ఈ సందర్భంగా ప్రముఖులు అభినందించారు. హైదరాబాద్ నడిబొడ్డున బంజారా సంస్కృతికి అద్దం పట్టిన ఈ తీజ్ ఉత్సవాలు కేవలం ఒక పండుగ వేడుకగా కాకుండా.. బంజారా జాతి సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, ఆత్మగౌరవాన్ని భావితరాలకు పరిచయం చేసే సాంస్కృతిక వారసత్వ వేడుకగా నిలిచాయి. "మన సంస్కృతి మన గుర్తింపు.. మన సంప్రదాయమే మన భవిష్యత్ తరాలకు వారసత్వం" అనే సందేశాన్ని ఈ వేడుకలు చాటిచెప్పాయి.

# ఉప్పల్ నల్లచెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం



**ఉప్పల్,ఆగస్టు 22 (భవిష్యత్ ప్రజాపాలన):** ఉప్పల్‌లోని నల్లచెరువు కట్ట చెరువులో శనివారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమవడంతో స్థానికంగా కలకలం రేగింది. ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ప్రకారం.. గత రెండు నెలలుగా విధులు నిర్వహిస్తున్న ఆయన, హెచ్‌జీ-593తో కలిసి బ్లూకోట్-4 విధుల్లో ఉన్నారు. ఉదయం సుమారు 9 గంటల సమయంలో హైడ్రా సిబ్బంది నుంచి డయల్-100కు సమాచారం అందింది. ఉప్పల్‌లోని నల్లచెరువు కట్ట చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు వారు తెలిపారు. దీంతో వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న సిబ్బంది.. సుమారు 40 ఏళ్ల వయసున్న గుర్తుతెలియని వ్యక్తి, ఆకుపచ్చ రంగు టీషర్ట్ ధరించి చెరువులో మృతిచెందిన స్థితిలో ఉన్నట్లు గుర్తించారు. మృతదేహాన్ని చెరువు నుంచి వెలికితీసి, అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉండగా.. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టి, మృతుడి ఆచూకీ, మృతికి గల కారణాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.

# భక్తిశ్రద్ధల మధ్య పోచమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు 22 చేవెళ్ల నియోజకవర్గం :** శంకర్‌పల్లి పట్టణంలో అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో శ్రీ పోచమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శుక్రవారం ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ పరిసరాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గండిచేర్ల గోవర్ధన్ రెడ్డి, శంకర్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్, మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బద్దం శశిధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండురంగా రెడ్డి, ఆరోవార్డు కౌన్సిలర్‌ఉష విజయ్ కుమార్, మహేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సత్తిరెడ్డి, కృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పరిసర ప్రాంతానికి ఒక కథ..

## ప్రతి కథకు ఒక మనిషి.. ప్రతి మనిషికి ఒక ప్రయాణం




● **పరిసర ప్రాంతాల ప్రజలు, వ్యాపారాలు, వేడుకలు, జ్ఞాపకాలు, అనుభవాలను ఒకే వేదికపైకి తీసుకురావడమే NYBR లక్ష్యం**

**భవిష్యత్ ప్రజా పాలన:** ప్రతి పరిసర ప్రాంతానికి ఒక ప్రత్యేకమైన కథ ఉంటుంది. అక్కడ నివసించే ప్రజలు, వారు నిర్మించే వ్యాపారాలు, వారు పంచుకునే వేడుకలు, గేటు వద్ద జరిగే సంభాషణలు, పిల్లల నవ్వులు, కుటుంబాల జ్ఞాపకాలు, పొరుగువారి అనుబంధాలు, ప్రతిరోజూ జరిగే చిన్న చిన్న సంఘటనలు – ఇవన్నీ కలిసి ఒక కమ్యూనిటీకి ప్రత్యేకమైన గుర్తింపును ఇస్తాయి. సాధారణంగా కనిపించే ఈ చిన్న చిన్న క్షణాలే కాలం గడిచిన తర్వాత మధురమైన జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి. అలాంటి కథలన్నింటినీ ఒకచోట చేర్చి, వాటికి ఒక వేదిక కల్పించి, భవిష్యత్ తరాల కోసం భద్రపరచాలనే ఆలోచనతో 'NYBR' ప్రారంభమైంది.

**ముద్రణకు ప్రాధాన్యతనిచ్చే కమ్యూనిటీ పత్రిక**

ముద్రణకు ప్రాధాన్యతనిచ్చే త్రైమాసిక కమ్యూనిటీ పత్రికగా ' NYBR' తాను సేవలు అందించే ప్రతి పరిసర ప్రాంతం నుంచే తన మూలాలను ఏర్పరుచుకుంటుంది. ఆ ప్రాంతాల్లో నివసించే కుటుంబాలు, వ్యాపారవేత్తలు, పిల్లలు, స్థానిక వ్యాపారాలు, కమ్యూనిటీ నాయకులు, సృజనాత్మక వ్యక్తులు మరియు వారి అనుభవాలను వ్యక్తిగతంగా, సంబంధితంగా, అర్థవంతంగా పాఠకులకు పరిచయం చేయడం దీని ప్రధాన లక్ష్యంగా ఉంది. ఇది కేవలం పేజీల సమాహారం కాదు. ప్రతి పరిసర ప్రాంతాన్ని ప్రత్యేకంగా నిలబెట్టే ప్రజల గురించిన కథ. ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో ఎన్నో కథలు సోషల్ మీడియా ఫీడ్‌లో కొన్ని సెకన్ల పాటు కనిపించి, ఆ తర్వాత మరో అప్‌డేట్ వెనుక కనుమరుగవుతున్నాయి. నిరంతరం మారుతున్న ఈ సమాచార ప్రవాహంలో 'NYBR' స్క్రోల్ వేగాన్ని కాకుండా కథల మన్నికను విశ్వసిస్తోంది. ఒక మంచి కథ కేవలం ఈరోజు చదివి మర్చిపోయేది కాకూడదనే ఉద్దేశంతో, ఆ కథను సంవత్సరాల తర్వాత కూడా తిరిగి చదవగలిగేలా భద్రపరచడానికి ముద్రణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. పత్రికను చేతిలోకి తీసుకుని చదవవచ్చు. కుటుంబ సభ్యులతో పంచుకోవచ్చు. కాఫీ తాగుతూ ఆస్వాదించవచ్చు. ఇంట్లోని షెల్ఫ్‌పై భద్రపరచుకోవచ్చు. సంవత్సరాల తర్వాత మళ్లీ తిరిగి చూసినప్పుడు, ఆ సమయంలో పరిసర ప్రాంతం ఎలా ఉండేది, అక్కడ ఎవరు నివసించేవారు, ఎలాంటి సంఘటనలు జరిగేవి అనే జ్ఞాపకాలను తిరిగి గుర్తుచేసుకోవచ్చు.

**ముద్రణతో పాటు డిజిటల్ అనుభవం**

అయితే ముద్రణ 'NYBR' ప్రయాణానికి ముగింపు కాదు. అది కేవలం ప్రారంభం మాత్రమే. QR కోడ్‌తో కూడిన డిజిటల్ పొర ద్వారా ప్రతి కథ పుస్తకపు పుటలకే పరిమితం కాకుండా మరింత విస్తరించే అవకాశం ఉంటుంది. ఒక QR కోడ్‌ను స్కాన్ చేస్తే ఒక ఫోటో వీడియోకు దారితీయవచ్చు. ఒక చిన్న వ్యాసం మరింత విస్తృతమైన కథగా మారవచ్చు ఒక కమ్యూనిటీ ఫీచర్ మరిన్ని వివరాలు, ఇంటర్వ్యూలు, ఫోటోలు లేదా ప్రత్యేక డిజిటల్ కంటెంట్‌కు అనుసంధానం కావచ్చు. ముద్రణలో ఒక క్షణంగా బంధించబడిన సంఘటన డిజిటల్ ప్రపంచంలో కూడా తన ప్రయాణాన్ని కొనసాగించవచ్చు.

**ఇదే 'NYBR'ను ప్రత్యేకంగా నిలబెట్టే అంశాల్లో ఒకటి.**

ప్రింట్ కథకు నిలిచి ఉండే చోటును ఇస్తుంది. డిజిటల్ దానికి ముందుకు వెళ్లే మార్గాన్ని ఇస్తుంది. ఈ రెండింటినీ కలిపి, ఒక కమ్యూనిటీ కథను కేవలం చదివే అనుభవంగా కాకుండా, చూడగలిగే, వినగలిగే, తెలుసుకోగలిగే మరియు భవిష్యత్‌లో తిరిగి సందర్శించగలిగే అనుభవంగా మార్చడమే NYBR లక్ష్యం.

**ఆగస్ట్ ఫెస్ట్ ఎడిషన్‌తో ప్రారంభమైన ప్రయాణం**

ఆగస్ట్ ఫెస్ట్ ఎడిషన్‌తో 'NYBR' తన ప్రయాణాన్ని ప్రారంభిస్తోంది. ఈ ప్రత్యేక సంచికలో సంవత్సరాలుగా ఆగస్ట్ ఫెస్ట్ ప్రయాణంలో భాగమైన ప్రజల కథలు, ఆలోచనలు, అనుభవాలు మరియు గుర్తుండిపోయే క్షణాలను ఒకచోట చేర్చే ప్రయత్నం జరిగింది. ఒక కార్యక్రమంగా ప్రారంభమైన ప్రయాణం ఎలా ప్రజలను కలిపింది, కొత్త ఆలోచనలకు ఎలా వేదికగా మారింది, కొత్త సంబంధాలకు ఎలా బాటలు వేసింది, కొత్త అవకాశాలకు ఎలా దారితీసింది అనే అంశాలను ఈ ఎడిషన్ పరిచయం చేస్తుంది. అర్థవంతమైన కథలకు ఆ క్షణానికి అతీతంగా జీవించేందుకు ఒక స్థలాన్ని కల్పించడమే 'NYBR' ఉద్దేశం. ఆగస్ట్ ఫెస్ట్ ఎడిషన్ తొలి అడుగు మాత్రమే. అక్కడి నుంచి ఈ ప్రయాణం వివిధ పరిసర ప్రాంతాలు, కమ్యూనిటీలు, గేటెడ్ కమ్యూనిటీలు మరియు స్థానిక ప్రాంతాల వైపు విస్తరించనుంది.

**ప్రతి ప్రాంతానికి ప్రత్యేకమైన కథ**

ప్రతి ప్రాంతం విభిన్నంగా ఉంటుంది. అందుకే ప్రతి సంచిక కూడా విభిన్నంగా ఉండనుంది. ఒక ప్రాంతంలోని ఏళ్లనాటి నివాసి చెప్పే జ్ఞాపకం కావచ్చు. కొత్తగా వ్యాపారం ప్రారంభించిన యువ పారిశ్రామికవేత్త కథ కావచ్చు. తన ప్రతిభతో ఎదుగుతున్న ఒక చిన్నారి కథ కావచ్చు. సమాజం కోసం పనిచేస్తున్న కమ్యూనిటీ నాయకుడి ప్రయాణం కావచ్చు. ఏళ్లుగా కొనసాగుతున్న స్థానిక వ్యాపారం కథ కావచ్చు. లేదా ప్రతిరోజూ మన పక్కనే కనిపిస్తున్నా, వారి జీవితంలో దాగి ఉన్న అసాధారణ కథ మనకు తెలియని ఒక పొరుగువారి కథ కావచ్చు. ప్రతి కథకు విలువ ఉందని, ప్రతి అనుభవానికి ఒక స్థానం ఉందని NYBR భావిస్తోంది. కమ్యూనిటీ అంటే కేవలం ఇళ్లు, భవనాలు కాదు, ఒక కమ్యూనిటీ అంటే కేవలం ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, రోడ్లు, భవనాలు, గేట్లు మాత్రమే కాదు. అది అక్కడ నివసించే




ప్రజలతో నిర్మించబడుతుంది. వారి సంబంధాలతో బలపడుతుంది. వారి వేడుకలతో జీవం పొందుతుంది. వారి జ్ఞాపకాలతో గుర్తింపును సంపాదిస్తుంది. వారి కథలతో చరిత్రగా మారుతుంది. అందుకే 'NYBR' ఒక పరిసర ప్రాంతాన్ని కేవలం నివాస ప్రాంతంగా కాకుండా, ప్రజలు, సంబంధాలు, అనుభవాలు, వ్యాపారాలు, సంస్కృతి, సంప్రదాయాలు మరియు జ్ఞాపకాలతో కూడిన ఒక జీవంతమైన సమాజంగా చూస్తోంది.

**ప్రతి కథను భద్రపరచాలనే ప్రయత్నం**

కొన్ని కథలు పెద్ద విజయాల గురించి ఉంటాయి. కొన్ని చిన్న విజయాల గురించి ఉంటాయి. కొన్ని కుటుంబాల గురించి ఉంటాయి. కొన్ని వ్యాపారాల గురించి ఉంటాయి. కొన్ని పండుగలు, వేడుకలు మరియు సంప్రదాయాల గురించి ఉంటాయి. మరికొన్ని మన రోజువారీ జీవితంలో జరిగిన చిన్న సంఘటనల గురించి ఉంటాయి. అయితే వాటన్నింటిలో ఒక విషయం సాధారణంగా ఉంటుంది– అవి ఆ కమ్యూనిటీకి చెందిన కథలు. ఈ కథలు రేపటి జ్ఞాపకాలుగా మారకముందే వాటిని నమోదు చేయడం, వాటికి ఒక వేదిక ఇవ్వడం, ప్రజల ముందుకు తీసుకురావడం మరియు భవిష్యత్ తరాల కోసం భద్రపరచడం NYBR ప్రధాన లక్ష్యంగా నిలుస్తోంది. ఒక పరిసర ప్రాంతం కాలంతో పాటు మారుతుంది. కొత్త భవనాలు వస్తాయి. కొత్త కుటుంబాలు చేరతాయి. కొన్ని కుటుంబాలు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతాయి. కొత్త వ్యాపారాలు ప్రారంభమవుతాయి. కొన్ని పాత వ్యాపారాలు కనుమరుగవుతాయి. కానీ ఆ మార్పులో భాగమైన ప్రజల కథలు మాత్రం మన దగ్గర నిలిచిపోవాలి.

**పరిసర ప్రాంతాల కథలను అల్లుతున్న NYBR**

'NYBR' కేవలం ఒక పత్రికగా కాకుండా, పరిసర ప్రాంతాల కథలను నమోదు చేసే ఒక కమ్యూనిటీ వేదికగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఒక కథ మరో కథకు అనుసంధానమవుతుంది. ఒక వ్యక్తి ప్రయాణం మరో వ్యక్తికి స్ఫూర్తిగా మారవచ్చు. ఒక స్థానిక వ్యాపారం కథ కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనుకునే వ్యక్తికి ధైర్యం ఇవ్వవచ్చు. ఒక కుటుంబ జ్ఞాపకం మరో కుటుంబానికి తమ సొంత జ్ఞాపకాలను గుర్తు చేయవచ్చు. ఇలా ఒక ప్రాంతంలోని వేర్వేరు కథలను ఒకే చోటుకు తీసుకురావడం ద్వారా, ఆ ప్రాంతానికి సంబంధించిన ఒక పెద్ద సామూహిక జ్ఞాపకాన్ని నిర్మించడమే NYBR లక్ష్యం.

**రేపటి కోసం ఈరోజు కథలను భద్రపరచడం.**

ఈరోజు మన చుట్టూ జరుగుతున్న చిన్న సంఘటనలు రేపు చరిత్రలో భాగం కావచ్చు. ఈరోజు ఒక చిన్న వ్యాపారంగా ప్రారంభమైన సంస్థ రేపు పెద్ద బ్రాండ్‌గా ఎదగవచ్చు. ఈరోజు ప్రతిభను ప్రదర్శిస్తున్న ఒక చిన్నారి రేపు ప్రముఖ వ్యక్తిగా ఎదగవచ్చు. ఈరోజు కమ్యూనిటీ కోసం పనిచేస్తున్న ఒక వ్యక్తి రేపటి తరాలకు ఆదర్శంగా నిలవవచ్చు. ఈరోజు మనం సాధారణంగా భావించే ఒక వేడుక, రేపు ఒక ప్రాంతం యొక్క ప్రత్యేకమైన సంప్రదాయంగా గుర్తింపు పొందవచ్చు. అందుకే ఈ కథలను ఇప్పుడు నమోదు చేయడం అవసరం. ప్రతి పరిసర ప్రాంతానికి భద్రపరచదగిన కథలు ఉంటాయి. ఆ కథలకు ఒక వేదిక అవసరం. ఆ వేదికగా నిలవడమే NYBR లక్ష్యం. ప్రతి పరిసర ప్రాంతానికి ఒక కథ ఉంటుంది. ప్రతి కథకు ఒక మనిషి ఉంటాడు. ప్రతి మనిషికి ఒక ప్రయాణం ఉంటుంది. ఆ ప్రయాణాలకు ఒక వేదిక - NYBR. NYBR –పరిసరాల కథలను అల్లుతోంది. ఒక ప్రాంతం యొక్క అసలు విలువ దాని భవనాల్లో మాత్రమే ఉండదు. అక్కడ నివసించే ప్రజల్లో ఉంటుంది. వారి కలల్లో ఉంటుంది. వారు నిర్మించే సంబంధాల్లో ఉంటుంది. వారు పంచుకునే ఆనందాల్లో ఉంటుంది. వారు ఎదుర్కొనే సవాళ్లలో ఉంటుంది. వారు సృష్టించే మార్పులో ఉంటుంది. ఆ కథలన్నింటినీ గౌరవంగా నమోదు చేసి, ముద్రణలో భద్రపరచి, డిజిటల్ ప్రపంచంతో అనుసంధానించి, భవిష్యత్ తరాలకు అందించాలనే లక్ష్యంతో NYBR తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.

ఇది కేవలం ఒక పత్రిక కాదు.
ఇది ఒక పరిసర ప్రాంతపు జ్ఞాపకం.
ఇది ఒక కమ్యూనిటీకి అద్దం.
ఇది ప్రజల కథలకు ఒక చిరునామా.
NYBR – పరిసరాల కథలను అల్లుతోంది.

## సైబర్ మోసాలపై పటాన్‌చెరు పోలీసుల ఉక్కుపాదం!




● **ఒక్క క్లిక్‌తో ఖాతా ఖాళీ.. అప్రమత్తతే ఆయుధం ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్ ఎవరికీ చెప్పొద్దు.. మోసానికి గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు**

**పటాన్‌చెరు, ఆగస్టు 22:** సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా కొత్త రూపాల్లో విస్తరిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే ఆన్‌లైన్ మోసాలను అడ్డుకోవచ్చని పటాన్‌చెరు పోలీసులు తెలిపారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పటాన్‌చెరు పోలీసుల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం మైత్రి గ్రౌండ్‌లో వాకర్స్‌కు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పటాన్‌చెరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. రవీందర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసేందుకు అనుసరిస్తున్న వివిధ మార్గాలను వివరించారు. ముఖ్యంగా బ్యాంకింగ్ మోసాలు, నకిలీ ఫోన్ కాల్స్, అనుమానాస్పద సందేశాలు, నకిలీ లింకులు, సోషల్ మీడియా మోసాలు, ఆన్‌లైన్ ఆఫర్ల పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలను అప్రమత్తం చేశారు.

**అనుమానాస్పద లింకులతో జాగ్రత్త**

ప్రస్తుతం మొబైల్ ఫోన్ ద్వారానే బ్యాంకింగ్, షాపింగ్, చెల్లింపులు, ఇతర డిజిటల్ సేవలు అందుబాటులోకి రావడంతో సైబర్ నేరగాళ్లకు మోసాలు చేయడం సులభంగా మారిందని పోలీసులు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయడం, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడం, నకిలీ వెబ్‌సైట్లలో వ్యక్తిగత వివరాలు నమోదు చేయడం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. సందేశాల్లో వచ్చే లింకులను పరిశీలించకుండా తెరవడం వల్ల వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల అనుమానాస్పద లింకులు, ఫైళ్లు, యాప్‌లను తెరవకూడదని స్పష్టం చేశారు.

**ఓటీపీ.. పిన్.. పాస్‌వర్డ్ రహస్యమే**

బ్యాంకు అధికారులు, పోలీసులు లేదా ప్రభుత్వ సంస్థల పేరుతో ఎవరైనా ఫోన్ చేసి బ్యాంకు వివరాలు అడిగితే అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. ఓటీపీ, ఏటీఎం/డెబిట్ కార్డు పిన్, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలు వంటి రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు చెప్పకూడదని సూచించారు. బ్యాంకు ఖాతా నిలిచిపోతుందని, కార్డు బ్లాక్ అవుతుందని, కేవైసీ పూర్తి చేయాలని, బహుమతి వచ్చిందని, ఉద్యోగం ఇప్పిస్తామని, రుణం మంజూరైందని వంటి పేర్లతో వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని తెలిపారు. ముందుగా సంబంధిత సంస్థను అధికారికంగా సంప్రదించి వివరాలు నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలని సూచించారు.

**ఆన్‌లైన్ ఆఫర్లతో మోసాల**

సోషల్ మీడియా, ఆన్‌లైన్ షాపింగ్, ఉద్యోగాలు, రుణాలు, బహుమతులు తదితర అంశాల పేరుతో వచ్చే ఆకర్షణీయమైన ఆఫర్లకు ప్రజలు తొందరపడి స్పందించవద్దని పోలీసులు సూచించారు. తక్కువ ధరకు వస్తువులు, భారీ బహుమతులు, అధిక లాభాలు వస్తాయని చెప్పి నగదు బదిలీ చేయించే ప్రయత్నాలను గుర్తించాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల ఖాతాలకు నగదు పంపకూడదని, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు, గుర్తింపు పత్రాల వివరాలు అవసరం లేకుండా ఎవరికీ ఇవ్వకూడదని సూచించారు.

**వృద్ధులు, యువత మరింత అప్రమత్తం**

మొబైల్ బ్యాంకింగ్, డిజిటల్ చెల్లింపులు ఎక్కువగా వినియోగిస్తున్న వృద్ధులు, యువత సైబర్ నేరాల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు. ఇంట్లోని వృద్ధులకు కూడా సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలని కోరారు. సైబర్ నేరగాళ్లు భయపెట్టి, ఆశ చూపించి లేదా అత్యవసర పరిస్థితిని సృష్టించినట్లు నమ్మించి బాధితుల నుంచి వివరాలు రాబట్టే అవకాశం ఉందని తెలిపారు. ఎవరైనా అనుమానాస్పదంగా సంప్రదిస్తే తొందరపడి స్పందించకుండా కుటుంబ సభ్యులు లేదా సంబంధిత అధికారుల సలహా తీసుకోవాలని సూచించారు.

**మోసానికి గురైతే ఆలస్యం వద్దు**

సైబర్ మోసానికి గురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సీఐ ఎం. రవీందర్ సూచించారు. ముఖ్యంగా నగదు మోసం జరిగిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930కు సమాచారం అందించాలని తెలిపారు. మోసానికి సంబంధించిన ఫోన్ నంబర్లు, సందేశాలు, లింకులు, లావాదేవీ వివరాలు, రసీదులు వంటి ఆధారాలను భద్రపరచుకోవాలని సూచించారు. వీలైనంత త్వరగా ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఉంటుందని వివరించారు.

**ప్రజల భాగస్వామ్యంతోనే అడ్డుకట్ట**

సైబర్ నేరాల నియంత్రణ కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. అనుమానాస్పద కాల్స్, సందేశాలు, ఆన్‌లైన్ కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించడం, సురక్షితమైన డిజిటల్ వినియోగంపై చైతన్యం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పోలీసులు తెలిపారు. మైత్రి గ్రౌండ్‌లో వాకర్స్‌కు అవగాహన కల్పించడం ద్వారా రోజువారీ డిజిటల్ లావాదేవీల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సైబర్ మోసాలకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించడమే ఉత్తమ రక్షణ అని పోలీసులు స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, సైబర్ నేరాల నివారణలో భాగస్వాములు కావాలని పటాన్‌చెరు పోలీసులు కోరారు.

## మణికొండలో ఘనంగా ముగిసిన 'ప్రాజెక్ట్ ఉద్వాసన'

### పాత దేవుళ్ల ఫోటోలు, పవిత్ర వస్తువుల సేకరణ





మణికొండలోని అల్కాపురి టౌన్‌షిప్‌లో శనివారం ఉదయం నిర్వహించిన 'ప్రాజెక్ట్ ఉద్వాసన – దైవిక వ్యర్థాల పునర్వినియోగం' కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. స్థానిక తులజారామ్ దేవాలయంలో ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఈ కార్యక్రమం జరిగింది.

**ప్రధాన విశేషాలు:**

**ఉద్దేశం:** ఇళ్లలోని పాతబడిన, పాడైపోయిన దేవుళ్ల చిత్రాలు, ఫోటో ఫ్రేమ్‌లు, క్యాలెండర్లు మరియు ఇతర పవిత్ర వస్తువులను చెత్తలో పడేయకుండా గౌరవప్రదంగా సేకరించి పునర్వినియోగానికి పంపడం.

**స్పందన:** మున్సిపల్ కమిషనర్‌గారి ఆమోదంతో చేపట్టిన ఈకార్యక్రమానికి మణికొండ, అల్కాపురి టౌన్‌షిప్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలనుండి విశేష స్పందన లభించింది.

**లక్ష్యం:** పవిత్రతను గౌరవిస్తూనే, పర్యావరణాన్ని కాపాడాలనే(భక్తితో వీడ్కోలు–బాధ్యతతో పునర్వినియోగం) సందేశంతో నిర్వహించిన ఈ ప్రయత్నాన్ని స్థానికులు ఎంతగానో అభినందించారు.

## మత్తుకు దూరంగా ఉండాలి.. యువత భవిష్యత్తును కాపాడాలి







**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు 22 చేవెళ్ల నియోజకవర్గం :** మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా యువతలో చైతన్యం తీసుకురావడంతో పాటు మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణం కోసం అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఐసా) రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువతతో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ నినాదాలు చేసిన విద్యార్థులు, యువత ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసా రంగారెడ్డి జిల్లా కన్వీనర్ చరణ్ గౌడ్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటుపడుతున్న యువత చదువులకు దూరమై జీవితాలను నాశనం చేసుకునే ప్రమాదం ఉందని అన్నారు. డ్రగ్స్ సరఫరా, అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తులు, ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల విక్రయాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు, కళాశాలల్లో తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను వివరించాలని కోరారు. నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలో నాగార్జున పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూపారెడ్డి హత్య ఘటనపై కూడా ఐసా ఆందోళన వ్యక్తం చేసింది. ఘటనపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని చరణ్ గౌడ్ డిమాండ్ చేశారు. యువతను మాదకద్రవ్యాల బారినుంచి రక్షించేందుకు ప్రభుత్వం, పోలీసులు, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఐసా జిల్లా సహ కన్వీనర్లు రేశ్వంత్,మణికాంత్,జిల్లా నాయకులు వికాస్, వినోద్, అలీ, కార్తీక్, సాయి చరణ్‌తో పాటు విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# మహిళల సాధికారతతోనే సమాజ ప్రగతి

- “సమాజంలో మహిళల పాత్ర”పై అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ సదస్సు
- మహిళలకు గౌరవం, సమానత్వం కల్పించడమే సమాజ అభివృద్ధికి బాట
- మత సామరస్యం, పరస్పర అవగాహన, సోదరభావాన్ని పెంపొందించడమే లక్ష్యం



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన:** సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, కుటుంబం నుంచి సమాజ నిర్మాణం వరకు మహిళలు అందిస్తున్న సేవలు, నాయకత్వం, మానవీయ విలువలు ఎంతో ప్రాధాన్యమైనవని వక్తలు పేర్కొన్నారు. మహిళలకు గౌరవం, సమానత్వం, హక్కులు కల్పిస్తూ వారిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లినప్పుడే సమాజం సంపూర్ణ అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీకి చెందిన లజ్న ఇమాయిల్లా మహిళల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్ర క్రిస్టియన్ థియోలాజికల్ కాలేజీలో “సమాజంలో మహిళల పాత్ర” అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. సికింద్రాబాద్ అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ మహిళా అధ్యక్షురాలు జుబేదా కలీం, ఉపాధ్యక్షురాలు అఫ్రోజ్ బాను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముస్లిం, క్రైస్తవ వర్గాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో సకీన అల్లాద్దీన్తో పాటు సుమారు 60 మంది ముస్లిం, క్రైస్తవ సోదరీమణులు పాల్గొని మహిళల సామాజిక స్థానం, కుటుంబ బాధ్యతలు, విద్య, సాధికారత, మానవ సేవ, మత సామరస్యం తదితర అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

**మహిళల గౌరవమే సమాజ గౌరవం**

మహిళల పట్ల గౌరవం,వారి హక్కుల పరిరక్షణ, విద్యా అవకాశాలు, సామాజిక భాగస్వామ్యం వంటి అంశాలపై సదస్సులో విస్తృతంగా చర్చ జరిగింది. మహిళలను కేవలం కుటుంబ బాధ్యతలకే పరిమితం చేయకుండా వారి ప్రతిభ, సామర్థ్యాలను గుర్తించి సమాజ నిర్మాణంలో భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. మహిళల అభివృద్ధి అనేది ఒక్క కుటుంబానికి మాత్రమే కాకుండా మొత్తం సమాజ పురోగతికి దోహదపడుతుందని వివరించారు.

**బైబిల్ బోధనల్లో మహిళల ప్రాధాన్యత**

క్రైస్తవ దృక్కోణంలో పి. ఉషారాణి “బైబిల్ బోధనల వెలుగులో మహిళల ప్రాముఖ్యత” అనే అంశంపై ప్రసంగించారు. బైబిల్ బోధనల్లో మహిళలకు ఉన్న గౌరవం, కుటుంబం మరియు సమాజంలో వారు నిర్వహించే బాధ్యతలను వివరించారు. మహిళలు ప్రేమ, సేవ, త్యాగం, మానవీయ విలువలతో కుటుంబాలను తీర్చిదిద్దడమే కాకుండా సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడుతున్నారని తెలిపారు. మహిళలకు విద్య, గౌరవం, అవకాశాలు కల్పించడం ద్వారా భవిష్యత్ తరాలను మరింత బలంగా తీర్చిదిద్దవచ్చని ఆమె పేర్కొన్నారు. కుటుంబంలో తల్లి పాత్ర పిల్లల వ్యక్తిత్వ నిర్మాణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని వివరించారు.

**ఇస్లాంలో మహిళలకు గౌరవప్రదమైన స్థానం**

ముస్లిం దృక్కోణంలో సమీరా రిజ్వాన్ “ఇస్లాంలో మహిళలు” అనే అంశంపై ప్రసంగించారు. పవిత్ర ఖుర్‌ఆన్, హదీసుల వెలుగులో ఇస్లాంలో మహిళలకు కల్పించిన స్థానం, హక్కులు, బాధ్యతలను వివరించారు. మహిళలకు ఆధ్యాత్మికంగా, సామాజికంగా గౌరవప్రదమైన స్థానం ఉందని, మహిళల పట్ల గౌరవం, న్యాయం, కరుణ వంటి విలువలకు ఇస్లామిక్ బోధనల్లో ప్రాధాన్యత ఉందని తెలిపారు. మహిళలు కుటుంబ వ్యవస్థకు బలమైన పునాదిగా నిలవడంతో పాటు సమాజానికి సేవ చేయడంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె వివరించారు. మహిళలకు విద్య, ఆత్మగౌరవం, భద్రత, న్యాయం వంటి అంశాలు సమాజ ప్రగతికి అత్యవసరమని పేర్కొన్నారు.

**మతాల మధ్య అవగాహనకు వేదిక**

ఈ సదస్సు కేవలం మహిళల పాత్రపై చర్చకు మాత్రమే పరిమితం కాకుండా రెండు మత సంప్రదాయాలకు చెందిన మహిళల మధ్య పరస్పర అవగాహన, స్నేహభావం, గౌరవాన్ని పెంపొందించే వేదికగా నిలిచింది. క్రైస్తవ, ఇస్లామిక్ దృక్కోణాల్లో మహిళలకు ఇచ్చిన ప్రాధాన్యతను పరస్పరం తెలుసుకునే అవకాశం లభించింది. వివిధ మతాల మధ్య సంభాషణ కొనసాగితే అపోహలు తొలగి పరస్పర గౌరవం, సామరస్యం మరింత బలపడుతుందని వక్తలు పేర్కొన్నారు. “మతాలు వేరైనా.. మానవత్వం ఒక్కటే. మహిళల గౌరవం, సమాజ శాంతి అందరి బాధ్యత” అనే సందేశం సదస్సులో ప్రధానంగా వినిపించింది.

**శాంతి, సోదరభావం కోసం నిరంతర కృషి**

కార్యక్రమం ముగింపు సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ శాంతి, సోదరభావం, మత సామరస్యం, మానవ సేవ వంటి విలువలను ప్రజల్లో పెంపొందించేందుకు అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఈ సదస్సు విజయవంతం కావడానికి సహకరించిన వక్తలు పి. ఉషారాణి, సమీరా రిజ్వాన్, కార్యక్రమానికి నాయకత్వం వహించిన జుబేదా కలీం, అఫ్రోజ్ బాను, ముఖ్య అతిథిగా పాల్గొన్న సకీన అల్లాద్దీన్, అలాగే హాజరైన ముస్లిం, క్రైస్తవ మహిళలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ 1889లో హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఆధ్వర్యంలో స్థాపించబడిందని నిర్వాహకులు తెలిపారు. శాంతి, మానవత్వం, ప్రేమ, పరస్పర గౌరవం, సేవా భావాలను తమ ప్రధాన విలువలుగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. “అందరినీ ప్రేమించు, ఎవరినీ ద్వేషించకు” అనే సందేశంతో కమ్యూనిటీ ముందుకు సాగుతోందని తెలిపారు. కమ్యూనిటీకి అనుబంధ సంస్థ అయిన హ్యూమానిటీ ఫస్ట్ ద్వారా ప్రపంచంలోని అవసరమైన ప్రాంతాల్లో ఆహారం, తాగునీరు, పునరావాసం, విపత్తు సహాయక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. వ్యవస్థాపకుడు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ అనంతరం ఐదవ ఖలీఫా, వారసుడిగా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్త అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీకి నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత ఖలీఫా మార్గదర్శకత్వంలో కమ్యూనిటీ ప్రపంచంలోని 210కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తూ శాంతి, సమానత్వం, న్యాయం, కరుణ, విధేయత, సోదరభావం వంటి విలువలను ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. మహిళల గౌరవం.. మత సామరస్యం.. మానవత్వం.. శాంతి అనే నాలుగు ప్రధాన విలువల చుట్టూ సాగిన ఈ సదస్సు పరస్పర అవగాహనకు చక్కటి వేదికగా నిలిచింది. సదస్సు చివర్లో పాల్గొన్న మహిళలు పరస్పరం అభినందనలు తెలుపుకుంటూ, భవిష్యత్‌లోనూ ఇటువంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. మహిళల సాధికారతతో పాటు మతాల మధ్య స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేయడమే సమాజంలో శాంతి, సోదరభావానికి బలమైన పునాది అవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# టీచర్లకు రక్షణ చట్టం తేవాలి




- రూపా రెడ్డి హత్య కేసు విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి
- ట్రస్మా రాష్ట్ర కమిటీ డిమాండ్

**భవిష్యత్తు ప్రజాపాలన / హిమాయత్ నగర్ :** ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్య కేసులో సమగ్ర దర్యాప్తు పూర్తి చేసి, ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా సత్వర న్యాయం చేయాలని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (ట్రస్మా) డిమాండ్ చేసింది. ఉపాధ్యాయులు, పాఠశాలల భద్రత కోసం ప్రత్యేకంగా “ఉపాధ్యాయులు, పాఠశాలల రక్షణ చట్టం” తీసుకురావాలని కోరింది. పాఠశాలల్లో ఉపాధ్యాయులపై బెదిరింపులు, వేధింపులు, హింస, అనధికార ప్రవేశాలను అరికట్టేందుకు పోలీస్, విద్యాశాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో ప్రత్యేక భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ రావు, కోశాధికారి పి. రాఘవేంద్ర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రూపా రెడ్డి కుటుంబానికి న్యాయం జరకపోతే సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం రోజున నల్ల బ్యాడ్జిలతో నిరసనతో ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటామని పేర్కొన్నారు. విద్యార్థులకు కౌన్సెలింగ్, భావోద్వేగ సహాయం, కోప నియంత్రణ, జీవన నైపుణ్యాలు, ప్రవర్తనా సహాయక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తీవ్రమైన క్రమశిక్షణారాహిత్యం లేదా హింసాత్మక ప్రవర్తనతో పాఠశాల భద్రతకు ముప్పు కలిగించే విద్యార్థుల విషయంలో తగిన విధివిధానాలతో చర్యలు తీసుకునే అవకాశం యాజమాన్యాలకు కల్పించాలని డిమాండ్ చేశారు. “ఉపాధ్యాయులను రక్షిద్దాం-విద్యను రక్షిద్దాం” అని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె వినయ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్తాఫ్ హుస్సేన్, కో ఆర్డినేటర్ ఉమా మహేశ్వర్ రావు, హైదరాబాద్ జిల్లా సయ్యద్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి ఎం. రఘు, కోశాధికారి సుధాకర్, సలహాదారులు డాక్టర్ సాహిద్ అలీ, డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 27న ఇందిరా పార్క్‌లో నిర్వహించనున్న
## టి జి ఇ జె ఎ సి ధర్నాను విజయవంతం చేయాలి






**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 22 :** తెలంగాణ గెజిటెడ్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ టి జి ఇ జె ఎ సి ఆధ్వర్యంలో ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 27న ఇందిరా పార్క్, హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి హైదరాబాద్ సిటీ బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమ భవన్‌లిపే అండ్ అకౌంట్స్ ఆఫీస్ (పిఏఓ.ఎస్.జి.ఎల్.ఐ. రాష్ట్ర ఆడిట్ కోశాధికారి, మైనారిటీ శాఖ లిలో ఉద్యోగులను కలిసి ధర్నా కార్యక్రమం ఉద్దేశ్యం, ఉద్యోగుల సమస్యలు టి జి ఇ జె ఎ సి ప్రధాన డిమాండ్లను వివరించారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు ధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

**టి జి ఇ జె ఎ సి ప్రధాన డిమాండ్లు:**

- రెండవ పిఆర్సి ని వెంటనే అమలు చేయాలి.
- పెండింగ్‌లో ఉన్న 6 విడతల డి ఎ & డిఆర్ లను విడుదల చేయాలి.
- సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలి.
- పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి.
- కొత్త విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి.
- ఉద్యోగులకు సెక్రటేరియట్‌లో 12.5 శాతం కోటాను అమలు చేయాలి.

ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ పోరాటంలో హైదరాబాద్ నగరంలోని అన్ని శాఖల ఉద్యోగులు, టి జి ఇ జె ఎ సి సభ్యులు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని 27న ఇందిరా పార్క్‌లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని టి జి ఇ జె ఎ సి హైదరాబాద్ సిటీ బ్రాంచ్ నాయకత్వం కోరింది.

కట్కూరి శ్రీకాంత్ చైర్మన్
గండూరి వెంకట్ కన్వీనర్
పీ. లక్ష్మణ్ రావు
ఎం. నాగిరెడ్డి సి.హెచ్. వెంకటేశ్వరావు
మహ్మద్. అతీఖ్ పాషా పి.సురేందర్ రెడ్డి
బి.సంతోష్ కె.బాల నర్సింగ్ రావుఆదిత్యమహేష్సత్యనారాయణ ప్రసాద్
నవీన్‌కుమార్ మధు.
టి జి ఇ జె ఎ సి హైదరాబాద్ సిటీ బాడీ

# ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వ
## భూముల వినియోగంపై వాస్తవాలు వెలుగులోకి తేవాలి

- అడ్వకేట్ కమిషనర్‌కు మాజీ కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు జే. రామకృష్ణ మెమొరాండం







**కంటోన్మెంట్, ఆగస్టు 22 (భవిష్యత్ ప్రజాపాలన న్యూస్):** ప్రభుత్వ భూముల వినియోగంలో పారదర్శకత పాటించాలని, అధికారిక రికార్డులు, భౌతిక పరిశీలన ఆధారంగా వాస్తవాలను నిర్ధారించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జే. రామకృష్ణ కోరారు. ముఖ్యంగా ప్రజలు ఎన్నో ఏళ్లుగా వినియోగిస్తున్న రహదారులు, కమ్యూనిటీ అవసరాల కోసం ఉద్దేశించిన స్థలాల విషయంలో స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
తెలంగాణ హైకోర్టులో విచారణలో ఉన్న డబ్ల్యూ.పీ. 24635 ఆఫ్ 2026కు సంబంధించిన అంశంపై శనివారం వార్డు-2, రసూల్‌పురలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నగర్‌ను అడ్వకేట్ కమిషనర్ సందర్శించారు. స్థానికుల పిలుపు మేరకు అక్కడికి చేరుకున్న జే. రామకృష్ణ.. అడ్వకేట్ కమిషనర్‌కు పలు అంశాలను వివరించడంతోపాటు మెమొరాండం సమర్పించారు.

**ప్రజలకు అనుసంధాన రహదారి**

ప్రస్తుతం సీజ్ చేసిన వాహనాలను పార్కింగ్ చేస్తున్న రహదారిని స్థానిక ప్రజలు చాలా కాలంగా కనెక్టింగ్, అప్రోచ్ రోడ్డుగా ఉపయోగిస్తున్నారని రామకృష్ణ తెలిపారు. ఈ మార్గం ద్వారా కమ్యూనిటీ హాల్‌తోపాటు ఇతర కమ్యూనిటీ సదుపాయాలకు ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారని వివరించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించే విధంగా రహదారిని ఇతర అవసరాలకు వినియోగించే ముందు పూర్తి స్థాయిలో రికార్డులను పరిశీలించాలని కోరారు.

**1978లో భూమి సేకరణ**

సర్దార్ వల్లభాయ్ పటేల్ నగర్‌ను సుమారు 1978 ప్రాంతంలో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం/హెచ్ఎండీఏ భూమిని సేకరించి, ఆర్థికంగా బలహీన వర్గాలు, అర్హులైన లబ్ధిదారులకు నివాస సౌకర్యం కల్పించే ఉద్దేశంతో ఏర్పాటు చేసినట్లు రామకృష్ణ పేర్కొన్నారు. ప్రస్తుతం వాహనాల పార్కింగ్‌కు వినియోగిస్తున్న భూమి లేదా రహదారికి సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులు, అలాట్‌మెంట్ ఆర్డర్లు, శాంక్షన్డ్ ప్లాన్, డీమార్కేషన్ రికార్డులు, సంబంధిత అధికారుల అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని అధికారిక రికార్డుల ద్వారా నిర్ధారించాలని కోరారు.

**19 మందికి పట్టాలిచ్చినట్లు సమాచారం**

2003-2005 ప్రాంతంలో సుమారు 19 మంది లబ్ధిదారులకు హౌసింగ్ పట్టాలు ఇచ్చినట్లు తనకు సమాచారం ఉందని రామకృష్ణ తెలిపారు. అయితే కమ్యూనిటీ హాల్, ఓపెన్ మరియు కమ్యూనిటీ స్పేస్ అవసరాల దృష్ట్యా ఆ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణ ప్రతిపాదన అమలు కాలేదని చెప్పారు. ఈ అంశాన్ని రెవెన్యూ, హెచ్ఎండీఏ రికార్డుల ఆధారంగా ధృవీకరించాలని సూచించారు.

**పోలీసులకు కేటాయించిన భూమి హద్దులు స్పష్టం చేయాలి**

పోలీస్ శాఖకు కేటాయించిన భూమి ప్రత్యేకంగా గుర్తించదగినదిగా ఉండి, పోలీస్ మౌలిక సదుపాయాల కోసం కేటాయించబడినట్లు తనకు తెలిసిన మేరకు రామకృష్ణ తెలిపారు. పోలీసులకు కేటాయించిన భూమి హద్దులు, విస్తీర్ణం, ప్రస్తుత వినియోగం ఏమిటో అధికారిక రికార్డుల ద్వారా నిర్ధారించాలని కోరారు. అదే సమయంలో ప్రజలు వినియోగిస్తున్న రహదారి, కమ్యూనిటీ స్థలానికి సంబంధించిన హద్దులను కూడా స్పష్టంగా గుర్తించాలని అన్నారు.

**రికార్డులు పరిశీలించిన తర్వాతే నిర్ణయం**

ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఉపయోగిస్తున్న రహదారి, కమ్యూనిటీ అవసరాలకు సంబంధించిన స్థలాన్ని ఇతర అవసరాలకు వినియోగించే ముందు అలాట్‌మెంట్, రెవెన్యూ, హెచ్ఎండీఏ, సర్వే, డీమార్కేషన్ తదితర రికార్డులను సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాల్సిన అవసరం ఉందని జే. రామకృష్ణ స్పష్టం చేశారు. “ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదు. ప్రభుత్వ భూముల వినియోగం పారదర్శకంగా ఉండాలి” అని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పాల్గొని తమ సమస్యలను అడ్వకేట్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

# రాజీవ్‌నగర్‌లో చాట్ స్పాట్ అండ్ స్నాక్స్ షాప్ ప్రారంభం




**జూబ్లీహిల్స్:** నియోజకవర్గంలోని రాజీవ్‌నగర్ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన చాట్ స్పాట్ అండ్ స్నాక్స్ షాప్‌ను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్ శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమాని సందీప్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు శాలువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే షాప్‌ను సందర్శించి అక్కడ అందుబాటులో ఉన్న స్నాక్స్, ఇతర ఆహార పదార్థాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా ప్రారంభించిన వ్యాపారానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. నాణ్యమైన ఆహార పదార్థాలు, మెరుగైన సేవలు అందిస్తూ వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని కోరారు. షాప్ యజమాని సందీప్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# మాకం చంద్రమౌళి కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నేనావత్ రాంబాబు నాయక్

**మెరుగైన వైద్యం కోసం నిమ్స్ డైరెక్టర్‌తో ఫోన్‌లో సంప్రదింపులు**

**అండగా ఉంటామని కుటుంబానికి భరోసా**



**దేవరకొండ 22ఆగస్టు :** దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాకం చంద్రమౌళి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు (క్యాబినెట్ హోదా) నేనావత్ రాంబాబు నాయక్ శనివారం ఆత్మీయంగా పరామర్శించారు. ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై, హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్న చంద్రమౌళి కుమార్తె ఆరోగ్య పరిస్థితిని ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. బాధితురాలికి తదుపరి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను, నిమ్స్ (చీ×మీా) ఆసుపత్రి డైరెక్టర్‌తో రాంబాబు నాయక్ అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడారు. అవసరమైన అన్ని రకాల వైద్య సహాయ సహకారాలు ప్రభుత్వ పరంగా అందేలా చూస్తామని, కుటుంబం ఎలాంటి అధైర్యానికి లోనుకావద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది గాజుల ఆంజనేయులు, బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు నేనావత్ బాలు నాయక్, సీనియర్ ఉద్యమ నాయకులు మహమ్మద్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.కష్టకాలంలో తమ నివాసానికి వచ్చి ధైర్యం చెప్పి, వైద్య సహాయం విషయంలో కొండంత అండగా నిలిచిన కమిషన్ సభ్యులు నేనావత్ రాంబాబు నాయక్ సహా ఇతర నాయకులకు మాకం చంద్రమౌళి, వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కేజీబీవీ హాస్టల్ నేరేడుగోము ప్రిన్సిపాల్ బాధ్యతారాహిత్యంపై అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకపోవడం దారుణం జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొర్ర చందు నాయక్



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్ద్య :** నేరేడుగోము కేజీబీవీ (KGBV) హాస్టల్‌లో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను తలకిందులుగా ఎగురవేయడం తీవ్ర విచారకరం అనంతరం జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోర్ర చందు నాయక్ మాట్లాడుతూ.. జాతి అవమానం: మువ్వన్నెల జాతీయ పతాకం మన దేశ గౌరవానికి, సార్వభౌమాధికారానికి ప్రతీక. అలాంటి జాతీయ జెండాను బాధ్యతాయుతమైన ప్రిన్సిపాల్ తలకిందులుగా ఎగురవేసి, పతాక నియమావళిని ఉల్లంఘించడం క్షమించరాని నేరం ఈ తీవ్ర నిర్లక్ష్యంపై జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొర్ర చందు నాయక్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు డివిజనల్ రెవెన్యూ అధికారి గారిని కలసి అధికారికంగా వినతిపత్రం అందజేయడం జరిగింది జాతీయ జెండాను అవమానించిన ప్రిన్సిపాల్‌పై తక్షణమే విచారణ జరిపి, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే వెంటనే ఆమెను ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని జనసేన పార్టీ తరఫున గట్టిగా డిమాండ్ చేస్తున్నాం ఈ ఘటనపై అధికారులు నిర్లక్ష్యం వహించి, ప్రిన్సిపాల్‌పై ఎలాంటి చర్యలు ఇప్పటివరకు తీసుకోవడం దారుణమని జనసేన పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు మరియు ధర్నాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శ్రీనివాస్ మరియు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు డుమ్మా కొట్టొద్దు..
# తప్పనిసరిగా హాజరు కావాలి




- **గత ప్రజావాణిలో 12 మంది గైర్హాజరు**
- **8 దరఖాస్తులు.. 30 మందికి 18 మంది మాత్రమే హాజరు**
- **ఈసారి అధికారులు తప్పనిసరిగా రావాలి**

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి, ఆగస్టు 22 చేవెళ్ల నియోజకవర్గం :** శంకర్‌పల్లి మండలంలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. గత ఆగస్టు 17న నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 30 మంది అధికారులు అందుబాటులో ఉండాల్సి ఉండగా కేవలం 18 మంది మాత్రమే హాజరయ్యారు. మరో 12 మంది అధికారులు గైర్హాజరయ్యారు. అదే ప్రజావాణికి మొత్తం 8 దరఖాస్తులు అందగా, తహసీల్దార్ కార్యాలయానికి సంబంధించినవి నాలుగు, నీటిపారుదల శాఖకు సంబంధించినవి మూడు, కలెక్టర్‌కు సంబంధించినది ఒకటి ఉన్నాయి. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున అధికారులు గైర్హాజరు కావడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఈసారి ప్రతి శాఖకు చెందిన అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో ఆదేశించారు. సోమవారం జరిగే ప్రజావాణికి అధికారులు సమయానికి చేరుకుని ప్రజల నుంచి వినతులు స్వీకరించాలని, సంబంధిత సమస్యలను పరిశీలించి




త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయంతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని, ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ కోరారు.

## నేదునూరి పిలుపు




నింగిని గెలిచిన భారతం

(యువత సరికొత్త
ఆవిష్కరణలు చేయాలి )

(ఆగస్టు 23 జాతీయ అంతరిక్ష
దినోత్సవం సందర్భంగా)

శాస్త్ర సాంకేతిక రంగంలో
అగ్రస్థాయికి చేరి మన సత్తాను
ప్రపంచానికి చాటిన రోజు

చిన్న దేశమని చిన్న చూపు
చూసిన జగతికి మన విజ్ఞాన
ప్రతిభను చూపిన రోజు
సైకిల్ తో మొదలైన మన
ప్రయాణం చందమామనే
గెలిచాం

అపజయాల పీడకలలను దాటి
విజయ తీరాలకు చేరాము
చందమామపై ఎగిరింది
త్రివర్ణ పతాకం

ఆగస్టు ఇరవై మూడవ
తేదీన అంతరిక్ష చరిత్రలో
నూతన అధ్యాయాన్ని
రచించాం

చంద్రుని దక్షిణ ధ్రువపు అంచున
అడుగుపెట్టిన మొదటి దేశం
ప్రపంచ దేశాల ముందు నిలిపింది
మన ఇస్రో శాస్త్రవేత్తల మేధస్సు

శివశక్తి అనిపేరుపెట్టి మన సత్తా
చాటాం ప్రజ్ఞాన్ రోవర్ తో సాగింది
చంద్రునిపై విజ్ఞాన విహారం

శాస్త్రవేత్తల త్యాగానికి
పట్టుదలకు ప్రతి రూపం
ఆకాశమే హద్దు కాదు
అంతకంటేపైకి ఎగురాలి
శాస్త్ర వేత్తల పట్టుదలను
యువతా శ్వాసగా
మార్చుకోవాలి

ఓ యువత నీ మేధస్సుకు
పదును పెట్టి సరికొత్త
ఆవిష్కరణలు చేయాలి
భారత దేశ కీర్తి జెండా
లోకమంతా ఎగురాలి

ఓ యువతా పరిమితులు
ఆలోచనలకే కానీ
నీ సంకల్పానికి కాదు

పట్టుదల ఉంటే
ఆకాశమే హద్దు
అంతరిక్షాన్ని కూడా
జయించవచ్చు

ఓటములకు కుంగిపోకుండా
చంద్రుడి పై జయకేతనం
ఎగరేసిన ఇస్రో శాస్త్రవేత్తల
స్ఫూర్తితో నవభారత
యువత సరికొత్త
రికార్డులు సృష్టించాలి.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు తెలంగాణ
ఎడ్యుకేషన్ ఫోరం
రచయిత కాలమిస్ట్
కరీంనగర్
9440245771



# మహిళా సంఘాల బలోపేతానికి
# ఐకేపీ ద్వారా రుణాలు



**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు 22 చేవెళ్ల నియోజకవర్గం :** శంకర్‌పల్లి మండల ఐకేపీ భవనంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ 18వ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ అజెండా, నివేదికను సభ్యులకు వివరించి వారి ఆమోదం పొందారు. సంఘ సభ్యులు ఉత్తమ పనితీరు కనబరిచినందుకు వారిని సన్మానించి అవార్డులు అందజేశారు. అలాగే ఐకేపీ ద్వారా నూతనంగా ఏర్పాటైన సంఘాలకు రుణాలను మంజూరు చేశారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు, కార్యదర్శి, మండల ఏపీ రవీందర్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## రసూల్‌పురలో ఉచిత హెల్త్ క్యాంప్ ప్రారంభం



- **పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు ఎంతో ఉపయోగకరం**

**ఎమ్మెల్యే శ్రీగణేష్**

**కంటోన్మెంట్, ఆగస్టు 22 (భవిష్యత్ ప్రజా పాలన న్యూస్ ):** కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు నంబర్ 2 పరిధిలోని రసూల్‌పుర మార్గదర్శిని కాలనీలో ఉచిత హెల్త్ క్యాంప్‌ను శనివారం నిర్వహించారు. మార్గదర్శిని కాలనీ జైన్ మందిర్ కమ్యూనిటీ హాల్‌లో జన హిత ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. మార్గదర్శిని కాలనీ అసోసియేషన్ సహకారంతో నిర్వహించిన ఈ హెల్త్ క్యాంప్‌లో స్థానిక ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా బీపీ, షుగర్, కంటి పరీక్షలతో పాటు ఇతర ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేపట్టారు. వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులను కూడా ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే అత్యంత ముఖ్యమని అన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలకు ఆరోగ్య సేవలను అందించేందుకు జన హిత ట్రస్ట్, మార్గదర్శిని కాలనీ అసోసియేషన్ చేపట్టిన సేవా కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లోనూ ఇలాంటి ఉచిత హెల్త్ క్యాంపులను నిర్వహించేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువయ్యేలా సేవా సంస్థలు, స్థానిక సంఘాలతో కలిసి పనిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జన హిత ట్రస్ట్ సభ్యులు, మార్గదర్శిని కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, వైద్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై స్పందించి పరిష్కారానికి
## చర్యలు చేపట్టిన మాజీ కార్పొరేటర్ డా. సామల హేమ



**సికింద్రాబాద్, ఆగస్ట్ 22 (భవిష్యత్ ప్రజాపాలన న్యూస్):** బసవతారక్ నగర్ ప్రాంతంలో పర్యటించిన మాజీ కార్పొరేటర్ డా. సామల హేమ స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడారు. సురేష్ థియేటర్ వెనుక గల్లీలో రహదారి పరిస్థితిని ఆమె పరిశీలించారు. రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహాల ఆగమనం, ఊరేగింపులకు రహదారి సరిగా లేక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆమెకు వివరించారు. దీంతో వెంటనే స్పందించిన డా. సామల హేమ సంబంధిత అధికారులతో



మాట్లాడి రహదారి పరిస్థితిని వివరించారు. పండుగ సమయానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మతు పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఉప్పర్ బస్తీలో తక్కువ ప్రెజర్‌తో నీరు వస్తుండటంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె పరిశీలించారు. జలమండలి అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి, స్థానికులతో మాట్లాడి సమస్యకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. నీటి సరఫరాలో సమస్య ఎక్కడ ఉందో గుర్తించి, సాంకేతిక లోపాలను వెంటనే సరిచేసి ప్రజలకు సక్రమంగా, తగినంత ప్రెజర్‌తో నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్న సమయంలో అధికారులు స్పందించి పరిష్కారం చూపాల్సిన బాధ్యత ఉందని డా. సామల హేమ అన్నారు. తాగునీటి సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించి ప్రజలకు నిరంతరాయంగా నీటి సరఫరా అందించాలని కోరారు. ప్రజల సమస్యలను కేవలం ఫిర్యాదులకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే వరకు నిరంతరం పర్యవేక్షిస్తానని డా. సామల హేమ తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ కుషాల్, బీఆర్ఎస్ నాయకులు విజయలక్ష్మి, భాగ్య, హరి తదితరులు పాల్గొన్నారు.

## కురుమల్లో ఆగ్రహం.. యాదవులను కలపొద్దంటూ వినతి




**సికింద్రాబాద్, ఆగస్టు 22 (భవిష్యత్ ప్రజాపాలన న్యూస్):** కురుమ, యాదవ కులాలను వేర్వేరుగా గుర్తించిన నేపథ్యంలో.. యాదవులను కురుమ కులంలో కలపాలన్న ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం, కురుమ జేఏసీ నాయకులు శనివారం బీసీ సంక్షేమ శాఖను ఆశ్రయించారు. బీసీ సంక్షేమ శాఖ చైర్మన్ జి. నిరంజన్, ఆర్. జయప్రకాష్, టి. సుదర్శన్‌లను కలిసివినతిపత్రం సమర్పించారు.

**కుల గుర్తింపును కాపాడాలి**

ప్రభుత్వ బీసీ జాబితాలో కురుమలు (గొర్రెల కాపరులు) బీసీ-బీ విభాగంలో 11వ సీరియల్ నంబర్‌లో, యాదవులు (పశుపాలకులు) బీసీ-డీ విభాగంలో 33వ సీరియల్ నంబర్‌లో ప్రత్యేకంగా గుర్తింపు పొందారని కురుమ సంఘం నాయకులు తెలిపారు. రెండు కులాలకు ప్రత్యేక సామాజిక గుర్తింపు, చరిత్ర, సంప్రదాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.. యాదవులను కురుమ కులంలో కలపాలని కోరుతూ బీసీ సంక్షేమ శాఖకు లేఖ ఇవ్వడాన్ని నాయకులు ప్రస్తావించారు. ఈ ప్రతిపాదన వల్ల కురుమల ప్రత్యేక కుల గుర్తింపు దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. యాదవులను కురుమ కులంలో విలీనం చేసే ఎలాంటి చర్యలు చేపట్టవద్దని అధికారులను కోరారు.

**చరిత్ర, ప్రత్యేకతను కాపాడుతాం**

కురుమ కులానికి ఉన్న ప్రత్యేక చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక గుర్తింపును పరిరక్షించేందుకు సంఘం నిరంతరం పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వ రికార్డుల్లో ఇప్పటికే వేర్వేరు బీసీ వర్గాలుగా ఉన్న రెండు కులాలను కలపడం సమంజసం కాదని పేర్కొన్నారు. తమ అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నాడి రమేష్ కురుమ, ఇంటెలెక్చువల్స్ ఫోరం నాయకుడు హెచ్. గురునాథ కురుమ, సనత్‌నగర్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మంత్రి సునీల్ కురుమ, బీసీ నాయకుడు గనం నరసింహ కురుమ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేవుని లక్ష్మణ్ కురుమ, సికింద్రాబాద్ కాంగ్రెస్ నాయకుడు దినేష్ కురుమ, నటరాజ్ కురుమ, ఎర్ర సునీల్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

# ఒకసారి తగ్గిన తరువాత చికున్‌గున్యా మళ్లీ వస్తుందా.. నొప్పులకు కారణాలేంటి..?

। కీళ్ల నొప్పులు, వాపు, బిగుతు వంటి లక్షణాలు చికున్‌గున్యా నుంచి కోలుకున్న తర్వాత కూడా కొన్ని వారాలు, నెలలు కొనసాగడం కొంతమందిలో కనిపిస్తుంది. జ్వరం, దద్దుర్లు తగ్గిపోయిన తర్వాత కూడా నొప్పి తిరిగి రావడంతో చాలామందికి మళ్లీ చికున్‌గున్యా సోకిందా అనే అనుమానం కలుగుతుంది. అయితే, సాధారణంగా ఇది కొత్తగా వైరస్ సోకడం కాకుండా, గతంలో వచ్చిన ఇన్ఫెక్షన్ తర్వాత కీళ్లలో కొనసాగుతున్న వాపు, రోగనిరోధక వ్యవస్థలో మార్పుల కారణంగా ఏర్పడే సమస్యగా నిపుణులు చెబుతున్నారు. చికున్‌గున్యా రెండోసారి సోకడం చాలా అరుదుగా జరుగుతుంది. ఒకసారి ఇన్ఫెక్షన్ నుంచి కోలుకున్న తర్వాత శరీరంలో వైరస్‌ను నిరోధించే యాంటీబాడీలు దీర్ఘకాలం పాటు రక్షణ కల్పిస్తాయి. అందువల్ల నెలలు లేదా సంవత్సరాల తర్వాత మళ్లీ కీళ్ల నొప్పులు కనిపిస్తే, అది కొత్త ఇన్ఫెక్షన్ కంటే పోస్ట్-చికున్‌గున్యా కీళ్ల వాపు కారణంగా ఉండే అవకాశమే ఎక్కువగా ఉంటుంది.

**మళ్లీ మళ్లీ నొప్పులు వచ్చే అవకాశం..**

చికున్‌గున్యా సమయంలో వైరస్ రక్తంలో చురుకుగా ఉన్న దశ సాధారణంగా కొద్దికాలమే ఉంటుంది. అయితే వైరస్‌కు సంబంధించిన ఆర్ఎన్ఏ అవశేషాలు, ప్రోటీన్లు కీళ్లలోని కొన్ని కణజాలాల్లో మిగిలిపోవడం వల్ల స్థానికంగా మళ్లీ మళ్లీ వాపు ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. ముఖ్యంగా కీళ్లలోని సైనోవియల్ కణాలు, మాక్రోఫేజ్‌లలో వైరస్‌కు సంబంధించిన అవశేషాలు ఉండటం ఈ సమస్యకు ఒక కారణంగా చెబుతున్నారు. మరోవైపు, చికున్‌గున్యా సమయంలో శరీరంలో ఏర్పడే తీవ్రమైన రోగనిరోధక ప్రతిస్పందన కొంతమందిలో క్రమంగా నియంత్రణ తప్పుతుంది. ఫలితంగా కీళ్లను ప్రభావితం చేసే వాపు కొనసాగుతుంది. ఇంటర్‌ల్యూకిన్-6, టీఎన్ఎఫ్-ఆల్ఫా వంటి వాపును పెంచే సైటోకైన్లు ఎక్కువగా ఉండటం వల్ల రుమటాయిడ్ ఆర్థరైటిస్ తరహా లక్షణాలు కూడా కనిపిస్తాయి. అలాగే చికున్‌గున్యా తర్వాత వచ్చే కీళ్ల సమస్యలు అందరిలో ఒకే విధంగా ఉండవు. కొంతమందిలో నొప్పి, బిగుతు కొంతకాలం కనిపించి తగ్గిపోతే, మరికొందరిలో అవి మళ్లీ మళ్లీ తిరిగి వస్తాయి. అందుబాటులో ఉన్న అధ్యయనాల ప్రకారం సుమారు 10 నుంచి 15 శాతం మందిలో ఇన్ఫెక్షన్ తర్వాత ఏడాదికి పైగా కీళ్ల సమస్యలు కొనసాగే అవకాశం ఉందని తేలింది. కొన్ని అధ్యయనాల్లో మూడు సంవత్సరాల వరకు కూడా కీళ్ల నొప్పులు తిరిగి వచ్చిన సందర్భాలు నమోదయ్యాయి.

**ఎవరికి రిస్క్ ఎక్కువ..**

45 ఏళ్లకు పైబడినవారు, మహిళలు, ఇప్పటికే ఆస్టియోఆర్థరైటిస్ వంటి కీళ్ల సమస్యలు ఉన్నవారిలో ఈ తరహా దీర్ఘకాలిక సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వాతావరణంలో మార్పులు, ముఖ్యంగా చలి లేదా అధిక తేమ, శారీరక శ్రమను ఎక్కువగా చేయడం, మానసిక ఒత్తిడి, ఇతర ఇన్ఫెక్షన్లు వంటి అంశాలు నొప్పి మళ్లీ పెరగడానికి కారణం అవుతాయి. చికున్‌గున్యా తర్వాత కీళ్ల నొప్పులను తగ్గించుకోవడానికి వైద్యుల సూచనతో చికిత్స తీసుకోవడం ముఖ్యం. అవసరాన్ని బట్టి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మందులు లేదా తీవ్రమైన, దీర్ఘకాలిక సమస్యల్లో కొన్ని ప్రత్యేక మందులను వైద్యులు సూచిస్తారు. స్వయంగా పెయిన్‌కిల్లర్లు తీసుకోవడం కంటే వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకోవడం మంచిది. కీళ్ల కదలికను కొనసాగించేందుకు తేలికపాటి వ్యాయామాలు, స్ట్రెచింగ్, హైడ్రోథెరపీ వంటి తక్కువ ప్రభావం కలిగించే శారీరక కార్యకలాపాలు ఉపయోగపడతాయి. ఉదయం సమయంలో కీళ్ల బిగుతు ఎక్కువగా ఉంటే వెచ్చని కాపడం కొంత ఉపశమనాన్ని అందిస్తుంది.

## మేము చెమట చిందించలేం

జపాన్‌లో చెమట సమస్య లక్షలాది మంది జీవితాలను నిశ్శబ్దంగా ప్రభావితం చేస్తున్నది. ఇటీవల కాకెన్, హిసామిట్సు, మారుహో అనే మూడు ప్రముఖ ఔషధ సంస్థలు 15 నుంచి 59 ఏండ్ల వయస్సు గల 9,459 మందిపై జరిపిన ఆన్‌లైన్ సర్వేలో ఆసక్తికరమైన, ఆందోళనకరమైన నిజాలు బయటపడ్డాయి. ఈ అధ్యయనంలో పాల్గొన్న సగం మంది (4,767 మంది) తమకు చెమట సమస్య ఉందనే విషయాన్ని ఒప్పుకొన్నారు. చెమట వల్ల కలిగే ఇబ్బందులు కేవలం శరీరానికే పరిమితం కాకుండా వారి ఆలోచనలను, రోజువారీ అలవాట్లను కూడా మార్చేస్తున్నాయట. ఆందోళన వ్యక్తం చేసిన వారిలో 58 శాతం మంది చెమట భయంతో తమకు ఇష్టమైన పనులను వదులుకుంటున్నట్లు వెల్లడించారు.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888